Pubilshed from Kakinada
PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com





KAKINADA | సంపుటి : 01 | సంచిక : 245 | బుధవారం | అక్టోబరు 15, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 18 | వెల : 3 రూ
Vol.No.01 | Issue No.245 | Wednesday | 15 October 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 18 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## విశాఖకు 15 బిలియన్ డాలర్ల
# భారీ పెట్టుబడి

**దేశంలో తొలి ఏఐ డేటా హబ్ ప్రకటించిన గూగుల్**

- అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుకు నిర్ణయం
- సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ప్రకటించిన గూగుల్
- దేశంలో మొదటి గిగావాట్ స్కేల్ డేటా సెంటర్ విశాఖకు రావటం గర్వకారణమన్న సీఎం చంద్రబాబు
- భారత డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కు ఇది సరికొత్త అధ్యాయమన్న ముఖ్యమంత్రి
- డేటా సెంటర్ ఏర్పాటు పై ఎక్స్ వేదికగా ప్రకటించిన గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్
- విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ



ఢిల్లీ, ప్రజాభూమి ప్రతినిధి :

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించే విషయంలో ఆంధ్రప్రదేశ్ సువర్ణ అధ్యాయం లిఖించింది. ప్రపంచాన్ని శాసిస్తున్న డేటా, ఏఐ లాంటి రంగాల్లో విశాఖ నగరం కేంద్ర బిందువు కానుంది. ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖ వేదికగా భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్టు ప్రకటించింది. అమెరికా వెలుపల అతిపెద్ద ఏఐ డేటా హబ్ ను విశాలో ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించింది.

2 పేజీలో..



## విశాఖలో గూగుల్ ఏఐ సెంటర్...

- సుందర్ పిచాయ్ పోస్టుకు బదులిచ్చిన ప్రధాని మోదీ
- విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటు
- సుమారు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి
- భారత్‌లో ఇదే గూగుల్ అతిపెద్ద పెట్టుబడి
- గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం
- 'వికసిత భారత్'కు ఇది ఊతమిస్తుందన్న ప్రధాని
- అదానీకానెక్స్, ఎయిర్‌టెల్‌తో కలిసి నిర్మాణం

ఢిల్లీ, ప్రజాభూమి ప్రతినిధి, ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో టెక్ దిగ్గజం గూగుల్ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు.

2 పేజీలో..

## అధికారులే అక్రమార్కులైతే
# చట్టాన్ని కాపాడేది ఎవరు ?



- తుడా ప్లానింగ్ అధికారిని, డిఎల్పిఓల అవినీతి కథలతో
- కలుషితమవుతున్న తిరుపతి జిల్లా పరిపాలన
- జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి శ్రమ వృధా

ప్రజాభూమి ప్రత్యేకప్రతినిధి - తిరుపతి :

తిరుపతి జిల్లా అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి రాత్రి పగలు పనిచేస్తూ తిరుపతి జిల్లాను విజినరీ జిల్లాగా నిలపాలని ప్రపంచస్థాయిలో తిరుపతికి ప్రత్యేక గుర్తింపు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లాలో అనేక సంస్థలను నెలకొల్పుతూ టూరిజం డెవలప్మెంట్ చేస్తూ, తిరుపతి నగర అభివృద్ధి కోసం వారు పాటుపడుతున్నారు. అయితే ప్రజాసేవ అనే పవిత్ర పదం నేడు కొందరు అధికారుల చేత అవమానింపబడుతోంది. చట్టం కాపాడటమే తమ బాధ్యతగా భావించాల్సిన వారు, ఇప్పుడు అదే చట్టాన్ని తమ కాసుల కోసం మడత పెట్టే స్థాయికి దిగజారిపోయారని ప్రజల మధ్య ఆవేదన వ్యక్తమవుతోంది.

2 లో

## పల్లె పండగ 2.0తో గ్రామాల
# రూపురేఖలు మార్చేయాలి

- పల్లె పండగ 2.0 కార్యక్రమంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష
- ఏపీ గ్రామీణ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశం
- తొలి దశ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచన
- మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు కీలక దిశానిర్దేశం

» డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



విశాఖపట్నం, ప్రజాభూమి ప్రతినిధి :

ఆంధ్రప్రదేశ్ గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమానికి పటిష్ఠమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు.

2 పేజీలో..

## గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం రాష్ట్రానికి
# శుభ పరిణామం

» హోం మంత్రి వంగలపూడి అనిత



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని గూగుల్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ఎంతో గర్వకారణమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలవనుందన్నారు.గూగుల్ డేటా సెంటర్ రాకతో ఉత్తరాంధ్ర ప్రాంతం ప్రపంచ పటంలో గుర్తింపు పొందబోతోందని, ఈ కేంద్రం ద్వారా సుమారు 1.88 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి అని పేర్కొన్నారు.

- మిగతా 2లో..



## ఎపిలో మరిన్ని ప్రాజెక్టులు రాబోతున్నాయి

» మంత్రి లోకేష్

న్యూఢిల్లీ, ప్రజాభూమి ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎపిలో మరిన్ని ప్రాజెక్టులు రాబోతున్నాయని మంత్రి లోకేష్ తెలిపారు. విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యూఢిల్లీలో మంగళవారం గూగుల్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.

- మిగతా 2లో..

# చిత్తశుద్ధితో పనిచేయాలి

» వైఎస్సార్సీపీని సంస్థాగతంగా బలోపేతం చేద్దాం

- ఉత్సాహంగా పనిచేసే వారిని గుర్తించి పార్టీ కమిటీలలో ప్రాధాన్యతనివ్వాలి
- నకిలీ మద్యంపై చంద్రబాబు అడ్డగోలుగా బరితెగించి వ్యవహరిస్తున్నారు
- భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి మద్యం అసలుదా నకిలీదా అని తెలుసుకునేలా యాప్ పెట్టలేదు...
- చంద్రబాబు పెట్టారంటే నకిలీ మద్యం ఉన్నట్లే కదా
- చంద్రబాబు తప్పుల మీద తప్పులు చేస్తూ కూడా అడ్డంగా బుకాయిస్తున్నారు

అమరావతి, ప్రజాభూమి ప్రతినిధి :

వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి మంగళవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వైసీపీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ స్టేట్ కో ఆర్డి నేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ 'వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శులుగా మీకు ఇచ్చిన పదవులు అంటే ఒక జవాబుదారీతనం, పరిధి ఉండాలని మన నాయకుడు జగన్ ఆలోచించి మీకు ఈ బాధ్యతలు అప్పగించారు. మీరు పార్టీ కేంద్ర కార్యాలయం, రీజనల్‌కోఆర్డినేటర్లు, పార్లమెంట్ పరిశీలకులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలి. 175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసే సపోర్ట్ సిస్టమ్‌లో మీరు కీలకంగా ఉంటారు. వైఎస్సార్సీపీలో లక్షలాది మంది క్రియాశీలకంగా పనిచేసే కార్యకర్తలు ఉన్నారు, పార్టీని అభిమానించే కోట్లాది మంది ప్రజలు ఉన్నారు.



- మిగతా 2లో..

## ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ పనితీరుపై ఎక్సైజ్ మంత్రి
# క్షేత్ర స్థాయి పరిశీలన



అమరావతి, ప్రజాభూమి ప్రతినిధి :

ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కమిషనర్ చామకూరి శ్రీధర్ సోమవారం సీతారామపురం, సంబమూర్తిరోడ్డులోని లిక్కర్ హెూమ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్ ఎలా పని చేస్తుంది అనే విషయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.మంత్రి రవీంద్ర మాట్లాడుతూ ప్రజలందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, తాము కొనుగోలు చేసే మద్యం వివరాలు సరి చూసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా మద్యం నిజమైనదేనా, ఏ కంపెనీది, ఎక్కడి నుంచి వచ్చిందన్న వివరాలు సులభంగా తెలుసుకోవచ్చన్నారు.

2 పేజీలో..

## విద్యుత్ ఉద్యోగుల ఆందోళనపై
# కూటమి ప్రభుత్వ మొండి వైఖరి తగదు

- విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు
- ప్రభుత్వ మొండి వైఖరి వల్లే ఉద్యోగులు సమ్మెకు దిగారని షర్మిల విమర్శ
- జేఏసీ నేతలను వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్
- 27 వేల మంది కాంట్రాక్టు సిబ్బందిని విలీనం చేయాలని ప్రభుత్వానికి సూచన
- పెండింగ్‌లో ఉన్న డీఏలు, అపరిమిత వైద్య సదుపాయం అమలు చేయాలని విజ్ఞప్తి

2 పేజీలో..



అమరావతి, ప్రజాభూమి ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఉద్యోగులు మంగళవారం నుంచి చేపడుతున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తన సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఉద్యోగుల డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి సరికాదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం తన పట్టువిడుపులు ప్రదర్శించి, విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)ని తక్షణమే చర్చలకు ఆహ్వానించాలని ఆమె డిమాండ్ చేశారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ బాధ్యత లేని
# నిర్ణయం

- ప్రైవేటీకరణను అడ్డుకుని తీరతాం
- ప్రజా ఉద్యమంతో ప్రభుత్వ మెడలు వంచుతాం
- మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం, ప్రజాభూమి ప్రతినిధి :

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేరుతో ప్రజలను ప్రైవేటు ఆస్పత్రులకు బలిచ్చే కార్యక్రమం వెంటనే ఆపాలని, లేదంటే వైయ స్సార్సీపీ తరపున ఉద్యమిస్తామని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శ్రీకాకుళంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

2 పేజీలో..

## సంపాదకీయం

# మమతా బెనర్జీ బాధ్యతా రాహిత్యం



సమాజంలో రాక్షస ప్రవృత్తి పెరుగుతోంది. అత్యాచారాలు, హత్యలు, హత్యాకాండలు పెచ్చుమీరడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా వరుస ఘటనలు తీవ్రమైనవిగా పరిగణించాలి. ప్రభుత్వాలు ఈ తరహా నేరాలపై అధ్యయనం చేయాలి. కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలి. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఏపీ, తెలంగాణ ఇలా అనేక రాష్ట్రాల్లో సభ్యసమాజం తలదించుకునేలా ఘటనలు జరుగుతున్నాయి. చివరకు చిన్నారి బాలలపైనా మూర్ఖులు లైంగికదాడులకు పాల్పడడం దారుణం. హైదరాబాద్‌లో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాలలపై ఉపాధ్యాయులే లైంగిక దాడికి తెగించడం దుర్మార్గపు చర్య. ఇలాంటి వారిని బహిరంగం గానే ఉరితీయాలి. ఇకపోతే మళ్లీ అక్కడక్కడా పరువు హత్యలు సాగుతున్నాయి. కులాలు, మతాలు కలవక పోవడంతో ప్రేమ పెళ్లిళ్లకు అడ్డుపడుతున్నారు. ఇలా సమాజంలో భయం లేకపోవడం వల్ల, చట్టాల్లో లొసుగుల వల్ల ప్రజల్లో రాక్షసత్వం పెరిగిపోతోంది. అత్యాచారాలు సులవుగా చేసేస్తున్నారు. దొంగతనాలు, హత్యలకు కొదువే లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే బెంగాల్ సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు బాధ్యతా రహితంగా ఉన్నాయి. అత్యాచార ఘటనపై స్పందిస్తూ..అర్ధరాత్రి ఆ అమ్మయి ఒంటరిగా ఎందుకు బయటకు వచ్చిందని పెడసరంగా ప్రశ్నించారు. ఒక సిఎంగా ఉన్న మమత మహిళ అయినా ఇలాంటి విషయా ల్లో కనీస ఇంగితం లేకుండా మాట్లాడారు. కొన్నేళ్లుగా మహిళలపై నేరాల్లో బెంగాల్, కోల్‌కతా ముందువరసలో ఉంటున్నాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో వార్షిక నివేదికలు ఘోషిస్తున్నాయి. దుర్గాపూర్ అత్యాచార దుర్ఘటనను ఖండిస్తూ మహిళలు, విద్యార్థులు, డాక్టర్స్ సంఘాలు, ఆరోగ్య కార్యకర్తల నుంచి రెండు రోజులుగా ఆందోళనలు పెల్లుబకగా, బాధ్యత కలిగిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత స్పందన బాధితు రాలిని, కుటుంబ సభ్యులను, యావత్ మహిళాలోకాన్ని కించపరిచింది. రాత్రిపూట క్యాంపస్ నుంచి బయటికి ఎందుకు వెళ్లింది, ఆ సమయంలో ఏం పని, అని సిఎం అసహనం చెందారు. ఏ సమయం లోనైనా బయటికి వెళ్లడం ప్రాథమిక హక్కు అయినప్పటికీ స్త్రీలు రాత్రుళ్లు రోడ్లపైకి రాకూడదని విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క మహిళ ఇంటి ముందు పోలీసులను కాపలాగా పెట్టలేమంటూ మహిళా భద్రతపై చేతులెత్తేశారు.పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్‌లో ఐక్యూ ప్రైవేటు మెడికల్ కాలేజీ విద్యార్థినిపై కాలేజీ క్యాంపస్ పరిసరాల్లో జరిగిన సామూహిక అత్యాచారం బెంగాల్‌లో మహిళా భద్రతా వైఫల్యాన్ని మరొకసారి బట్టబయలు చేసింది. ఒరిస్సాకు చెందిన విద్యార్థిని వైద్య విద్యనభ్యసించేందుకు ఆ కాలేజీలో చేరగా ఈ ఘోరం చోటు చేసుకుంది. శుక్రవారం రాత్రి తన స్నేహితునితో కలిసి డిన్నర్‌కు క్యాంపస్ వెలుపలికి వెళ్లగా విద్యార్థినిని మృగాళ్లు అటకాయించి చేతిలోని ఫోన్‌ను లాక్కొని దగ్గరలోని దట్టమైన చెట్లలోకి బలవంతంగా లాక్కెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టారు. విషయం బయటికి చెబితే తీవ్రమైన పర్యవసానాలు ఉంటాయని దుండగులు బాధితురాలిని భయపెట్టారు. ఫోన్‌ను తిరిగి ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం బాధితురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. కాగా విద్యార్థినిని డిన్నర్‌కు బయటికి తీసుకెళ్లిన యువకుడు మధ్యలోనే పరారయ్యాడని అంటున్నారు. అందుకే అతనిపైనా అనుమానాలు కలుగుతున్నాయి. అత్యాచారంలో ఈ ఫ్రెండ్ పాత్ర తెలియాలంటే పోలీస్ దర్యాప్తు ముమ్మరంగా జరగాలి. బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని దుర్గాపూర్, కోల్‌కతా, బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. జాతీయ మహిళా కమిషన్ బెంగాల్‌లో మహిళలకు సరైన భద్రత కల్పించాలని మమత ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిరుడు ఆగస్టులో ఆర్‌జి కర్ ఆస్పత్రిలో రాత్రిపూట వైద్య విధుల్లో ఉన్న లేడీ ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఉదంతం సంచలనమైంది. ఆందోళనలతో బెంగాల్ రాష్ట్రం అట్టుడికింది. అయినా బెంగాల్లో మమతా బెనర్జీ పాలనతీరు మారలేదు. మహిళలకు రక్షణ కల్పించడం లేదు. అంటే మృగాళ్లకు భయం కలగడం లేదు. దీనికితోడు మమత చేసిన వ్యాఖ్యలు మృగాళ్లకు ఊతమిచ్చేలా ఉన్నాయి. ఏం మాట్లాడాలో కూడా తెలియని బాధ్యతారహిత నాయకులు ఉండడం సిగ్గుచేటు. ఆర్‌జికర్ ఆస్పత్రి వ్యవహారంలో అంతా మాయ జరిగింది. అసలు నిందితులను వదిలేసి ఓ అమాయకుడిని అందులో ఇరికించేశారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగానూ నిరసనలు మిన్నంటాయి. ఈ కేసులో సివిక్ పోలీస్ వలంటీర్ సంజయ రారుకి జీవిత ఖైదు పడింది. అసలు నిందితులను వదిలేశారని నేటికీ బాధితురాలి కుటుంబం పోరాడుతూనే ఉంది. ఆర్‌జి కర్ ఘోరాన్ని మరవకముందే దుర్గాపూర్ దారుణం సంభవించింది. ఈ ఏడాది జులైలో దక్షిణ కలకత్తా లా కాలేజీ విద్యార్థినిపై అత్యాచారం జరిగింది. రాష్ట్ర రాజధాని కోల్‌కతాలో కాలేజీ క్యాంపస్‌లలో విద్యార్థినులపై జరుగుతున్న వరుస అత్యాచారాలు విద్యా సంస్థలు, వాటి పరిసరాల్లో భద్రతా చర్యలపై డొల్ల తనాన్ని ప్రశ్నిస్తున్నాయి. పటిష్టమైన భద్రత, నిఘా, అప్రమత్తపు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. బిజెపిని విమర్శిస్తున్న మమతా బెనర్జీ తన ఏలుబడిలో బెంగాల్లో వరుస ఘటనలు జరుగుతున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. అత్యాచారం వంటి దారుణాలు జరిగినప్పుడు ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు బాధ్యతగా ఉండాలి. బాధజతులకు న్యాయం జరుగుతుందన్న ఆత్మవిశ్వాసం వారిలో కలిగించాలి. నిందితులను కఠినంగా శిక్షించాలి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కానీకుండా హెచ్చరికలు చేయాలి. మహిళలలో భయం పోగొట్టి భరోసా నింపాలి. ఇటువంటి స్పందనను ఒక మహిళా ముఖ్యమంత్రి నుంచి మహిళలు, ప్రజలు ఆశిస్తారు. కానీ మమత అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం తగనిపని.

## అధికారులే అక్రమార్కులైతే

# చట్టాన్ని కాపాడేది ఎవరు?

మొదటి పేజీ తరువాయి

తిరుపతి జిల్లాలోనూ, తుడా పరిధిలోనూ అక్రమాలు, అవినీతి, స్వార్థపూరిత విధానాలు పూత పూసిన పాముల్లా వ్యాపిస్తున్నాయనే వాస్తవం ఇప్పుడు బయటపడుతోంది. కాసులే కంచాలుగా, అవినీతి సంపాదన ఆహారంగా మార్చుకున్న అధికారులు ఈ సమాజానికి మాయని మచ్చగా మిగిలిపోతున్నారు.

**తుడా (తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ)**

తుడా ప్రధాన బాధ్యత నగరాభివృద్ధి, సమగ్ర ప్రణాళిక, ప్రజా సదుపాయాల రూపకల్పన. కానీ ఆ కార్యాలయంలో కాసుల వాసన ఇప్పుడు చట్టాల కంటే బలంగా వ్యాపిస్తోంది. ప్లానింగ్ విభాగాధికారిణి దేవిక కుమారి పేరు ఇప్పుడు అనేక అక్రమాల నడుమ చర్చనీయాంశమైంది. భవన అనుమతులు ఇవ్వడంలో, డెవలప్మెంట్ ఫీజులు నిర్ణయించడంలో, ప్రణాళికలు ఆమోదించడంలో ఆమెకు ధనమే ప్రమాణంగా మారిందని భవన యజమానులు సైతం వాపోతున్నారు. తన ధనబలంతో తుడా ప్లానింగ్ అధికారిణి పదవిని కాపాడుకుంటూ, తనకు సన్నిహితులను డిప్యూటేషన్ పేరుతో తుడాకు తెచ్చుకొని, వారిని కూడా వసూళ్ల యంత్రంగా మలచిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తుడా భవన నిర్మాణ అనుమతులు పొందాలంటే ప్రణాళిక కంటే పన్ను – పన్నుకంటే పంచు అనే వాతావరణం నెలకొంది.

**జిల్లా స్థాయిలో మారని పరిస్థితి**

ఇక జిల్లా స్థాయిలో పరిస్థితి కూడా అంతే భయానకంగా మారింది. తిరుపతి జిల్లా డిఎల్పిఓ సురేష్ నాయుడు అవినీతి చుట్టంలో కూరుకుపోయాడనే ఆరోపణలు పెరుగుతున్నాయి. జిల్లాలో పరిధిలోని పంచాయతీ సెక్రటరీలతో ప్రత్యేక బంధం ఏర్పరచుకుని, వారిని కలెక్షన్ ఏజెంట్లుగా మార్చేశాడని సమాచారం. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ భవన నిర్మాణం మొదలైతే, అక్కడ ఆ సెక్రటరీలు హాజరై పని చక్కగా జరగాలంటే కొంత కాసులు ముట్టాలి. ఆ సూట్‌కేసులు, ఫైళ్ళ రూపంలో పైకి చేరుతున్నాయన్నది సమాచారం. ప్రజాస్వామ్యంలో చట్టం అంటే పౌరుల రక్షణకవచం. కానీ ఆ కవచాన్ని కాపాడాల్సినవారే చీల్చేస్తే, న్యాయం ఎక్కడ వెతుక్కోవాలి? తుడా, జిల్లా స్థాయి కార్యాలయాల ఈ అవినీతి తంతు ఇప్పుడు తిరుపతి ప్రజలలో భయానక నిరాశను కలిగిస్తోంది. చట్టాన్ని కాపాడే వారు చట్టాన్ని మింగేస్తే %–% ప్రజలకు దిక్కెవరు? అన్న ప్రశ్న ప్రతి భవన యజమాని, ప్రతి రైతు, ప్రతి పౌరుని నోటి వినిపిస్తోంది. పట్టణాలు అభివృద్ధి చెందాలి అంటే కాగితాల మీద కాదు నిబద్ధతతో పని చేసే అధికారులతోనే సాధ్యమవుతుంది. కానీ తిరుపతి జిల్లాలో కష్టపడే నిజాయితీగల అధికారులు రాత్రింబవళ్లు ప్రజల కోసం శ్రమిస్తుంటే, మరికొందరు మాత్రం ప్రజల నిధులను, నమ్మకాన్ని, అమ్ముకుంటూ వ్యక్తిగత సంపాదనకు వాడుకుంటున్నారు. ఇది కేవలం అవినీతి కాదు %–% ప్రజాస్వామ్యంపై చేసిన ద్రోహం. చట్టాన్ని కాపాడాల్సినవారే అక్రమార్కులైతే, చట్టం కాపాడేది ఎవరు? అనేది ప్రశ్నార్థకంగా మారింది.

# విశాఖకు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి

ఈమేరకు ఢిల్లీలో జరిగిన భారత్ ఏఐ శక్తి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఏఐ డేటా హబ్ ఏర్పాటు కోసం రానున్న ఐదేళ్ల కాలంలో 15 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టనున్నట్టు గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ ప్రకటించారు.

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ" వచ్చే ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని గూగుల్ నిర్ణయిం చడం సంతోషం కలిగిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ భారీ పెట్టుబడి భారత డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ లో ఒక కొత్త అధ్యాయం. దేశంలో మొదటి గిగావాట్–స్కేల్ డేటా సెంటర్ విశాఖకు రావ టం ఏపీకి గర్వకారణం. రియల్ టైమ్ డేటా, హిస్టారికల్ డేటాల సాయంతో వేగంగా నిర్ణయా లు తీసుకునేందుకు ఆస్కారం ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని భారత్ వేగంగా అందిపుచ్చుకుంటుంది. ఏపీలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ను ప్రతీ కుటుంబానికి దగ్గర చేసేలా ప్రయత్నిస్తాం. హైటెక్ సిటీ నిర్మాణంతో హైదరాబాద్ దశ మారింది. ఇప్పుడు విశాఖలో ఏఐ డేటా హబ్ రాకతో ఏపీ దశ మారుతుంది. ప్రధాని మోదీ టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకుంటారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు గురించి చెప్పగానే ఆయన వచ్చే ఏడాది ఫిబ్రవరిలో గ్లోబల్ ఏఐ కాన్ఫరెన్సు నిర్వహించే విషయమై ఆలోచన చేశారు. ఈ డేటా సెంటర్ ఏర్పాటుకు సహకరించిన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్ లకు ధన్యవాదాలు. ఇంతటి భారీ పెట్టుబడిని ఏపీకి తీసుకురావటంలో ప్రధాన పాత్ర పోషించిన ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు అభినందనలు" అని ముఖ్యమంత్రి అన్నారు.

**డేటా సెంటర్ పాలసీతో ఏపీకి అతిపెద్ద గూగుల్ ఏఐ డేటా హబ్**

విశాఖలో ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేయబోతున్నట్టు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గిగావాట్ స్కేల్ కంప్యూటింగ్ కెపాసిటీ, సబ్ సీ గేట్ వే సహా భారీ స్థాయి ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు కోసం 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్టు తెలిపారు. దేశ ప్రగతిలో ఈ పెట్టుబడి, ఏఐ డేటా సెంటర్ కీలకంగా మారబోతున్నట్టు సుందర్ పిచాయ్ స్పష్టం చేశారు. ఇక భారత్ ఏఐ శక్తి పేరిట నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రులు ఈ ప్రాజెక్టుతో వివిధ రంగాలకు అవసరమైన సేవలు అందుతాయన్నారు. ఈ ప్రాజెక్టు అత్యంత వేగంగా అమల్లోకి రావటం దేశ ప్రగతిలో అత్యంత కీలకమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. విజనరీ నేతలు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి వారి ఆలోచనలు తీసుకువచ్చిన విధానాల వల్ల ఈ ప్రాజెక్టు సాకారం అయ్యిందన్నారు. ప్రోగ్రెసివ్ పాలసీలు, నిర్ణయాల్లో డైనమిజం వల్లే ఇది సాధ్యం కేంద్రంలోనూ, ఆంధ్రప్రదేశ్ లోనూ ఈ తరహా సుపరిపాలన ఉందిని తెలిపారు. టెక్నాలజీకి ఎక్కువగా ప్రాధాన్యమిచ్చే ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు దేశప్రగతిలో కీలక భూమిక పోషిస్తున్నాయని కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. దేశంలో డేటా సెంటర్ పాలసీ ద్వారా ఈ తరహా డేటా సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయని అన్నారు. ఏఐ డేటా హబ్ ఏర్పాటుతో గ్లోబల్ కనెక్టివిటీ హబ్ గా విశాఖ మారుతుందని గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు , గూగుల్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో పనిచేయాలి

ఎన్ని కష్టాలు ఎదురైనా ఉవ్వెత్తున ఎగిసి పడి మనం పోరాటాలు చేస్తున్నాం. సమర్ధవంతంగా పనిచేసే వారిని గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించి ముందుకెళుతున్నాం. చంద్రబాబు గ్యాంగ్ బరితెగించి అడ్డగోలుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు, దానిని ధీటుగా ఎదుర్కుందాం. మనం సంస్థాగతంగా బలోపేతం అయినప్పుడే ఇవన్నీ ధీటుగా ఎదుర్కోగలుగుతాం. గ్రామాలు, వార్డులలో కమిటీల నియామకంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టినప్పుడే మనం అనుకున్న ఫలితాలు సాధించగలుగుతాం.ఇందుకు అవసరమైన యాప్‌ను కూడా సిద్దం చేశాం. డేటా ప్రొఫైలింగ్ జరుగుతుంది. మీకు అప్పగించిన బాధ్యతలు పూర్తిస్థాయిలో చిత్తశుద్దిగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషిచేయాలి. పార్టీ సంస్థాగత నిర్మాణంపై మనం దృష్టిపెట్టడం వల్ల పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమం కూడా విజయవంతం అవుతుంది. పార్టీ కోసం ఉత్సాహంగా పనిచేసేవారికి కమిటీలలో తగిన ప్రాధాన్యతనిచ్చి వారి సేవలను వినియోగించుకుందాం, పార్టీ కమిటీలు, సంస్థాగత నిర్మాణం విషయంలో పుంగనూరు, మడకశిర నియోజకవర్గాలను మోడల్ గా తీసుకుని ముందుకెళ్ళాలి. నకిలీ మద్యంపై చంద్రబాబు అడ్డగోలుగా బరితెగించి వ్యవహరిస్తున్నారు, ఒక ముఖ్యమంత్రి మద్యం కల్తీనా లేక ఒరిజినల్‌ఆ తెలుసుకోవడానికి యాప్ పెట్టడమంటే దాని అర్ధం కల్తీ జరిగిందనే కదా, బెల్ట్ షాప్‌లు ఉన్నాయని ఒప్పుకున్నారు. కల్తీ మద్యం అసలు మద్యంలా చూపించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు పెట్టాం, ఆ దుకాణాలకు వచ్చిన మద్యం ఏ డిస్టిలరీ నుంచి వచ్చిందనేది, దాని అమ్మకం జరిగితేనే డిస్టిలరీకి డబ్బులు వెళ్ళే విధంగా క్యూఆర్ కోడ్ పెట్టాం. పక్కాగా పకడ్బందీగా లిక్కర్ సేల్స్ జరిగాయి. కానీ ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం కల్తీ మద్యం డోర్ డెలివరీ చేస్తుంది. 24 గంటలు బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్‌లు పెట్టి నకిలీ మద్యం ఏరులై పారిస్తున్నారు. మెడికల్ కాలేజీలు ప్రభుత్వం ఉచితంగా చేస్తే ప్రజలకు నష్టమంటున్నాడు చంద్రబాబు, పీపీపీలో మెడికల్ కాలేజీలు మంచిదని చెబుతున్నాడు, తను చేస్తున్న తప్పును కూడా బలంగా చెబుతున్నాడు. జగన్ గారు ప్రజలకు చేసిన మంచి స్పష్టంగా కనిపిస్తుంది. మీరంతా మీ గళాన్ని బలంగా వినిపించాలి. మనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని గట్టిగా ఎదుర్కోవాలని "సజ్జల పిలుపునిచ్చారు.

## విశాఖలో గూగుల్ ఏఐ సెంటర్...

ఇది 'వికసిత భారత్' నిర్మాణ దార్శనికతకు అనుగుణంగా ఉందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టుపై గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో చేసిన పోస్టుకు ప్రధాని మోదీ మంగళవారం బదులిచ్చారు. "చైతన్యవంతమైన నగరం విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్ ప్రారంభించడం పట్ల చాలా సంతోషంగా ఉంది" అని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. గిగావాట్-స్థాయి డేటా సెంటర్ మౌలిక సదుపాయాలతో కూడిన ఈ భారీ పెట్టుబడి, సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంలో శక్తివంతమైన చోదకశక్తిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది 'అందరికీ ఏఐ'ని అందిస్తుందని, పౌరులకు అత్యాధునిక సాధనాలను అందుబాటులోకి తెస్తుందని తెలిపారు. తద్వారా మన డిజిటల్ ఆర్థిక వ్యవస్థ బలోపేతమై, ప్రపంచ టెక్నాలజీ లీడర్‌గా భారత్ స్థానం సుస్థిరమవుతుందని ప్రధాని మోదీ అన్నారు. అంతకుముందు, ప్రధాని మోదీతో మాట్లాడటం గొప్ప అనుభూతినిచ్చిందని సుందర్ పిచాయ్ తెలిపారు. "విశాఖపట్నంలో గూగుల్ మొట్టమొదటి ఏఐ హబ్ ఏర్పాటు ప్రణాళికలను ఆయనతో పంచుకున్నాం. ఢిల్లీలో జరిగిన 'భారత్ ఏఐ శక్తి' కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. విశాఖలో ఏర్పాటు చేయబోయే ఈ ఏఐ హబ్, భారతదేశ డిజిటల్ భవిష్యత్తులో ఒక మైలురాయి లాంటిదని గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ అన్నారు.

## ఎపిలో మరిన్ని ప్రాజెక్టులు రాబోతున్నాయి

ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ %"% ఈ ఒప్పందంతో డిజిటల్ హబ్‌గా దేశానికి మంచి గుర్తింపు వస్తుందన్నారు. " టెక్ ప్రపంచంలో ఏపీకి నేడు చరిత్రాత్మక రోజు. డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ఇది కొత్త అధ్యాయం. గ్లోబల్ టెక్ మ్యాప్‌పై ఏపీని మరింత బలంగా నిలబెట్టే మైలురాయి అవుతుంది. విశాఖలో గూగుల్ అడుగుపెట్టడం సంతోషదాయకం. రాష్ట్రంలో పెట్టుబడులకు కొదవే లేదు. విజనరీ నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో మరిన్ని ప్రాజెక్టులు రాబోతున్నాయి " అని అన్నారు.

## గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం రాష్ట్రానికి శుభ పరిణామం



గతంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ అభివృద్ధికి బాటలు వేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ సమయంలో మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. ఇప్పుడు విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయడంలో చంద్రబాబు దూరదృష్టి స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. గూగుల్‌ను విశాఖకు తీసుకురావడం పెద్ద విజయం అని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర వాసిగా ఎంతో గర్వంగా, సంతోషంగా ఉందని, విశాఖను ఐటీ హబ్‌గా మార్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు మంత్రి అనిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ బాధ్యత లేని నిర్ణయం

విద్య, వైద్య రంగాలను ప్రైవేటు యాజమాన్యాల కిందకు తీసుకువెళ్ళి, విద్యార్థులు, పేదల జీవితాలతో చెలగాటం ఆడేందుకు కూటమి సర్కార్ తీసుకున్న నిర్ణయానని ప్రజా పోరాటంతోనే అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బాధ్యతారహితంగా ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్కార్ మెడలు వంచి, దానిని ఉపసంహరించుకునే వరకు వెనకడుగు వేయబోమని పేర్కొన్నారు. ప్రజారోగ్యాన్ని బలిపీఠం మీద పెడితే బాధ్యతయుతమైన ప్రతిపక్షంగా సహించేది లేదని అన్నారు.ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యతగా భావించాలి. కానీ చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసి నాణ్యమైన వైద్యం పొందే పేదవాడి హక్కును కాలరాసింది. ఉచిత వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చేశారు. దీనిపై ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల్లోనూ తీవ్రమైన చర్చ జరుగుతోందన్నారు. నాణ్యమైన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత. నాణ్యమైన వైద్యం కోరుకోవడం రాష్ట్ర ప్రజల ప్రాథమిక హక్కు. వాటిని కూడా నెరవేర్చడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని 16 నెలల పాలనతోనే స్పష్టమైంది. ప్రతి పేదవాడికి ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించాలన్న గొప్ప లక్ష్యంతో నాటి సీఎం వైయస్ జగన్ 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టి ఏడు కాలేజీలను పూర్తి చేశారు. రూ. 500 కోట్ల నిర్మాణ వ్యయంతో 50 ఎకరాల విస్తీర్ణంలో మెడికల్ కాలేజీతోపాటు టీచింగ్ హాస్పటల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఏ, బీ, సీ మూడు కేటగిరీల్లో ఫీజులు నిర్ణయించి, 50 శాతం సీట్లకు కేవలం రూ. 15వేల ఫీజు నిర్ణయించారు. నిధుల కొరత కారణంగా ఆస్పత్రి నిర్వహణకు ఇబ్బంది రాకూడదన్న ఉద్దేశంతో 15 శాతం సీట్లను ఎన్నారై కోటా కింద భర్తీ చేయడం జరిగింది. మెడికల్ కాలేజీలను పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలతో అనుసంధానం చేయడం జరుగుతుంది. ప్రతిజిల్లాలో మెడికల్ కాలేజీ చుట్టూ ఒక మెడికల్ హబ్ ఏర్పాటవుతుంది.వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో విద్య, వైద్య రంగాలకు ఎంత ప్రాధాన్యం ఇచ్చారో శత్రువులైనా అంగీకరించక తప్పదు. ఈ రెండు రంగాల్లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుంది. కానీ తొలిసారిగా సీఎం అయినా వైయస్ జగన్ రూ. వంద కోట్లతో (పలాస) ఉద్దానంలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌తో ఏర్పాటు చేశారు. తానే భూమి పూజ చేసి ప్రారంభించి, నిర్మాణం చేసి, ఆస్పత్రిని ప్రారంభించడం వైయస్ జగన్ ఘనతే. భూగర్భ జలాలు తాగడం వల్లే కిడ్నీ సమస్య వస్తుందన్న వైద్యుల సూచనతో మంచినీటి సమస్య పరిష్కారం కోసం రూ. 800 కోట్లతో హిరమండలం రిజర్వాయర్ నుంచి నీరు తీసుకొచ్చి సర్ఫేస్ వాటర్ అందించారని ధర్మానా అన్నారు.



## పల్లె పండగ 2.0తో గ్రామాల రూపురేఖలు మార్చేయాలి

తొలి దశలో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, రెండో దశ కార్యక్రమాలు అంతకుమించి విజయవంతమయ్యేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు.మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పల్లె పండగ మొదటి దశ స్ఫూర్తిని కొనసాగిస్తూ, రెండో దశ ప్రణాళికలు రాష్ట్రంలోని పల్లెసీమల రూపురేఖలను సమూలంగా మార్చే విధంగా ఉండాలి" అని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఓఎస్డీ వెంకటకృష్ణ, ఇంజనీరింగ్ చీఫ్ బాలు నాయక్ సహా పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. పల్లె పండగ 2.0 అమలుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు.

## ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ పనితీరుపై ఎక్సైజ్ మంత్రి క్షేత్ర స్థాయి పరిశీలన

అదే సమయంలో ఈ యాప్ వాడకం ద్వారా నకిలీ మద్యం విక్రయాలను అరికట్టడం, పారదర్శకతను పెంచడం సాధ్యమవుతుందన్నారు. కమిషనర్ శ్రీధర్ యాప్ సాంకేతిక అంశాలను మంత్రికి వివరించారు. మంత్రి నకిలీ మద్యం నివారణ దిశగా ఎక్సైజ్ శాఖ అధికారులు చేపట్టిన సాంకేతిక చర్యలను అభినందించారు. మంత్రి యాప్ సామర్థ్యం, వాడక సౌలభ్యం వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. అలాగే షాపులోని కొన్ని మద్యం సీసాలను యాదృచ్ఛికంగా స్కాన్ చేసి, వాటి నిజమైనదా కాదా అన్న అంశాన్ని పరీక్షించారు. యాప్ సరిగ్గా పనిచేస్తోందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ యాప్ పని తీరును మీడియా ప్రతినిధులకు ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ప్రజలందరూ "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తమకు కొనుగోలు చేసే మద్యం వివరాలు తెలుసుకోవాలని మంత్రి కోరారు. ఎక్సైజ్ కమీషనర్ కు మంత్రి ఆదేశాలు జారీ చేస్తూ అక్షరాస్యత లేని వినియోగదారుల కోసం వచ్చే 45 రోజుల్లో ప్రత్యేక విధానం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. విక్రేత బాటిల్‌ను స్కాన్ చేసినప్పుడు, మద్యం నిజమైనదైతే ఆ కౌంటర్ వద్ద పచ్చ లైట్ వెలగాలి, నకిలీదైతే ఎరుపు లైట్ చూపించేలా విధానం రూపొందించాలని సూచించారు.

## విద్యుత్ ఉద్యోగుల ఆందోళనపై కూటమి ప్రభుత్వ మొండి వైఖరి తగదు

ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, "హక్కుల సాధన కోసం పోరాడుతున్న ఉద్యోగుల ఉద్యమాన్ని అణచివేయాలని చూడటం అత్యంత దారుణం. ఇది ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం" అని అన్నారు. ఇప్పటికే 58 సార్లు చర్చలు జరిపినా సమస్యను పరిష్కరించకుండా తాత్సారం చేస్తూ, 63 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వమే పరోక్షంగా సమ్మె వైపు నెడుతోందని ఆమె ఆరోపించారు.ఉద్యోగులు చెబుతున్న 29 డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని, వాటిని తక్షణమే అమలు చేయాలని షర్మిల ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా, 25 ఏళ్లుగా పనిచేస్తున్న 27 వేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని సంస్థలో విలీనం చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులతో సహా అపరిమిత వైద్య విధానాన్ని అమలు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, 7500 మంది జూనియర్ లైన్‌మన్‌లకు పాత సర్వీసు నిబంధనలు వర్తింపజేయాలని, కారుణ్య నియామకాలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని సూచించారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 4 డీఏ/డీఆర్‌లను వెంటనే విడుదల చేయడంతో పాటు, విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. విద్యుత్ జేఏసీ చేస్తున్న ఈ ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా నిలుస్తుందని ఆమె స్పష్టం చేశారు.



# వసతి గృహ విద్యార్థులు.. మన కంటిపాపలు..

❖ వారిని సొంత పిల్లల కంటే బాగా చూసుకోవాలి ❖ ప్రత్యేక అధికారులతో వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ ❖ విద్యార్థులు కెరీర్ పరంగా ఎదిగేలా చేయూతనివ్వండి ❖ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించండి ❖ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

పేద కుటుంబాల తల్లిదండ్రులు ఎక్కడెక్కడినుంచో ఎన్నో ఆశలతో తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని వసతిగృహాలకు పంపుతారని.. ఈ చిన్నారులను మన సొంత పిల్లల కంటే బాగా చూసుకోవాలని.. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతంగా ఎదిగేలా చేయిపట్టి నడిపించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వసతిగృహ సంక్షేమ అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ లక్ష్మీశ గుణదలలోని ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులతో కలిసి అల్పాహారం చేశారు. విద్యార్థులతో ముచ్చటించి ఏర్పాట్లతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. మొత్తం 165 మంది ఉన్న హాస్టల్లో తాగునీటి సరఫరా పాయింట్ వద్ద నీటిని పరీక్షించి చూశారు. గదులతో పాటు ప్రాంగణంలో పారిశుద్ధ్యం తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటోందని.. ఇందుకు సంబంధించి ఒక్కో వసతి గృహానికీ ఒక జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

ఈ ప్రత్యేక అధికారులు వారానికి రెండుసార్లు వసతిగృ హాలను సందర్శించి భోజనం, పారిశుద్ధ్యం, తాగునీరు ఇలా ప్రతిఒక్క అంశాన్నీ పరిశీలించి ఆన్‌లైన్లో నివేదికలు సమర్పిస్తారన్నారు. ప్రతిరోజు తాగునీటికి క్లోరిన్ టెస్ట్‌తో పాటు ప్రతివారం నైట్రేట్ పరీక్షలు



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు ఆహార భద్రత అధికారులు కూడా వసతిగృహాలను సందర్శించి నమూనాల ను పరీక్షించనున్నట్లు వెల్లడించారు. పిల్లల ఆరోగ్యభద్రతకు భరోసా కల్పిస్తూ సేవలందించేందుకు వైద్య బృందాలు కూడా పనిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వసతి గృహాల్లో చదువుకొని స్థిరపడిన వారితో మోటివేషన్ తరగతులు నిర్వహించాలని, కెరీర్ గైడెన్స్‌పైనా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. చిన్నారులు కూడా బాగా చదువుకొని తల్లిదండ్రులకు రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ వెంట వసతిగృహ ప్రత్యేక అధికారి, డీపీవో పి.లావణ్యకుమారి, వసతిగృహ సంక్షేమ అధికారి ఎ.రజనీ కుమారి, సిబ్బంది ఉన్నారు.



## డ్రోన్ ద్వారా ఔట్ ఫాల్ డ్రైన్ పరిశీలన

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం తన పర్యాటన లో భాగంగా అజిత్ సింగ్ నగర్ రైల్వే ట్రాక్ రోడ్, జె ఎన్ ఎన్ యు ఆర్ ఎం ఇళ్ళు, ఎక్సెల్ ప్లాంట్, వాంబే కాలనీ, డిస్నీ ల్యాండ్ రోడ్, ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ, ఔట్ ఫాల్ డ్రైన్ లు పరిశీలించారు. అజిత్ సింగ్ నగర్ రైల్వే ట్రాక్ రోడ్డు వద్ద ఉన్న ఔట్ ఫాల్ డ్రైన్ ను స్వయంగా తానే డ్రోన్ ద్వారా డ్రైన్ లో ప్రవాహాన్ని, అందులో ఉండే వ్యర్థాలను గమనించి, డ్రైన్ ప్రవాహంలో ఎటువంటి అడ్డంకులు ఉండరాదని, అందుకు తగిన చర్యలు అధికారులు తీసుకోవాలని ఆదేశించారు. జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ ఇళ్ల వద్ద పారిశుధ్య నిర్వహణ పరిశీలించి, అక్కడు న్న చెట్ల వ్యర్థాలను, పెరిగిపోయిన తీగలను తొలగించి, పరిశుభ్రంగా ఉంచి ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

తదుపరి అజిత్ సింగ్ నగర్ లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు అక్కడున్న ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు సమయానికి అన్న క్యాంటీన్ తెరుస్తున్నారా లేదా, ఆహారంలోని నాణ్యత, త్రాగునీటి సౌకర్యాలు తదితర అంశాల పై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఇన్చార్జ్ పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్ ) శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇల్లు పూర్తి చేసుకునేలా చొరవ చూపాలి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం:

మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన ఘంటసాల లో నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు తొలుత ఘంటసాల మండలంలో ఘంటసాల, తదుపరి గోటకం, ఘంటసాల గూడెం ఎస్సీ కాలనీలో జిల్లా కలెక్టర్ పర్యటించి గృహాల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ సురేంద్ర జిల్లా కలెక్టర్కు వివరిస్తూ ఘంటసాల లో 257 ఇల్లు మంజూరు కాగా అందులో 117 ఇల్లు పూర్తయ్యాయని, మిగిలిన 140 వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు. అక్కడ గృహాల లబ్ధిదారులు మాట్లాడుతూ లేఔట్ లో రహదారులు గాని మురికి కాలువలు గాని మంచినీటి కుళాయిలు గాని లేవని వర్షం వచ్చినప్పుడు నీరు నిలిచి చాలా ఇబ్బంది అవుతుందన్నారు. ఆ వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ వారు విన్నవించారు. పల్లం ఎక్కువగా ఉండడంతో మెరక చేయడానికి, పునాదికి ఎక్కువగా ఖర్చు అవుతుందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ జలజీవన్ మిషన్ ద్వారా మంచినీరు సరఫరా అయ్యేలా చూస్తామన్నారు. మిగిలిన సమస్యలను కూడా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు, ఘంటసాల తహసిల్దారు విజయప్రసా ద్, ఎంపీడీవో బి. సుబ్బారావు, ఈ ఈ బుచ్చిబాబు, డి ఈ చిన్నబాబు, ఏఈ సురేంద్ర, ఇంజనీరింగ్ సహాయకులు తేజస్వీ, స్నేహ, సతీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పోలంపల్లి ప్రాజెక్ట్ ,మరియు కంచల వేదాద్రి ఎత్తిపోతల పథకం నిధులపై సమీక్ష

**జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి సాయి ప్రసాద్ ను ఎంపీ కేశినేని శివనాథ్, తో కలసి ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరామ్ రాజగోపాల్ భేటీ**



ప్రజాభూమి ప్రతినిధి, జగ్గయ్యపేట

జగ్గయ్యపేట నియోజకవర్గాల్లోని పోలంపల్లి ప్రాజెక్ట్ రిపేర్లు, కంచెల ఎత్తిపోతల పథకం పనుల నిధులు మంజూరు అంశంపై ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి ఎమ్మెల్యేలు తంగి రాల సౌమ్య, శ్రీరామ్ రాజగోపాల్ జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి జి.సాయి ప్రసాద్ తో భేటీ అయ్యారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం సెక్రటేరియట్ లో జలవనరుల శాఖ ప్రత్యేక కార్య దర్శి జి.సాయి ప్రసాద్ ను ఆయన ఛాంబర్ లో కలిశారు. వీరితో పాటు ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సహకార సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ కూడా వున్నారు. ఈ సందర్భంగా జి.సాయి ప్రసాద్ కి సాగు నీరు అందక రైతులు పడుతున్న ఇబ్బందులను ఎంపీ కేశినేని శివనాథ్ తో పాటు ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరామ్ రాజగోపాల్ వివరించారు. నిధులు మంజూరు చేస్తే త్వరితగతిన పనులు పూర్తి చేసి సాగునీరు రైతులకు అందుబాటులోకి తీసుకురావటం జరుగుతుందన్నారు. ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్,ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సహకార సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి జి.సాయి ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి జి.సాయి ప్రసాద్ వారితో మాట్లాడుతూ సంబంధిత ప్రతిపాదనలు ఇప్పటికే ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ కు పంపినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి నిధుల విడుదల కోసం తగిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.

## విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సేవలు భేష్

**ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మిశ**

❖ క్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేసిన ఆసుపత్రి వైద్యులకు కలెక్టర్, ప్రజా ప్రతినిధుల ప్రశంసలు
❖ ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా శస్త్ర చికిత్సలు చేయడంపై అభినందన
❖ డయేరియా కేసులను సమర్థంగా నియంత్రించారని కితాబు



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

నూతన వైద్య పరికరాల కొనుగోలుకు ఆమోదం తెలిపిన ఆసుపత్రి అభివృద్ధి సంఘం విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అందిస్తున్న సేవలు బాగున్నాయని, మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ & ఆసుపత్రి అభివృద్ధి సంఘం చైర్మన్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. మంగళవారం జి జి హెచ్ లో జరిగిన 42వ ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... సాధారణ పౌరులకు మెరుగైన సేవలందించాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన పేద, నిరక్షరాస్య రోగులతో గౌరవంగా మెలగాలన్నారు. మానవసేవే మాధవ సేవ అని గుర్తించాలన్నారు. పారిశుద్ధ్యం, మంచినీటి సదుపా యాలు మెరుగవ్వాలన్నారు. సైన్ బోర్డులను, డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. అందుతున్న సేవలు, సదుపాయాలపై ప్రజలు అభిప్రాయం (ఫీడ్ బ్యాక్) తెలపడానికి క్యూఆర్ కోడ్ లను ఉపయోగించాలని ఆదేశించారు. సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేసిన ఈ ఎన్ టి విభాగం హెచ్ ఓ డి డాక్టర్ కే.రవి, ప్లాస్టిక్ సర్జరీ హెచ్ ఓ డి డాక్టర్ మోహన్ లను అభినందించారు. 24 లక్షల రూపాయలతో పేథాలజీ విభాగానికి రెండు స్వయం చాలిత కోయాగ్యులో మీటర్ లను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. డయేరియా కేసులు వచ్చిన సమయంలో ఆసుపత్రి వైద్యులు మెరుగైన సేవలందించారని కితాబిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... ప్రైవేటు ఆసుపత్రులు చేయలేని శస్త్ర చికిత్సలను విజయవాడ జిజిహెచ్ వైద్యులు చేయడం అభినందనీయమన్నారు. ఆధునిక పరికరాలను, టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. పేదవాడి కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ఆసుపత్రి అభివృద్ధి సంఘం కో చైర్మన్ & ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ... ఆసుపత్రి సేవల విషయంలో పురోగతి కనిపిస్తోందని చెప్పారు. రూపాయి ఖర్చు లేకుండా రోగులకు ఖరీదైన శస్త్ర చికిత్సలు చేయడం గొప్ప విషయం అన్నారు. అంబులెన్స్ ల నిర్వహణపై ఫిర్యాదులు అందుతున్నాయని వీటిపై దృష్టి సారించాలని చెప్పారు. ఆసుపత్రి అభివృద్ధి సంఘం మరో కో చైర్మన్ & ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... నూతన భవనం సిద్ధం కాగానే మరింత మెరుగైన సేవలు అందించవచ్చని చెప్పారు. డాక్టర్లు కోరిన పరికరాలను సమకూరుస్తామన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్. ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పలు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. లక్షలు ఖర్చయ్యే శస్త్ర చికిత్సలను పేద రోగులకు ఉచితంగా విజయవంతంగా చేసామన్నారు.విజయవంతంగా సంక్లిష్ట శస్త్ర చికిత్సలుకంటి లోపల నుంచి మెదడులోకి చొచ్చుకుపోయిన రెండు ఇనుప ముక్కలను తొలగించి ఒక పురుష రోగి ప్రాణాలు కాపాడినట్లు ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ మోహన్ తెలిపారు. మెదడులో చీము గడ్డ, చర్మ క్యాన్సర్ ఉన్న ఒక మహిళా రోగికి న్యూరో సర్జరీ, ఆప్తమాలజీ విభాగాల సాయంతో సంక్లిష్ట శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ ఎన్ టి విభాగాధిపతి డాక్టర్ కే రవి మాట్లాడుతూ... ప్రమాదాలు, ఇతర అనారోగ్యాల వల్ల ముఖ ఆకృతి సరిగా లేని వారికి రైనో ప్లాస్టి చేసి మంచి ముఖ ఆకృతి వచ్చేలా చేస్తున్నామన్నారు. రోగికి నాసికలో ఏర్పడిన కణితిని విజయవంతంగా తొలగించామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఎంఈ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు, జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏ. వెంకటేశ్వర రావు,డీఎంహెచ్వో డాక్టర్ సుహాసిని, జి జి హెచ్ ఆర్ ఎం ఓ డాక్టర్ పద్మావతి, హెచ్ ఓ డి లు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కాంప్లెక్స్ లో బల్లల లొల్లి

### నెలవారి మామూలు అందుకుంటున్న వీఎంసి అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

ఎన్టీఆర్ కాంప్లెక్స్లో షాప్ నిర్వాహకులు సెల్ఫోన్ మెకానికులకు బల్లలు పెట్టుకునేందుకు ఒక్కొక్క షాపుకి ఒకటి మాత్రమే అనుమతిని ఇవ్వాల్సి ఉండగా ఒక్కో షాపుకి రెండు బల్లలు అనుమతులు ఇచ్చి షాపు ముందు పెట్టకుండా మరికొంత ముందుకు జరిపి వచ్చే కస్టమర్లకు దారి లేకుండా చేస్తూ ఇదేమిటనే ప్రశ్నిస్తుంటే వారిపై తిరగబడుతున్న సెల్ఫోన్ మెకానికులు ఈ బలలో సెల్ఫోన్ మెకానిక్ లు పెట్టే బాలలకు షాపు నిర్వాహకులు ఒక్కొక్కరి దగ్గర నుంచి రోజుకు 1000 రూపాయలు వసూలు చేస్తూ ఆర్థికంగా బలపడుతున్నారు కానీ సెల్ఫోన్ రిపేర్లకు వచ్చే కస్టమర్లకు దారి లేకుండా ఆ ప్రాంతాన్ని కబ్జా చేసి దారి లేకుండా చేస్తూ తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుంది ఎన్నిసార్లు వీఎంసి అధికారులకు ఫిర్యాదులు చేసిన నెలవారి మామూలు తీసుకుంటూ ఇవేమీ పట్టనట్లు



వ్యవహరిస్తుందో దీనిపై సోమవారం నాడు ప్రజా ప్రయోజనాల కింద మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసేందుకు రంగం సిద్ధమైనట్టు తెలుస్తోంది.

## కారుకూతలు కూస్తే తోలు తీస్తాం: కొల్లు రవీంద్ర

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



విజయవాడలో మద్యం దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు మంత్రి కొల్లు రవీంద్ర. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ అమలును మంత్రి స్వయంగా పరిశీలించారు. యాప్ ఉపయోగాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ.. గతంలో జోగి రమేష్.. చంద్రబాబు ఇంటికి వచ్చినందుకే వైసీపీ నేతలు డిపాజిట్లు కోల్పోయి పార్టీ అడ్రెస్ గల్లంతైందన్నారు. మళ్లీ చంద్రబాబు ఇంటికొస్తా అంటున్న జోగిరమేష్ కారుకూతలు కూస్తే తోలు తీస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర పన్నారని జనార్దన్ రావు స్పష్టమైన వాంగ్మూలం ఇచ్చారన్నారు. బందరు పిచ్చోడు పేర్ని నాని రాత్రులు ఆంబోతులా రంకెలు వేసి ఉదయం అదే పోలీసుస్టేషన్‌కు వెళ్లి గడ్డాలు పట్టుకోవటం చూశామన్నారు.కల్తీ మద్యం అంటూ కుట్రకు తెరలేపిన ఏ ఒక్కరినీ వదలమని వార్నింగ్ ఇచ్చారు. కుట్రకు పాల్పడ్డ నిందితులు ఎక్కడ దాక్కున్నా పట్టుకొచ్చి శిక్షిస్తామన్నారు. ప్రభుత్వంపై కుట్రలు పన్నుతూ వైసీపీ నకిలీ మద్యం అంటూ ప్రజల్ని భయపెట్టాలని చూస్తోందన్నారు. వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలపై వాస్తవాలు అన్నీ బహిర్గతం చేస్తున్నామని తతెలిపారు. ఇప్పటి వరకూ 19వేల మంది యాప్ డౌన్లోడ్ చేసుకున్నారని.. ఎక్సైజ్ విధానాన్ని ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన వ్యవస్థను గాడిలో పెట్టామని.. శాఖాపరంగా ఎవరు తప్పు చేసినా వదిలి పెట్టమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## బాణసంచా విక్రయదారులు తస్మాత్ జాగ్రత్త..

**నిబంధనలు ఉల్లంఘిస్తే షాప్ సీజ్, లైసెన్స్ రద్దే.. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

బాణసంచా అమ్మకదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పకపాటించాలని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిల్వలు, అమ్మకాలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు షాప్ సీజ్, లైసెన్స్ రద్దుకు వెనకాడబోమని జిల్లా కలెక్టర్ డా .జి.లక్ష్మీశ హెచ్చరించారు.

దీపావళి పండుగ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మంగళవారం నగరంలోని భవానిపురం ఐరన్ యార్డ్‌లోగల బాణసంచా గోడౌన్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు పెద్దయెత్తున కోనుగోలు చేస్తారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బాణసంచ విక్రయదారులు అక్రమ



నిల్వలు చేయడంతో పాటు అనుమత్తులు లేకుండా విక్రయించే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి వారిని గుర్తించేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, అగ్నిమాపక, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమ నిల్వలు అమ్మకాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. అమ్మకందారులు ప్రభుత్వం నుండి తప్పనిసరిగా లైసెన్స్ పొందాల్సి ఉంటుందని అధికారులు గుర్తించిన మైదానాలలో మాత్రమే బాణసంచా దుకాణాల ఏర్పాటుకు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణ ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు, గ్రామీణ ప్రాంతాలలో సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందుగానే అనుమతికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. గతం లో జింఖానా మైదానంలో బాణసంచా విక్రయాలు నిర్వహించిన సందర్భంలో భద్రతాపరమైన లోపాల వలన అగ్నిప్రమాదం సంభవించిన సంఘటనను దృష్టిలో పెట్టుకుని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందుగానే పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు.బాణసంచ విక్రయ కేంద్రాల వద్ద ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేయడంతో పాటు అగ్నినిరోదక పరికరాలను ఏర్పాటు చేయాలని అగ్ని మాపక అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. విద్యుత్ అధికారులు షార్ట్ సర్క్యూట్ వంటి సంఘటనలకు తావులేకుండా ముందుగానే తనిఖీలను నిర్వహించి అమ్మకందారులు తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణానికి దుకాణానికి మధ్య 3 మీ. దూరం ఉండేవిధంగా చూడటంతో పాటు దుకాణాలు ఎదురెదురుగా ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెసిడెన్షియల్ ఏరియాకు కనీసం 50 మీ. దూరంలో మాత్రమే దుకాణాలకు అనుమతివ్వాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. మైదానంలో 50కి మించి దుకాణాలకు అనుమతించబోమన్నారు. జన సంచారం లేని సమయంలో మాత్రమే బాణసంచా ఎగుమతులు దిగుమతులు జరపాలని అదే సమయంలో అని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విక్రయదారులకు సూచించారు.

ప్రజాభూమి

ఏలూరు,పశ్చిమగోదావరి 4

బుధవారం 15 ,అక్టోబర్ 2025

# గూగుల్ తో ఒప్పందంపై ఎంపీ మహేష్ యాదవ్ హర్షం

- మొన్న క్వాంటం వ్యాలీ, నేడు గూగుల్ ఏఐ డేటా సెంటర్
- సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారాలోకేష్ కష్టం ఫలిస్తోంది





ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ సంస్థ విశాఖపట్నంలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ ను ఏర్పాటు చేయడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ఒక గేమ్ చేంజర్ గా మారనుందన్నారు ఎంపీ మహేష్ యాదవ్. మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ సంస్థ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై హర్షం వ్యక్తం చేస్తూ ఏలూరు ఎంపీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఒప్పందంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమ రూపు రేఖలు మారనున్నాయని, ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఐటీ సంస్థలను, పరిశ్రమలను తీసుకు వచ్చి హైదరాబాద్‌ను చంద్రబాబు నాయుడు ఏ విధంగా అభివృద్ధి చేశారో గతంలో చూశామని, ఇప్పుడు చంద్రబాబు నాయుడుతో పాటు నారా లోకేష్ ప్రత్యేక దృష్టికి సారించడంతో అనేక సంస్థలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయన్నారు. వీరిద్దరి చొరవతో గత 16 నెలల్లోనే రాష్ట్రానికి 11 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రావడం జరిగిందని, ఇప్పుడు గూగుల్ డేటా కంపెనీలో రాకతో ఆంధ్రప్రదేశ్ యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ, నైపుణ్య అవకాశాలు లభించబోతున్నాయన్నారు. పరిశ్రమలు తీసుకురావడంతోపాటు, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి వారు ప్రపంచ స్థాయి అవకాశాలను అందుకునే విధంగా కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోందని, అంతేగాకుండా పాఠశాల స్థాయి నుంచి ఏఐ పాఠ్యాంశాలను స్కూల్ సిలబస్‌లో చేర్చుతున్నామని ఎంపీ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ సంస్థ రానున్న ఐదు ఏళ్లలో సుమారు15 బిలియన్ డాలర్ పెట్టుబడి విశాఖలో పెట్టనుందన్నారు. భారతదేశంలో ఈ కంపెనీకి ఇప్పటివరకు పెట్టిన అన్నిటికంటే ఇదే అతిపెద్ద పెట్టుబడి కాబోతోంది, ఇక్కడ నుంచి 12 దేశాలతో సబ్ సీ– కేబుల్ విధానం ద్వారా అనుసంధానం జరుగుతుందని, దీనితో విశాఖ గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గా మారనుందని సంతోషం వ్యక్తం చేశారు ఎంపీ మహేష్ యాదవ్. రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తూ, మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీ, నేడు విశాఖపట్నంకు గూగుల్ ఏఐ డేటా సెంటర్ తీసుకువచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఐటీ పరిశ్రమల మంత్రి నారా లోకేష్‌కి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ చెప్పారు.

## స్టీమ్ బాత్ ప్రారంభిస్తున్న సీఐ క్రాంతి కుమార్



ప్రజాభూమి ప్రతినిధి – చింతలపూడి

శరీర వ్యాయామం వల్ల ఆరోగ్యంగా ఉండటమే గాక మానసిక ప్రశాంతత కలుగుతుందని చింతలపూడి సిఐ టి.క్రాంతి కుమార్ అన్నారు. మంగళవారం చింతలపూడిలో డి ఎఫ్ ఎస్ జిమ్ లో ఆవిరి స్నానం ( స్టీమ్ బాత్ ) ను సిఐ క్రాంతి కుమార్,ఎస్సై సతీష్ కుమార్,జన సేన మండల పార్టీ అధ్యక్షుడు చీదరాల మధుబాబు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ స్టీమ్ బాత్ వల్ల రక్త ప్రసరణ ,బరువు తగ్గడం, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఎస్సై సతీష్ కుమార్,జనసేన మండల పార్టీ అధ్యక్షుడు చీదరాల మధుబాబు లు మాట్లాడుతూ నేటి ఒత్తిడి సమాజంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరి రోజుకు గంట సేపు అయినా వ్యాయామం చేయాలి అని సూచించారు.డి ఎఫ్ ఎస్ జిమ్ నిర్వాహకుడు దిలీప్ మాట్లాడుతూ చింతలపూడి ప్రాంత ప్రజలకు మంచి ఆరోగ్యం అందించాలి అన్న ఆలోచనతో స్టీమ్ బాత్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్‌ని కలిసిన పోలవరం ఎమ్మెల్యే



ప్రజాభూమి – జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే అధికారితో చర్చించారు. ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సేవల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ , సీనియర్ టిడిపి నాయకులు జయవరపు శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

## ఎస్టీ అభ్యర్థుల పథకాలపై 15వ తేదీ ఏలూరులో అవగాహన సదస్సు



ప్రజాభూమి – ఏలూరు

కేంద్ర ప్రభుత్వం షెడ్యుల్డ్ కులముల అభ్యర్ధులకు, యువ వ్యాపార వేత్తలకు బ్యాంకు సహకారంతో అమలు చేయుచున్న పథకములపై అవగాహన సదస్సును అక్టోబరు 15వ తేదీ ఉదయం 11.00 గంటలకు మండల అభివృద్ధి అధికారి, ఏలూరు కార్యాలయపు మీటింగు హాలునందు జరుగునని ఉమ్మడి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం. ముక్కంటి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి కలిగిన షెడ్యుల్డ్ కులములు అభ్యర్థులు, యువ వ్యాపార వేత్తలు అవగాహన సమవేశమునకు ఎక్కువ సంఖ్యలో హాజరు అయ్యి సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## జిల్లాలోని అన్ని ఫ్యాక్టరీలు భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- ప్రమాద నివారణకు సమగ్ర చర్యలు అవసరం
- మాక్ డ్రిల్లులు, భద్రతా మాన్యువల్ తప్పనిసరి
- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి





ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా స్థాయీ పారిశ్రామిక భద్రతా కమిటీ మరియు క్రైసిస్ గ్రూపులు కమిటీ సమావేశాన్ని ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్, సేఫ్టీ అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ కె.వెట్రసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో ఏ కేటగిరి 04, బి1 కేటగిరి 26, బి2 కేటగిరి 06 మొత్తం 36 పరిశ్రమలు మీద భద్రత ప్రమాణాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి ఫ్యాక్టరీకి తప్పనిసరిగా భద్రతా అధికారిని నియమించి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలను అమలు చేసి రొటీన్ గా మాక్ డ్రిల్‌లు నిర్వహించాలన్నారు. భద్రతా వృత్తాలు, జోన్లు ఏర్పాటు చెయ్యాలని, ప్రజలు కూడా ప్రమాదాలు జరిగే సమయంలో అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. వార్షిక భద్రతా శిక్షణ క్యాలెండరు, భద్రతా మాన్యువల్, భద్రతా బుక్‌లెట్ ద్వారా కార్మికులకు అవగాహన కల్పించడం, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించడం జరగాలన్నారు. ఎమర్జెన్సీ అలారం సిస్టమ్ సజావుగా పనిచేయడం, సెన్సర్ యాక్టివేషన్ ద్వారా జిల్లా అధికారులను అప్రమత్తం చేయడం వంటి అంశాలను పగడ్బందీగా అమలు చెయ్యాలని ఆదేశించారు. భద్రతా చర్యలుపై ప్రతి ఫ్యాక్టరీ 30 రోజుల్లోగా పూర్తి నివేదికను సమర్పించాలని, ఈ నెలలో ప్రతి ఫ్యాక్టరీలో మాక్ డ్రిల్ ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. ఇందులో ఆన్–సైట్ మరియు ఆఫ్–సైట్ భద్రతా చర్యలు, మాక్ డ్రిల్ ఫలితాలు, హెచ్చరిక వ్యవస్థ పనితీరుపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి నివేదికలు అందజేయాలన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే ఆటోమేటిక్ అలారం మరియు ఎస్.ఎమ్.ఎస్ సిస్టమ్ ద్వారా సంబంధించిన అధికారులు వెంటనే అప్రమత్తం కావలసిన వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలు కేంద్రం జియం పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, జిల్లా పరిశ్రమలు తనిఖీ అధికారి కె.కృష్ణమూర్తి, ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి ఇఇ కె.వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృతం, జిల్లా స్కిల్ డెవలప్మెంటు అధికారి యన్.జితేంద్రబాబు, జిల్లా మత్స్యశాఖ డిడి బి.నర్సయ్య, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి యస్.బి. శేఖరు,వివిధ శాఖల అధికారులు, వివిధ పరిశ్రమలు సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు బిక్షల ఏర్పాటు అభినందనీయం

జే ఆర్ జి సీ ఐ – సుభాష్



ప్రజాభూమి – కామవరపుకోట

కామవరపుకోటలోని శ్రీ భద్రకాళి సహిత వీర భద్రస్వామి వారి ఆలయంలో అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న బిక్ష కార్యక్ర మాలు మంగళవారం నాటికి 12వ రోజుకు చేరుకున్నాయి. 12వ రోజు బిక్షలను తూర్పు ఎడవెల్లి గ్రామానికి చెందిన మరీదు ఆంజనేయులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ బిక్ష కార్యక్రమంలో జంగారెడ్డి గూడెం సీఐ ఎంవి సుభాష్, తడికలపూడి ఎస్సై చెన్నారావులు స్వాములకు భిక్షను వడ్డించారు. ఈ సందర్భంగా సిఐ సుభాష్ మాట్లాడు తూ 9 ఏండ్లుగా అన్నదాన కమిటీ ఆధ్వర్యం లో మాల ధారణ చేసిన స్వాములకు బిక్షలను ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. అనంతరం సిఐ సుభాష్, ఎస్సై చెన్నారావుల ను అన్నదాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సత్కరించారు. అన్నదాన కమిటీ సభ్యులు కడిపి పాపారావు, బొల్లు సత్యనారాయణ, నందూరి ప్రభాకర్, కానూరి భద్రరావు, కానూరు సతీష్, కరివేపాకు శ్రీను, కంభంపాటి రమేష్, పాల్గొన్నారు.

## టి నరసాపురంలో బాణాసంచా దుకాణాలు ఏర్పాటుచేసే ప్రాంతం తనిఖీ



ప్రజాభూమి – టి. నరసాపురం

టి నరసాపురం లో క్రాకర్స్ దుకాణాల ఏర్పాటుచేసే ప్రాంతాన్ని మంగళవారం అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ బృందంలో జీలుగుమిల్లి ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, టి. నరసాపురం ఎస్ఐ జయ బాబు, తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శి, మరియు అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు. లైసెన్స్ పొందిన అగ్ని పటాకుల దుకాణాలను ఈ బృందం సంయుక్తంగా తనిఖీ చేసి, అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై యజమానులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. భద్రతా సూచనలు మరియు ఆదేశాలు అధికారులు దుకాణ యజమానులకు జారీ చేసిన ముఖ్య సూచనలు మరియు ఆదేశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. చెల్లుబాటు అయ్యే లైసెన్స్ ఉన్న దుకాణాలకే అమ్మకాలకు అనుమతి ఉంటుంది. బాణా సంచా దుకాణాలు నివాస గృహాలు, పాఠశాలలు (స్కూల్స్), పెట్రోల్ బంకుల నుండి కనీసం 50 మీటర్ల దూరంలో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. బాణా సంచా దుకాణాల నిర్మాణం అగ్ని నిరోధక పదార్థాలతో (టిన్/ ఆస్బెస్టాస్ షీట్లు) మాత్రమే చేయాలి. ప్రతి బాణా సంచా దుకాణంలో నీరు, ఇసుక బిందెలు మరియు ఫైర్ ఎక్స్టింగ్విషర్ తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలి, బాణా సంచా దుకాణాల వద్ద ధూమపానం, దీపాలు వెలిగించడం మరియు మొబైల్ వాడకం పూర్తిగా నిషేధం, బాణా సంచా దుకాణంలో ఉపయోగించే విద్యుత్ వైరింగ్ సురక్షితంగా మరియు ప్రమాద రహితంగా ఉండాలి, బాణా సంచా లైసెన్స్ ప్రకారం మాత్రమే పరిమిత పరిమాణంలో పటాకులు నిల్వ చేయాలి, రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి విక్రయాలు చేయరాదు, వినియోగదారులకు బాణా సంచా వాడేటప్పుడు తీసుకోవాల్సిన భద్రతా సూచనలు తప్పనిసరిగా తెలియజేయాలి, అత్యవసర నంబర్లు (ఫైర్, పోలీస్, రెవెన్యూ) స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలి, చిన్నపిల్లలకు పెద్దవారి పర్యవేక్షణ లేకుండా పటాకులు అమ్మరాదు, అగ్నిమాపక శాఖ అధికారులు అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి ట్యాంకర్లు మరియు సిబ్బందిని నిరంతరం సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ మరియు ఫైర్ డిపార్ట్‌మెంట్ల సమన్వయంతో నిర్వహించిన ఈ తనిఖీలు, పండుగల సందర్భంగా ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడంలో ఏలూరు జిల్లా యంత్రాంగం యొక్క నిబద్ధతను తెలియజేస్తున్నాయి. ఎవ్వరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## మానవత్వం చాటుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ప్రజాభూమి – జంగారెడ్డిగూడెం

పసి ప్రాణం నిలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సొంత డబ్బులతో వైద్యం సొంత డబ్బులతో చిన్నారికి గుండె ఆపరేషన్ చేయించిన ఎంపీ తమ బిడ్డ ప్రాణాలు కాపాడిన ఎంపీకి కన్నీటితో కృతజ్ఞతలు తెలిపిన కుటుంబసభ్యులు చిన్నారి తల్లిదండ్రులను ఫోన్‌లో పరామర్శించిన ఎంపీ జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన గొర్ల వినీత వారి ఐదు నెలల పాపకు హార్ట్ లో హొల్ ఉండడం వలన ఆపరేషన్ చేయాలి అని ఆపరేషన్ కి డాక్టర్స్ సుమారు నాలుగు లక్షలు అవుతాయని జంగారెడ్డిగూడెం పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ దృష్టికి తీసుకురాగా గత నెల 27న జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా తమ ఐదు నెలల చిన్నారి శాన్వి రియాన్షిక ఆరోగ్య సమస్యను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు పేద దళిత కుటుంబానికి చెందిన గొర్ల ముత్యాల రావు వినీత దంపతులు గుండెలో రంధ్రం ఉన్న ఆ చిన్నారికి ఆపరేషన్ చేయాలని అందుకు దాదాపు నాలుగు లక్షలు ఖర్చు అవుతుందని సి ఎం ఆర్ ఎఫ్ నుంచి ఎంపీ ద్వారానే 1.7 లక్షలు మంజూరు అయ్యాయని గుర్తు చేసిన బాలిక తల్లిదండ్రులు మిగిలిన డబ్బులు లేక వైద్యం చేయించలేకపోతున్నామని కన్నీరు మున్నీరు అయ్యారు చలించిన ఎంపీ అప్పటికప్పుడు స్థానిక ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడారు డబ్బుల సమస్య ఉంటే తాను చూసుకుంటానని ఆ చిన్నారికి వెంటనే వైద్యం చేయాలని కోరటం జరిగింది కేవలం ఐదు నెలల వయసున్న బాలికకు ఆపరేషన్ విజయవాడలోనే సాధ్యం అవుతుందని స్థానిక ఆసుపత్రిలో చెప్పగా చిన్నారిని విజయవాడ రమేష్ ఆసుపత్రికి తరలించారు కొద్ది రోజుల కిందట రమేష్ ఆసుపత్రిలో వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేయగా సోమవారం చిన్నారిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. చిన్నారి శాన్వి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బాలిక తల్లిదండ్రులతో ఫోన్ లో మాట్లాడారు. చిన్నారి పూర్తిగా కోలుకున్న తర్వాత తాను స్వయంగా పరామర్శిస్తానని చెప్పిన ఎంపీ మంచి చదువులు చదువుకుని బాలిక భవిష్యత్తులో డాక్టర్‌గా కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు ఏ సహాయం కావాలన్నా తనను సంప్రదించాలని చెబుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బాలిక తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా చిన్నారి శాన్వి తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎంపీ మేలు ఈ జన్మలో మరిచిపోలేమని తమ బాధను ఎంపీ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే ఆసుపత్రి వర్గాలతో మాట్లాడి సకాలంలో ఆపరేషన్ జరిగేట్లు చేసి తమ బిడ్డ ప్రాణం కాపాడిన దేవుడు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జీవితాంతం రుణపడి ఉంటామని సొంత డబ్బులతో వైద్యం చేయించిన ఇటువంటి ఎంపీని ఎప్పుడూ చూడలేదని ఇటువంటి ఎంపీ ఇక్కడ ఉండటం తమ అదృష్టం ఏలూరు ప్రజల అదృష్టం అంటూ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు


## ఉచితంగా గీతా పారాయణంలో శిక్షణ



ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు

గోపన్నపాలెం గ్రామ శివారు ప్రాంతాల్లో చిన్నారులందరికీ నూతన కోదండ రామాలయం నిర్వాహకులు ఏనుగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచితంగా గీతా పారాయణంలో శిక్షణ ఇవ్వటం జరుగుతుందని గోపన్నపాలెం గ్రామ మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు అన్నారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ తల్లి ఆలయంలోవారు మాట్లాడుతూ ప్రతి శనివారం సాయంత్రం ఆదివారం ఉదయం చిన్నారులకు గీతా పారాయణాన్ని రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు గ్రంధి ప్రభాకర్‌రావు ఉచితంగా నేర్పించడం జరుగుతుందన్నారు. ఉచిత శిక్షణ కావలసినవారు గ్రంధి ప్రభాకర్ రావు కనకదుర్గమ్మ ఆలయ కమిటీలను సంప్రదించాలని కోరారు.

## నిరాహారదీక్ష చేస్తున్న కుంజా ప్రణీత్‌కు ప్రజాసంఘాల మద్దతు



ప్రజాభూమి – బుట్టాయగూడెం

కుల ధ్రువీకరణ పత్రం కోరుతూ నిరాహార దీక్ష చేస్తున్న బాలుడు కుంజా ప్రణీత్‌కు ప్రజా సంఘాల మద్దతు పలికాయి. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట గత ఎనిమిది రోజులుగా కుల ధ్రువీకరణ పత్రం కోరుతూ, తన కుటుంబ సభ్యులతో సహా నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న కుంజా ప్రవీణ్ కు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, ప్రగతిశీల యువజన సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మద్దతు పలికాయి. ఆయా సంఘాల నేతలు సోమవారం నిరాహారదీక్ష చేస్తున్న కుంజా ప్రణీత్ ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు కారం రాఘవ, కెవిపిఎస్ ఏలూరు జిల్లా కెవిపిఎస్ కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్, పి ఓ ఎల్ సహాయ కార్యదర్శి కార్యదర్శి తగరం బాబురావు మాట్లాడుతూ దాదాపు ఎనిమిది రోజులుగా బుట్టాయగూడెం తహసిల్దార్ కార్యాలయం వద్ద కుటుంబ సభ్యులతో నిరాహార దీక్ష చేస్తున్న కుంజా ప్రణీత్ కు న్యాయం జరగాలని కోరారు. కుంజా ప్రణీత్ తల్లి ప్రమీల రాణి, కుంజా సోమరాజు కి పుట్టిన సంతానం కుంజ ప్రణీత్ అని కోర్టు ఆర్డర్ క్లియర్ గా ఇచ్చి ఇచ్చిందని, కోర్ట్ ఆర్డర్ ను అమలు చేసి, కుంజా ప్రణీత్ కి ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కమిటీ సభ్యుడు బన్నె వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై 22న ఐటీడీ ఏ వద్దా ధర్నా : సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ



ప్రజాభూమి – వేలేరుపాడు

వేలేరుపాడు మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని ఈనెల 22వ తేదీన కెఆర్ పురం ఐటీడీఏ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. వేలేరుపాడు మండల కార్యవర్గ సమావేశం మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పిట్టా ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ, నిర్వాసితుల సమస్యలు, పోడు భూముల సమస్యలు, పెద్దవాగు ప్రాజెక్టు సమస్యవెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈనెల 22న ఐటీడీఏ వద్ద ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. వేలేరుపాడు మండలం నుండి 600 మంది తరలించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశం లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య, సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మునీర్, సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము, కరటం వెంకటేశ్వరరావు, బంధం నాగేశ్వరావు, బంధం అర్జున్, తాటి దుర్గారావు ,మడకం దుర్గారావు, తెల్ల మహేష్, బంధం ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో కొమరం భీమ్ విగ్రహం ఏర్పాటు కు స్థల పరిశీలన



ప్రజా భూమి – జీలుగుమిల్లి

మండల కేంద్రంలోని హైదరాబాదు– జంగారెడ్డిగూడెం జాతీయ రహదారి పక్కన గడ్డమడుగుల రవికుమార్ స్థానంలో ఈనెల అక్టోబర్ 22 కొమరం భీం విగ్రహ ఆవిష్కరణ స్థలాన్ని పరిశీలించారు. ఇప్పటికే విగ్రహం ఏర్పాటుకు గడ్డమడుగుల రవికుమార్ 1,16,000 రూపాయలు వితరణ చేసినట్లు చెప్పారు. పోలవరం శాసనసభ్యులు బాలరాజు, జనసేన జిల్లా అధికార ప్రతినిధి రవికుమార్, జనసేన నాయకులు పరిశీలన చేశారు.

# సూపర్ జీఎస్టీ అమలు ద్వారా భవన నిర్మాణ ఖర్చులు తగ్గుదల

- ఒక దేశం- ఒక పన్ను నినాదంతో జీఎస్టి తగ్గింపు సంస్కరణలు .
- అవగాహన సమావేశంలో ఆర్డీవో దేవరకొండ అఖల.

ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం

నూతన జీఎస్టీ విధానంతో భవన నిర్మాణ రంగ వినియోగదారులకు, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, మంత్రి సుభాష్ తండ్రి సత్యం, కమర్షియల్ టాక్స్ జేసీ రవికాంత్ లు పాల్గొని మాట్లాడారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎన్ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో జీఎస్టీ తగ్గింపు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో అఖిల మాట్లాడుతూ జీఎస్టి నూతన విధానాన్ని, ప్రభుత్వ ఉద్దేశాన్ని సభలో వివరించారు. ఒక దేశం ఒక పన్ను నినాదం




తో ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టి తగ్గింపు సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ముఖ్యంగా భవన నిర్మాణ రంగంలో ఉన్నవారికి జీఎస్టి తగ్గింపు స్వాంతన కలిగిస్తుందన్నారు. 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకుంటే సుమారుగా రూ. 1.5 లక్షలు ఆదా అవుతుందన్నారు. గతంలో 4 స్లాబులుగా ఉన్న జీఎస్టీ ను 2 స్లాబ్ లుగా సంస్కరించి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా తీసుకొచ్చారన్నారు.సత్యం మాట్లాడుతూ సూపర్ జీఎస్టి -సూపర్ సేవింగ్స్ పట్ల అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రభుత్వం అవగాహన సదస్సులు, ఇంటింట ప్రచారం, ర్యాలీలు నిర్వహిస్తుందన్నారు. అంతిమంగా జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు కలిగే లాభాలను, చేకూరే ప్రయోజనాలను తెలియజేయడమే లక్ష్యం అన్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో ఒక నూతన అధ్యయమని పేర్కొన్నారు. విద్యా, వైద్యం కు సంబంధించిన వస్తువులపై పూర్తి రాయితీ ఇచ్చిందన్నారు. కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ సిహెచ్ రవి కాంత్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగం, వ్యవసాయ యంత్రా



లు, ఆక్వా కల్చర్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతి వస్తువుపై జీఎస్టీ తగ్గించి నూతన జీఎస్టి 2.0 అమలు చేయడం జరుగుతుందన్నారు. జీఎస్టి స్లాబ్ నూతన విధానంతో వ్యాపారాలకు, అమ్మకాలు పెరుగుదల, నిర్మాణ ఖర్చులు తగ్గుదల జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జీఎస్టి అసిస్టెంట్ కమిషనర్ పి సత్యనారాయణ, మున్సిపల్ డిఈ శ్రీకాంత్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డి, సెక్రటరీ సత్తిబాబు, ఎస్ కె పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కూటమి పార్టీ నాయకులు చందమామ వాసు, కడియాల రాఘవన్, కవల. నానాజీ, మేడిశెట్టి శేషారావు, మేడిశెట్టి సూర్యనారాయణ, నారపురెడ్డి బలరాం, తాడి శ్రీనివాస్, జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి,బళ్ళలక్ష్మి, భవన నిర్మాణ ప్రతినిధులు, చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపార ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాయాలు అయిన పీసా అధ్యక్షుడిని పరామర్శించిన సీపీఎం నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

సోమవారం జరిగిన నిరుద్యోగ యువత హలో ఆదివాసీ చలో చింతూరు ఐటిడిఏ కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో బండి జారీ క్రింద పడి, స్వల్ప గాయాలు అయిన రేఖపల్లి పీసా అధ్యక్షుడు సారా పాండురాజుని, రేఖపల్లి లోని అతని నివాసం వద్దకు మండల సి పి ఎం నాయకులు వెళ్లి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్, పంకు సత్తిబాబు, పొడియం. శ్రీరామమూర్తి, వేటగాని సూరి, ప్రజాశక్తి రిపోర్టర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి చక్కని ఆర్థిక భరోసా

ప్రజా భూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

అనారోగ్యాల పాలై ఆర్థికంగా నష్ట పోయిన అభాగ్యులకు ముఖ్య మంత్రి సహాయనిధి చక్కని ఆర్థిక భరోసా కల్పిస్తుందని, రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. మంగళవారం ఆమె రంపచోడవరంలోని తన క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారినీ ఆదుకునే క్రమంలో కుల, మత, పార్టీలు చూడకుండా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి వ్యత్యాసం చూపకుండా అందరికీ న్యాయం చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే వారు చాలా ఆర్థికంగా నష్టపోయి ఉన్నారని అలాంటి వారికి కాస్త%శీ%త సాయం అందిచటంలో వారికి భరోసా కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం వ్యాప్తంగా ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన చెక్కులు అందుకున్న వారు1, బవరాజు వరలక్ష్మి కి రూ:30,028/-లు, 2, దొంతు రామచంద్రరావు కి రూ:50,000/-లు, 3,ముత్యాల శేషగిరి కి రూ:30,000/-లు, 4,కాకర్లపూడి సీతారామ కృష్ణరాజు కి రూ:48,824/-లు, 5,గుర్రం సాయికి రూ:65141/-లు, 6,మిరియాల నానిబాబుకి రూ:1,88,604/-లు, 7, సిరిగం గీతా కళ్యాణికి రూ :19,900/-




లు, 8, కొరారి వీర వెంకటరమణ రూ:45,000/-లు, 9,జాటోత్ సురేష్ కి రూ:55,787/-లు, 10, మాకారపు బాబ్జి కి రూ:85,000/-లు, 11, బొల్లా నరసింహారావు కి రూ:52,284/-లు,12, జర్తా సీమయమ్మ కి రూ:18,905/-లు,13, ఈడిబిల్లి సత్తిబాబు కి రూ:1,35,604/-లు,14, కట్టా త్రిమూర్తులు కి రూ:42,000/-లు, 15, తుర్రం రోహిణి కి రూ:32,100/-లు,16, సాదే ఇందు సాయి నందిని కి రూ, 80,000/-లు,17, పోతునూరి పుల్లయ్యకి రూ:32,046/-లు,18, బద్రిరాజు వల్లీ రామ సీతదేవికి రూ: 28,800/-లు,19, సదియా శబ్నం కి రూ:25,820/-లు, 20, సింగిరెడ్డి లక్ష్మి కి రూ:35,028/-లు చెక్కులను అందుకున్నారు. పై లబ్ధిదారులకు అనారోగ్యకారణం చేత అత్యవసరంగా జరిగిన వైద్య ఖర్చులు నిమిత్తం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి నుండి వచ్చిన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## జీవన ఎరువుల ప్రాముఖ్యత పై రైతులకు అవగాహన



ప్రజా భూమి ప్రతినిధి-కాజులూరు

కాజులూరు మండలం తిప్పరాజుపాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వి .అశోక్ ఆధ్వర్యంలో జీవన ఎరువులు ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం పెద్దాపురం సమన్వయకర్త డాక్టర్ ఏ సీతారామ శర్మ పాల్గొని జీవన ఎరువులు వాడే విధానంతో పాటు వాటి వల్ల కలిగే లాభాలు రైతులకు తెలియజేసారు .అలాగే జీవనఎరువులు అయినటువంటి అజోస్పిరిల్లం , ఫాస్ఫరస్ సొల్యూలైజింగ్ బ్యాక్టీరియా , పొటాష్ సొల్యూబులైజింగ్ బ్యాక్టీరియా మొదలైన జీవన ఎరువుల వాడకం వలన సుమారుగా 25% రసాయన ఎరువుల వినియోగం తగ్గడంతో పాటు భూసారాన్ని , భూ ఆరోగ్యాన్ని , రైతుకు పెట్టుబడి ఖర్చును కూడా తగ్గించేందుకు దోహదపడుతుందని ఈసందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ సీతారామ శర్మ ,మండల వ్యవసాయ అధికారి వి అశోక్ ,గ్రామ సర్పంచ్ యాళ్ళ ఆంజనేయ వరప్రసాద్ , రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐపిపిబి ప్రమాద బీమా 15 లక్షల చెక్కు అందజేసిన జ్యోతుల నవీన్

ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట.




జగ్గంపేట, భా రత ప్రభుత్వం తపాల శాఖ అనుబంధ సంస్థ పాలసీ క్లైమ్ చెక్కును ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించిన జెడ్ రాగంపేట గ్రామానికి చెందిన కట్టు పద్మనాభం వారి కుటుంబ సభ్యులకు 15 లక్షల భీమ నమూనా చెక్కును. స్థానిక గోకవరం రోడ్డులోని జగ్గంపేట పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరై చెక్కు నమూనాను అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తపాలా శాఖ 160 సంవత్సరాలుగా ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. మంచి భీమా పథకం తపాలాశాఖ తీసుకురావడం 550 రూపాయలు 10 లక్షలు, 755 భీమా తీసుకుంటే 15 లక్షల రూపాయలు ఆ కుటుంబానికి అండగా అందించడం చాలా అభినందనీయమని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఆటో డ్రైవర్ల అందరికీ ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకుంటామని అదేవిధంగా గ్రామాల్లో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి ఈ బీమా పథకానికి ప్రచారం కూడా నెరవేస్తామని నవీన్ అన్నారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ వ్యాపారస్తులకు ఉచితంగా డిజిటల్ లావాదేవీలు చేసుకునేందుకు డాక్ పే మర్చంట్ స్టాండ్ ఉచితంగా అందిస్తున్నామని అన్నారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, రాష్ట్ర డైరెక్టర్లు కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు వీరం రెడ్డి కాశి బాబు, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము, గోకవరం మండలం టిడిపి అధ్యక్షులు పిల్ల చంటిబాబు, క్లస్టర్ ఇంచార్జి పైడిపాల సూరిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు,ఐపిపిబి విశాఖపట్నం రీజియన్ అధికారి వి.పి సురేష్, కాకినాడ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కే. రాజ్ కుమార్, పెద్దాపురం పోస్టల్ సబ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మం నాయక్ , మేనేజర్లు బాలాజీ రాజ్, శ్రీనిధి స్థానిక తపాలా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అభీష్టం మేరకు ఎమ్మెల్యే మిర్యాల శిరీష చేతుల మీదుగా

# మండల అధ్యక్ష పదవికి యడవల్లి భాస్కర్..

- ఐవిఎస్ఆర్ సర్వేలో అత్యధిక మెజార్టీ వారు వారిని కోరుకున్నారు
- తెదేపా పార్టీలో వారి ప్రస్థానం 1992 మొదలైంది...
- పార్టీలో నేటి వరకు అనేక పదవులు చేపట్టిన నాయకుడిగా తానే....

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా హెూరాహెూరి పోటీ నెలకొన్నది అధికారపక్షం ఒకవైపు ప్రజలు ఒకవైపు తో సాగిన సమరంలో ప్రజల అభీష్టం మేరకు పార్టీ అధిష్టానం మేరకు రంపచోడవరం నియోజవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి చేతుల మీదుగా యడవల్లి భాస్కరరావు మండల అధ్యక్ష పీఠం వరించింది, వివరాల్లోకి వెళితే తాను 1992 పార్టీ సభ్యత్వం తో తీసుకొని అక్కడినుండి పార్టీ ఎదుగుదలకు ఆయన ఎంతో సహకరించారు అక్కడ నుండి మొదలు పెట్టి పార్టీలో ఒక కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి 1992 నుండి 98 వరకు సొసైటీ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు తదుపరి 98 నుంచి 2002 వరకు ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు తదుపరి 2014 నుండి నేటి వరకు అరకు పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు కొనసాగిస్తూనే ఉన్నారు అలాగే మధ్యలో 2020 నుండి 2022 వరకు మండల పార్టీ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్న వ్యక్తి పార్టీకి దూరంగా ఉండటంతో ఆ బాధ్యతలు కూడా తనపై వేసుకొని పార్టీని ముందుకు నడిపించారు, తదుపరి మండల క్లస్టర్ ఇన్చార్జి గా కొనసాగుతూ మండలంలో పార్టీ కార్యాలయానికి 2007 నుండి 2011 వరకు పార్టీ కార్యాలయం నిర్మించడం జరిగింది, 2014 మండల జడ్పిటిసిని గెలిపించుకున్నారు ఇదే తరుణంలో 2022లో వచ్చిన గోదావరి వరదలకు మండలం మొత్తం కూడా అనేక ఇబ్బందులు పడుతూ ఉంటే తెలుగుదేశం పార్టీ మేజర్ పంచాయతీ పరిధిలో ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించడం అలాగే మండలంలో ఉన్న 16 పంచాయతీల కూరగాయలు నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది అలాగే తాను ముందుండి మిగతా పార్టీ వాళ్ళతో మాట్లాడి మీడియా మిత్రుల




సహకారంతో అఖిల పక్షంగా ఏర్పడి అంతర్ రాష్ట్ర రహదారి దిగ్బంధం చేస్తామని కలెక్టర్ కు అల్టిమేట్ జారీ చేయడంతో తక్షణమే వారు స్పందించి అఖిలపక్ష నాయకులతో మాట్లాడి 9 ప్రయారిటీ గ్రామాలను తీసుకోవడం జరిగింది ఆనాడు ఆ కార్యక్రమంలో తనపై అప్పటి ప్రభుత్వం అనేకమార్లు ఇబ్బందులు గురిచేసి భయభ్రాంతులను గురిచేశారు అప్పటికి ఆయన భయపడలేదు వారు తనపై పోలీస్ కేసు కూడా పెట్టడం జరిగింది అది కూడా అధిగమించి సర్పంచ్ ఎన్నికల్లో 16 పంచాయతీలకు ఐదు పంచాయతీలను దక్కించుకున్నారు జడ్పిటిసి ఎన్నికల్లో 41 ఓట్లతో ఓటమికి గురయ్యారు తదుపరి వచ్చిన ఎమ్మెల్యే ఎలక్షన్లు మండలం నుంచి 1491 ఓట్లు మెజార్టీని చూపించి పార్టీ ఇంకా బతికే ఉంది నేనున్నాను అంటూ పార్టీని నేటి వరకు ప్రజల కార్యకర్తల తోనూ సమైక్యమై పనులు నిర్వహిస్తున్నారు, పార్టీలో భిన్నాభిప్రాయాలు కారణంగా పార్టీ ప్రెసిడెంట్ పోటీలో ఇద్దరు ఉండటంతో వారికి ఐవీఆర్ఎస్ ద్వారా భాస్కరరావు కు అత్యధిక మెజార్టీ వచ్చింది అలాగే 32 మంది కమిటీ సభ్యులతో 28 మంది అనుకూలంగా ఓటు వేయడంతో పార్టీ ప్రజల వెంటే ఉన్నది అని నిరూపించి ప్రజల అభీష్టం మేరకు మండల పార్టీ పార్టీ అధ్యక్ష పీఠాన్ని యడవల్లి భాస్కరరావు కి ఇవ్వటం, అలాగే ఈ కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే దుశ్శాలువతో సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు అలాగే ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు చెలికాని ఉమామహేశ్వరరావు, సొసైటీ చైర్మన్ తోటకూర వెంకటేశ్వరరావు, పోడియం అప్పారావు,సోమక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు,

## అన్నదాత కంట కన్నీరు రైతును మరిచారు

-పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు..

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం



మండలంలోని గత నాలుగు నెలల నుండి అకాల వర్షాలు వరదలు కారణంగా వేసిన పంటలు వరద ముంపుకు గురయి అనేక ఇబ్బందులు పడుతూ ఉంటే రైతులను చూసే నాధుడే కరు వాయ అటు వరి రైతు ఇటు మిర్చి రైతులు వరద ముంపుకు సర్వస్వం కోల్పోయి ఉన్నారు వారికి మాత్రం ఇన్ ఫుట్ సబ్సిడీ ద్వారా గింజలు అందించాలని ఇతర పంటలకు ప్రత్యామ్నాయం చూపించాలని పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగిన అధికారి మాత్రం కానరావడం లేదు వెంటనే ప్రభుత్వం స్పందించి వరి వంగడాలు సబ్సిడీ ద్వారా అందించాలని, అలాగే గతంలో ఇచ్చిన వరి వంగడాలు గిరిజన రైతులకు అందలేదు అవి బడా బాబు చేతుల్లోకి వేరే విధంగా వెళ్లిపోయాయి గిరిజన రైతులు వాపోతున్నారు ఇంకా ఇప్పటికి అపరాలు గింజలు అయినా మినుములు పెసలు జొన్నలు, రాగులు, సజ్జలు నువ్వులు ఇవేవీ కూడా ఇంతవరకు సబ్సిడీ ద్వారా రైతులకు అందించడం లేదు వంట కాలం అయిపోయే దశకి చేరుకున్నది ఉన్నతాధికారులు స్పందించి సకాలంలో గింజలు అందించాలని అలాగే ఎరువులు కూడా అందించాలని గిరిజన రైతులు కోరుకుంటున్నారు.

## కొండముచ్చు పట్టివేత

-ప్రజా భూమి కథనానికి స్పందించిన అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి-అయినవిల్లి



కొంతకాలంగా ప్రజలను భయపెడుతున్న ఒక కొండముచ్చును అటవీశాఖ అధికారులు విజయవంతంగా బంధించారు. ఈ సంఘటన అయినవిల్లి మండలంలోని మాగం గ్రామంలో జరిగింది. కొండముచ్చు వల్ల గ్రామస్థులు భయపడటంతో వారు అధికారులకు ఫిర్యాదు చేశారు. మాగం గ్రామంలో వారం రోజులుగా కొండముచ్చు బెడద ఉంది.దీంతో గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు.అధికారులు మంగళవారం గ్రామానికి చేరుకుని చాకచక్యంగా కొండముచ్చును బోనులో బంధించారు.కొండముచ్చు వల్ల చాలా ఇబ్బందులు పడ్డామని గ్రామస్థులు అధికారులకు తెలిపారు. దీనిని అటవీ ప్రాంతంలో వదిలేస్తామని అధికారులు తెలిపారు.

## నేటి గ్రీవెన్స్ కు జిల్లా కలెక్టర్ హాజరవుతారు ( ఐటిడిఎ పీఓ)

ప్రజా భూమి ప్రతినిధి-వి.ఆర్.పురం



నేడు చింతూరు ఐటిడిఏ కార్యాలయం వద్ద జరగనున్న గ్రీవెన్స్ కు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హాజరవుతారని, చింతూరు ఐటిడిఏ పీవో శుభమ్ నొక్వాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు గమనించాలని పీవో అన్నారు.

## 15న ఐటిడిఎ ధర్నాకు వెళుతున్న రామవరం, చిన్న మట్టపల్లి పంచాయతీలు

ప్రజా భూమి ప్రతినిధి-వి.ఆర్.పురం



పోలవరం నిర్వాసితుల సమస్యల సాధనకోసం నేడు 15వ తారీకున చింతూరు ఐ టి డి ఏ ధర్నాకి వెళుతున్న రామవరం పంచాయతీకి మద్దతుగా వెళ్లటానికి సిద్ధంగా ఉన్న చిన్న మట్టపల్లి పంచాయతీ నుండి అందరం వెళ్లి మన సమస్యల మీద రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి అందరూ కలిసికట్టుగా పోరాటం చేద్దామని నిర్ణయించుకున్నము అని చిన్నమట్టపల్లి పంచాయతీ నుండి సర్పంచ్ పిట్ట రామారావు, పిసాఉపాధ్యక్షుడు కోటంజయరాజు ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిదంగా మల్లెతోట పోలవరం నిర్వాసిత ప్రజలు దాదాపు రెండు వందల మంది కూడా ఈ ధర్నా కార్యక్రమానికి వెళ్లనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పిట్టా రామారావు, కోటం జయరాజు మాట్లాడుతూ అధికారులు మనకు చెప్పి చేసేది ఒకటి అక్కడేమో ఇంకోలాగా జరుగుతున్నయని, రికార్డులు ఎందుకంటే మనకు నచ్చిన చోట ఇవ్వకుండా మేము ఎక్కడ చూపిస్తే అక్కడికి వెళ్లాలని చెపుతున్న అధికారులు మరి మేము ఎవరిని అడగాలి అర్థం కాని పరిస్థితులు పోలవరం బాధితులు ఉన్నారనీ, దీనికి సమాధానం ఐ టి డి ఏ పి ఓ, అలాగే జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పాలని మేము కోరుతున్నాంఅని అన్నారు. ఎందుకంటే ఇప్పటికే వరదలు వచ్చి చాలా ఇబ్బంది పడుతున్నామని, కనుక మాకు తక్షణమే పోలవరం ప్యాకేజీ ఇచ్చి త్వరగా మమ్మల్ని ఈ ప్రాంతం నుంచి పంపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేపు ధర్నాని జయప్రదం చేయాలని రామవరం పంచాయతీ అలాగే చిన్న మట్టపల్లి పంచాయతీ నుండి పోలవరం బాధితులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుటల ముత్యాలరావు, గుటల రమేశ్, కోట్ల సాయిరామ్, గుటల గిరి, పీట టిక్ కరుణాకర్, సోడి రామారావు, పాయం సత్యనారాయణ, పిట్ట శంకర్, సవలం దుర్గాప్రసాద్, మడివి దుర్గారావు, మడివి బాలరాజు, సోడి విజయ్ కుమార్, సోడి వినోద్ కుమార్, సోడి రవి, కుంజ రామారావు, పిట్ట రాముడు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో డొక్కా సీతమ్మ కాంటీన్‌లో అన్నదానం చేసిన తుమ్మలపల్లి రమేష్..



ప్రజా భూమి ప్రతినిధి-జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈరోజు ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
బుధవారం 15, అక్టోబర్ 2025

# విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రాకతో రాష్ట్రంలో సర్వతోముఖాభివృద్ధి

- నవ్యాంధ్రప్రదేశ్‌లో భారీ ఇన్‌వెస్ట్‌మెంట్ గా చరిత్రలో నిలిచిపోతుంది
- అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

విశాఖపట్టణంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన గూగుల్ సంస్థ తన డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తుండడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతుందని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ గూగుల్ సంస్థ ప్రతినిధులతో ఎంఓయు కుదుర్చుకోవడం, రాష్ట్రాభివృద్ధిలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ శుభ పరిణామమని అన్నారు. మంగళవారం నగరంలోని టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ, యంగెస్ట్ స్టేట్ గా ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ ఇప్పుడు దేశంలో హై ఇన్‌వెస్ట్‌మెంట్ స్టేట్ గా నిలుస్తుందనడంలో గర్వంగా ఉందన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఒకవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరోవైపు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమించి, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారన్నారు. దాదాపు 12 నెలలు పాటు శ్రమించి, జాతీయ పాలసీల్లో కూడా మార్పులు చేయించి, 2 లక్షల మందికి ఉపాధి కల్పించి, రూ.1.33 పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్, మంత్రి మండలి బృందం చేసిన కృషి అభినందనీయమని అన్నారు. దేశంలోనే 15 బిలియన్ డాలర్ల ఎఫ్‌ఐను సాధించడం ఇదే తొలిసారనీ, హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ అవుతుందన్నారు. ప్రజలు వైసిపీకి బుద్ధి చెప్పినా కూడా వారి సైకో చేష్టలు మానుకోకుండా రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడటం నిజంగా పనికిమాలిన చర్యే విమర్శించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, "ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీ వైపే చూస్తోంది. గూగుల్ క్లౌడ్ సంస్థతో మన ప్రభుత్వం ఒప్పందం శుభపరిణామం. ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబ్‌ను గూగుల్ క్లౌడ్ సంస్థ మన విశాఖలో ఏర్పాటు చేయబోతుంది. ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు మరింత మెరుగుపడతాయి" అన్నారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ, వివిధ దేశాలకు నేరుగా కంప్యూటర్ డేటా పంపేందుకు, బ్రాడ్‌బ్యాండ్ వేగాన్ని పెంచేందుకు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుందన్నారు. ఈ హబ్‌లోని ఏఐ టెక్నాలజీ ద్వారా గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జీ మెయిల్, యాడ్స్, క్లౌడ్ వంటి ఇతర గూగుల్ సేవలు విశాఖ నుంచే ప్రపంచానికి అందించబడనున్నాయి. దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రానికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ప్రశంసిస్తుంటే... వైసీపీ నేతలు స్వాగతించకుండా గూగుల్ క్లౌడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గమని విమర్శించారు. విలేకరుల సమావేశంలో ఏపి రాష్ట్ర ఆరే కటిక ఫెడరేషన్ ఛైర్మన్ కటిక హరికృష్ణ, ఏపి రాష్ట్ర కురుబ సాధికార సమితి సభ్యులు కురుబ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది మృతి పట్ల న్యాయమూర్తుల సంతాపం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సీనియర్ న్యాయవాది పి. నాగభూషణరావు (73) మృతి పట్ల మంగళవారం న్యాయమూర్తులు సంతాపం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న నాగభూషణ్ రావు చికిత్స పొందుతూ బెంగళూరులో మృతి చెందారు. మృతదేహాన్ని ఇక్కడికి తీసుకురాగా న్యాయమూర్తులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదపపు జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వన్నేరువప్ప, రామచంద్రప్పల ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, జూనియర్ సివిల్ జడ్జిలు అశోక్ కుమార్, లలిత లక్ష్మీ హారిక కోట, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య లు నాగభూషణరావు మృతి పట్ల తమ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు. పలువురు న్యాయవాదులు నాగభూషణరావు వ్యక్తిత్వం, ముక్కుసూటితనం, కక్షిదారులకు న్యాయం చేయడంలో ఆయన తీసుకున్న చర్యలు, బార్ అసోసియేషన్ పురోభివృద్ధికి కృషి తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## పైపేడు గ్రామాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం



ప్రజా భూమి, ముదిగుబ్బ

మండలంలోని కొండగట్టుపల్లి పంచాయతీ పరిధిలో గల పైపేడు గ్రామాభివృద్ధికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, టిడిపి ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు మంగళవారం "కాన్స్టిట్యుయెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్"లో భాగంగా గ్రామాభివృద్ధి కోసం అధికారులు ప్రజలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పీఐఏ డిప్యూటీ ఇంజనీర్ తిరుమలరెడ్డి, కమిటీ సభ్యులు మంజునాథ్ తదితరులు గ్రామాన్ని సందర్శించి ప్రజలతో సమావేశమయ్యారు. గ్రామానికి అవసరమైన రహదారులు, మంచినీటి సౌకర్యం, ట్యాంకులు, ఇతర మౌలిక వసతులపై చర్చించి తగిన ప్రణాళికలు సిద్ధం చేశారు. పైపేడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చినగాని నరసింహయాదవ్, తలుపుల చిన్న శ్రీనివాసులు, బాలురెడ్డి, ఆంజనేయులు, డీలర్ వెంకటకృష్ణ, చినగాని రామాంజనేయ యాదవ్, కోటేశ్వర్ పెద్ద శ్రీనివాసులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికునికి ఆర్థిక సహాయం అందించిన సందా రాఘువ



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణములోని గౌరీ శంకర్ అనే భవన నిర్మాణ కార్మికునికి ఇటీవల కరెంటు షాక్ గురై చేయి పూర్తిగా కాలిపోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలు సుకున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు సందా రాఘువ తన మాన వతను చాటుకొని తన వంతుగా రూ.10 వేలు భవన కార్మికున్ని ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పట్టణములో కులాలకు, రాజకీయాలకు అతీతంగా తన దాతృత్వాన్ని చాటుకుంటూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో మంచి గుర్తింపు పొందుతున్నారు. బాధిత కుటుంబ సభ్యులు సందా రాఘువకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జింకా పురుషోత్తం, సాయి కృష్ణ, బేల్దారి మురళి, బిల్డర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం

**-మానవత్వం చాటుకున్న ఇమ్దాద్ చారిటబుల్ ట్రస్ట్**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాధితుడికి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకుంది ఇమ్దాద్ చారిటబుల్ ట్రస్ట్. పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో నివాసముంటున్న బిలాల్ అనే వ్యక్తి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుసుకున్న ట్రస్టు ప్రతినిధులు మంగళవారం ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులతో వ్యాధికి గల కారణాలను తెలుసుకొని రూ.18 వేల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు ఎం.డి.ఎస్. అమన్ మాట్లాడుతూ, ప్రతి మనిషిలో మానవతా భావం ఉండాలన్నారు. బాధలో ఉన్నవారికి సహాయం చేయడం మనందరి కర్తవ్యంగా తెలిపారు. బిలాల్ కు ఆర్థిక సహాయం అందించేందుకు సహకరించిన ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఉమర్ ఫరూక్, రక్తదాతల నిధి అధ్యక్షులు సాదిక్, కోశాధికారి అర్ఫాత్ , సభ్యులు రిహాన్ , రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు అందరూ సహకరించాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు అందరూ సహకరించాలని వక్తలు కోరారు. మంగళవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమకుంట పంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు, అవగాహన శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి వెంకట రమణ, ఎంపీడీవో ఆనంద్ ప్రసాద్, సర్పంచ్ రత్నమ్మ మాట్లాడుతూ, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. ఎక్కడబడితే అక్కడ చెత్తాచెదారాన్ని వేయరాదన్నారు. పంచాయతీ అధికారులు ఎంపిక చేసిన స్థలంలో మాత్రమే చెత్త వేయాలన్నారు. దీనికి తోడు ఇళ్ల నుండి చెత్త సేకరణకు వచ్చే కార్మికులకు తడి, పొడి చెత్తలను వేరువేరుగా అందజేయాలన్నారు. ఇలా సేకరించిన చెత్త ద్వారా ఎరువులు తయారుచేసి అతి తక్కువ ధరతో రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇంజినీర్ హనుమే నాయక్, ఆర్ బ్ల్యూఎస్ ఇంజనీర్ వేణు, హౌసింగ్ డిఈ శ్రీనివాస్, ఏఈ నారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప, ఫీల్డ్ అసిస్టెంట్, హరిత రాయబారులు, ఆరోగ్య సిబ్బంది, మహిళా సంఘా సభ్యులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## శింగనమల నియోజకవర్గంలో తాగునీరు -సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం వైపు అడుగులు!

**-కందిగోపుల పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎం.పీ. అంబికా లక్ష్మీనారాయణ ,నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**







ప్రజాభూమి, పుట్లూరు.

శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం,కందిగోపుల పంచాయతీలోని కందిగోపుల గ్రామంలో జె.సి. నాగిరెడ్డి తాగునీటి పథకాన్ని ఎం.పీ. అంబికా లక్ష్మీనారాయణ తో కలిసి, నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పునఃప్రారంభించారు. గత వైసిపి ప్రభుత్వంలో నిలిచిపోయిన జె.సి. నాగిరెడ్డి తాగునీటి పథకానికి రూ.1.50 లక్షల వ్యయంతో ప్రారంభించారు. అనంతరం చింతకుంట గ్రామంలో డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను, రూ.5 లక్షల వ్యయంతో సి.సి. రోడ్లను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రారంభించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన జే.సీ. నాగిరెడ్డి తాగునీటి పథకాన్ని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పరిష్కారం చేయడమైనది. ఈ పథకం ద్వారా కందిగోపుల మరియు చుట్టుపక్కల గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారము అవుతుందన్నారు. అలాగే ఇచ్చిన మాట కంటే 10 రోజులు ముందుగా సుబ్బరాయసాగర్ కు సాగునీటి విడుదల చేసి, రైతుల పంటలకు సాగునీటి సమస్య లేకుండా చేయడమైనది. అలాగే వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో తుప్పుపట్టిపోయిన మిడ్ పెన్నారు యంత్రాల మరమ్మతులు కు, కాలువల ఆధునీకరణకు ప్రతిపాదనలు పెట్టిన కొద్ది నెలలకే కూటమి ప్రభుత్వం రూ.5.25 కోట్లు మంజూరు చేయడమైనది. గండికోట, పుట్లూరు లిఫ్ట్ ఇర్రిగేషన్ కు ప్రతిపాదనలు పంపినాము, త్వరలో నిధులు విడుదల అవుతాయాని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని నీటి ప్రాజెక్ట్ లకు, సాగునీటి పారుదల కు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , విద్యా,ఐ.టి. శాఖల మంత్రి శ్రీ నారా లోకేష్ , ఇర్రిగేషన్ శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు నియోజకవర్గ ప్రజలు, రైతులు తరపున ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కృతజ్ఞతలు తెలిపారు. రైతులు,ప్రజల కు సాగునీరు, తాగునీరు పట్ల ప్రత్యేక చొరవతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ పెద్దలకు, యం.పి. అంబికా లక్ష్మీ నారాయణ , ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చింతకుంట గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి మినీ గోకులం షెడ్ కు భూమి పూజ చేసారు.


## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం- హరీష్ బాబు

**లోనికోట వార్డులో ప్రజా సమస్యలపై హరీష్ బాబు ప్రత్యక్ష పరిశీలన**

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని లోనికోట ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు స్వయంగా స్పందించారు. మంగళవారం హరీష్ బాబు లోనికోట వార్డుకు వెళ్లి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. వార్డ్ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు.



కాల్వలను సకాలంలో శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు నిలిచిపోవడం, దుర్వాసన వ్యాప్తి వంటి సమస్యలను ప్రజలు వివరించారు. వెంటనే హరీష్ బాబు మున్సిపల్ అధికారులను టెలిఫోన్ ద్వారా సంప్రదించి, కాల్వల శుభ్రత పనులను తక్షణమే ప్రారంభించాలనీ, శానిటేషన్ విభాగం పర్యవేక్షణను నిత్యకృత్యంగా నిర్వహించాలనీ కోరారు. అలాగే వీధి దీపాలు పనిచేయకపోవడం పై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను గమనించి, విద్యుత్ విభాగం సిబ్బందికి దీపాల మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయాలనీ, రోడ్ల మరమ్మత్తు పనులపై వివరణాత్మక ప్రణాళిక రూపొందించాలనీ మున్సిపల్ అధికారులకు సూచించారు. పాడైన రోడ్లను తక్షణమే మరమ్మతు చేసి, అవసరమున్న చోట కొత్త రోడ్లు వేయడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని మున్సిపల్ ఇంజినీర్లకు సూచించారు. శానిటేషన్ సిబ్బంది సంఖ్యను పెంచి, చెత్త సేకరణను ప్రతి రోజూ పర్యవేక్షించాలని, ప్రజా ఆరోగ్యంపై ప్రభావం చూపే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,... ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ధర్మవరం పట్టణ అభివృద్ధికి ప్రతి చిన్న అంశాన్నీ గమనిస్తూ చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణం శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటుంది అని పేర్కొన్నారు.

## శ్రీశైలంలో దేశ ప్రధాని మోదీ పర్యటనపై మంత్రి పయ్యావుల సమీక్ష

**- 16న కర్నూల్ జిల్లా పర్యటనకు రానున్న ప్రధానమంత్రి**



ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి

ఈనెల 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం తన సహచర మంత్రివర్గ సభ్యులు అనగాని సత్యప్రసాద్, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాని మోదీ పర్యటనకు ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించి, పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

## జీఎస్టీ పేరుతో ప్రజల వద్ద దోచుకుని తగ్గించినట్లు సంబరాలు చేయడం తగునా - సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రభుత్వాలపై ఆగ్రహం





ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల పట్టణంలో స్థానిక ఎస్టియు భవనం లో రవి అధ్యక్షతన సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ నూతన ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ అనునిత్యం బద్వేల్ నియోజకవర్గం లో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శిగా పిడుగు మస్తాన్ బాధ్యతలు తీసుకున్న రోజు నుండి ప్రజా సమస్యల కోసం, పార్టీ ప్రతిష్ట కోసం, కార్యకర్తల సమస్యల కోసం ఏ వ్యక్తి నా సమస్య ఉన్నది అన్న పిలవగానే ఎన్ని పనులు ఉన్నా నియోజకవర్గంలో రాగల వ్యక్తి, సమస్యను పరిష్కరించడంలో ఓపిక ,సహనం, పార్టీ సభ్యుల పట్ల అంకిత భావం కలిగిన పిడుగు మస్తాన్ కు ఏరియా కార్యదర్శి ఎన్నిక అవడం సంతోషం, ఆనందదాయకమని వారు అన్నారు. అలాగే రాష్ట్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ నెల 16న కర్నూల్ జిల్లాలో ని ఓర్వకల్లు వద్ద జిఎస్టి సంబరాలని , అటహాసంగా కూటమి ప్రభుత్వం చేస్తుండడం సిగ్గుచేటని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్టీ పేరుతో ప్రజలను దోపిడీ చేసి మళ్లీ మీరే జిఎస్టి తగ్గించామని ప్రజలను కల్లబొల్లి మాటలు చెప్పి రకాలు బాలు పలకడం దానికి ప్రజాధనాన్ని లక్షల రూపాయలు ఖర్చు చేయడం ఎంతవరకు సభమని బిజెపి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరుగుతుంది. ఈ రాష్ట్రానికి 11 సంవత్సరాల పరిపాలనలో మీరు ప్రజలకు ఏమి వెలగబెట్టారు ఒకసారి ఆత్మహత్య చేసుకోవాలన్నారు, రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ అన్నారు, కడపకు ఉక్కు ఫ్యాక్టరీ సెయిల్ ఆధ్వర్యంలో నిర్మిస్తామని సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమలలో ప్రకటన చేసి చేసింది ఏమీ లేదన్నారు. మరోపక్క రాష్ట్రంలో కులం పేరుతో మతం పేరుతో ప్రాంతాల పేరుతో చిచ్చులు పెట్టడం, ఎలక్షన్ సమీపించు సమయంలో ఏదో ఒక ఇష్యూ ప్రజల పైన రుద్ది ఆ సమస్యతో అందలం ఎక్కడ మా పరిపాలన గొప్పది మా పార్టీ గొప్పదని చెప్పుకోవడం తప్ప రాష్ట్ర ప్రజలకు మీరు మేలు చేసింది గాని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది గాని, నిరుద్యోగ సమస్య తీర్చింది గాని, మహిళలకు ఉపాధి కల్పించింది గాని, రైతులకు పురుగుల మందులు, రేట్లు తగ్గించడంలో గాని ఏమి వలగబెట్టింది లేదని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా ఈనెల 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఈ రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా ఏం ప్యాకేజిస్తారా, ఉక్కు ఫ్యాక్టరీ పరిశ్రమ ఏర్పాటు చేస్తారా, స్వస్థత ఇవ్వాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బాలు, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు , మస్తాన్, సహాయ కార్యదర్శి పివి రమణ, ఇమ్మానియేలు,, రవికుమార్, వెంకటరమణ, కేశవ, సఫా, పిరయ్య, జాకో బ్, మహబూబ్ బాషా, షాహిదా, వెంకటేశ్వర్లు, రఫీ, మండల పార్టీ సభ్యులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్తీ మద్యంపై రాష్ట్రంలోని సిబిఐ విచారణ చేపట్టాలి

## - మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కల్తీ మద్యంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సిబిఐ చేత విచారణ చేపట్టాలి. అని మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు.అన్నమయ్య జిల్లా మొలకలచెరువు దగ్గర కల్తీ మద్యం ఫ్యాక్టరీ తో పాటు కోట్ల విలువ చేసే కల్తీ మద్యం దొరకడం అక్కడ పనిచేస్తున్న బీహార్ కూలీలు పట్టుబడడం టిడిపి ఇంచార్జ్ జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అద్దేపల్లి జనార్దన్ రావుకు టిడిపి పెద్దల లింకులు ఉన్నట్లు బహిర్గతం కావడంతో తమ పేర్లు ఎక్కడ బయటికి వస్తాయి అని ముఖ్య నేతలు హడలి పోతున్నారు .జనార్దన్ రావు టిడిపి పెద్దల డైరెక్షన్లో లొంగిపోయేలా డ్రామాకు తెరదీశారు.ఆఫ్రికా నుంచి వస్తున్నప్పుడు జనార్దన్ రావు ఫోన్ పోయిందని తెలపడం . ఇవన్నీ చూస్తుంటే పలు అనుమానాలు దారి తీస్తున్నది దీనివల్ల పెద్ద నాయకుల బండారం బయటపడుతుంద ని. ఫోన్ కనిపించకుండా చేశారు. అందువల్ల ఇప్పుడు ప్రజలందరికీ అనుమానాలు కలుగుతున్నాయి. చంద్రబాబు నెల్లూరులో మాట్లాడుతూ నకిలీ మద్యంతయారు చేసిన విక్రయించిన వారికి అదే చివరి రోజు అని చెప్పడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించిన ట్లుగా ఉన్నదని. రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం. ఏలూరు లో పట్టుబడ్డ కల్తీ మద్యం రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా చేసినట్లుగా అర్థమవుతున్నది. స్పిరిట్ తయారుచేసిన కల్తీ మద్య వల్ల ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ ప్రభుత్వంలోని పెద్దల బండారు బయటపడుతుందని. ఇప్పుడు జనార్దన్ రావు తో వైసిపి నాయకుడు జోగి రమేష్ చెప్పడం చూస్తుంటే. ఈ ప్రభుత్వం పై వచ్చిన చెడ్డ పేరును ఇతరులపై వేసేదానికి కుట్ర చేస్తున్నారని అర్థమవుతున్నది కావున ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కచ్చితంగా సిబిఐతో విచారణ చేపట్టాలని . సిట్ వల్ల ముఖ్యమైన నేతలు బయటపడతార నీ అమాయకులైన వారిపై కేసును పక్కదోవ పట్టించేదానికి చేస్తున్న కుట్రని. స్పష్టంగా అర్థమవుతుందనేది తెలుస్తుంది. అని నాగార్జున రెడ్డి అన్నారు.

# రాష్ట్రంలో ఏరులై పారుతున్న నారా వారి నకిలీ మద్యం

- హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం
- ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం
- ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతుందని, నారా వారి నకిలీ మద్యంతో రాష్ట్ర ప్రజలు నాశనమవుతున్నారని, కూటమి ప్రభుత్వంలో రైతన్న కుదేల వుతున్నారని, నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టడంలో విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బా ర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతుంది అన్నారు. రాష్ట్రంలో అన్నదాత ఆర్తనాదాలు ఎక్కువయ్యాయని, కూటమి ప్రభు త్వం రైతన్నను పట్టించుకోవడంలేదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించ లేదని ఆయన అన్నారు. ఎర్రగడ్డలు,చీని, టమోటా రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రావడంలేదని గగ్గోలు పెడుతున్న ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయని, నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 16నెలలు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. అంతకు ముందుగా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదా నంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్య లను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

# బాలికల హక్కుల పట్ల అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి, పులివెందుల

అంతర్జాతీయ బాలికా దినోత్సవం వారోత్సవాలను పురస్కరించుకొని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారిని ఆర్. ప్రసన్న లత మంగళవారం పులివెందుల పట్టణంలోని నగరి గుట్ట ఆరోగ్య కేంద్రం పరిధిలోని బ్రాహ్మణ పల్లి హైస్కూల్, ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ బాలిక లు శారీరకంగానూ,మానసికంగానూ, సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాలలనూ ముందంజలో ఉండాలని తెలిపారు. లింగ వివక్షత చూపరాదని సేవ్ గర్ల్ ఛైల్డ్ భావనతో ప్రతి ఒక్కరూ వ్యవహరిం చాలని ఆమె తెలిపారు. బాలికల , బాలుర నిష్పత్తి సమానంగా ఉండేలా చూడాలని తెలియజేశారు. బాలికలకు తమ హక్కులపట్ల అవగాహన కల్పించ డానికి లింగ వివక్షత రూపుమాపడానికి, మహిళా సాధికారత కోసం పోరాటం అనేది బాలికాదినోత్స వం యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ ఏడాది నేనే అమ్మాయిని, నేనే నడిపించే మార్పుని, ఆడపి ల్లలను పుట్టనిద్దాం, బతకనిద్దాం, ఎదగనిద్దాం , చదవనిద్దాం, గౌరవిద్దాం అని తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద పిల్లలకు అవగాహన కల్పిం చారు . బాలికలలో పోషకాహార లోపం, మానసిక ఆరోగ్యం (ఒత్తిడి, గృహ హింస, పనిభారం), లైంగిక ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు అవగాహన కలిగివుండాలని తెలిపారు. స్త్రీలకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని, బాల్య వివాహాలను అరికట్టాలని, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కల్పిం చాలని తద్వారా కుటుంబ, సమాజ, దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ బాలికల ఆరోగ్యాన్ని సంరక్షించే బాధ్యతను కలిగిఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు మార్తమ్మ, విజయభారతి, ఏఎన్ఎంలు సౌభాగ్య, ప్రశాంతమ్మ, చంద్రకళ, ఆశా వర్కర్లు మహాలక్ష్మి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## వధూ,వరులను ఆశీర్వదించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని కదిరోడ్డు సమీపంలో ఉన్న విజయ గార్డెన్ లో గత నెలలో కౌన్సిలర్ కోడి రమణ, సతీమణి రాధాల కుమారుడు సోకే వంశీ, తలుపుల శశికళల వివాహ వేడుకలకు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి హాజరు కాలేకపోయినందున మంగళవారం కోడి రమణ నివాసానికి వెళ్లి నూతన వధూవరులను సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలోకుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



ప్రజాభూమి,పులివెందుల

పులివెందులకాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు బోనాల ఖాదర్ వల్లి నేతృత్వం లో ఓటర్ల జాబితాలోని అవకతవకలను నిరసిస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రచారం మంగళవా రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు పులివెందుల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బోనాల ఖాదర్ వల్లి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ఎన్డీఏ కూటమిపై విమర్శలు చేస్తూ, ప్రజల ఓట్లను దోచి మూడోసారి అధికారంలోకి వచ్చినట్టు కాంగ్రెస్ పార్టీ ఆవేదన వ్యక్తం చేస్తుందన్నారు. ఓటర్ల జాబితాల్లో లేని ఓట్లను ఉన్నట్లుగా చూపించడం, నిజమైన ఓట్లను తొలగించడం వల్ల ప్రజాస్వామ్యం అవమా నించబడిందని, ఆయన అన్నారు. నిజమైన ఓటర్లు తమ హక్కులను వినియోగించలేకపోతు న్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్,మహిళా నాయకులు విజయ, నాయకులు చంద్రబాబు,ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డిని పరామర్శించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఆయన సోదరుడు గంగిరెడ్డి ఇటీవల వేముల మండలం గొందిపల్లె గ్రామ సమీపంలో కారు ప్రమాదంలో గాయపడిన విషయం విధితమే.ఈ విష యం తెలుసుకున్న ఎంపీ అవినాష్ రెడ్డి మంగళ వారం ఆయన నివాసానికి వెళ్లి గంగాధర్ రెడ్డిని , గంగిరెడ్డిని పరామర్శించి ప్రమాదానికి గల కారణా లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధైర్యడవద్దని అండగా మేమున్నామని ఎంపీ అవినాష్ రెడ్డి వారికి భరోసా ఇచ్చారు. దేవుని దయవల్ల ఎలాంటి ప్రమాదం జరగలేదని , బాగా విశ్రాంతి తీసుకొని తొందరగా కోలుకోవాలని ఆయన అన్నారు.

## రైతుల వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలి

### -రైతుల తరఫున ఎంపీకి వినతిపత్రం అందించిన ఆర్సిడిఎస్ ప్రతినిధులు



ప్రజాభూమి,పులివెందుల

రైతుల వ్యవసాయ పనులను ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేయాలని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెం ట్ సొసైటీ (ఆర్ సి డి ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్వోత్తమ్ రెడ్డి ప్రతినిధులు కలిసి మంగళవారం రైతుల తరపున వినతిపత్రం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక, రైతులు కూలీలకు వేతనాలు చెల్లించ డంలో ఇబ్బంది పడుతున్నారన్నారు.ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకాన్ని రైతుల వ్యవసాయ పనులకు నేరుగా అనుసంధానం చేయడంవల్ల రైతులకు కూలీల పెట్టుబడి భారం గణనీయంగా తగ్గి రైతులకు ఆర్థికంగా కొంత ఊరట పొందుతా రన్నారు. దీనివల్ల రైతులకు మాత్రమే కాకుండా గ్రామీణ కూలీలకు కూడా మేలు జరుగుతుందన్నా రు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి డి ఎస్ రాష్ట్ర కార్యదర్శి రఘురామిరెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎద్దుల అర్జున్ రెడ్డి, వైఎస్ఆర్సిపి వేముల మండల అధ్యక్షులు నాగెళ్ల సాంబశివరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చి పర్యటించాలి

### లేదంటే గో బ్యాక్ మోడీ బిబి కాంగ్రెస్ రాష్ట్ర పిసిసి సభ్యులు అన్వర్



ప్రజాభూమి పోరుమామిళ్ళ :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని వెంకన్న సాక్షిగా హామీ ఇచ్చి మాట మరియు మిత్రులను మార్చి మార్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను ఏ మారుస్తున్నా ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించే హక్కు కోల్పోయారని ప్రధాని వెంకన్న సాక్షిగా ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి రాష్ట్రంలో పర్యటించాలని లేదంటే వెనక్కి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ సభ్యులు అన్వర్ అన్నారు. గత 11 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేస్తూ హామీలన్నీ గాలికి వదిలేసి రాష్ట్ర ప్రజలను తమ వైపుకు తిప్పుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న కొన్ని రాజకీయ పార్టీలను తమ గుప్పెట్లోకి తీసుకొని బొమ్మలాట ఆడిస్తున్న మోడీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.2014 లో టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత తట్ట మట్టి తీసుకువచ్చి మరలా ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత ఇంకో తట్ట మట్టి తెచ్చి రాష్ట్ర ప్రజలను ఏ మారుస్తూన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా జీఎస్టీ ల పేరుతో లక్షల కోట్ల రూపాయలు సామాన్యులపై భారం మోపి నేడు బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జీఎస్టీ తగ్గించామని చెప్పడం సిగ్గుచేటని ఆయన దుయ్యబట్టారు. గత ఎనిమిదేళ్లుగా జీఎస్టీ పైన తీసుకున్న రుసుం ఏ దోస్తుకు వెళ్ళిందో దేశ ప్రజలకు చెప్పాలని ఆయన అన్నారు. ప్రత్యేక హోదా హామీ నెరవేరిస్తేనే ఇక్కడ పర్యటించే అర్హత ఉందని లేదంటే వెనక్కి వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు.

## జీఎస్టీ ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరువ చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యం



ప్రజాభూమి, పులివెందుల

జీఎస్టీ ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరువ చేయ డం కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఆర్డీవో చిన్నయ్య,జెడ్పిటిసి సభ్యురాలు మారెడ్డి లతారెడ్డి లు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో చిన్నయ్య జెడ్పిటిసి లతారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషకరం అన్నారు.ఇది ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపే ఒక గొప్ప సంకల్పం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా సామాన్యుడికి లబ్ధి చేకూర్చేలా, పన్నుల వ్యవస్థను సరళీకృతం చేసి, నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతూ, ఈ జీఎస్టీ సంస్కరణలకు మార్గద ర్శనం చేశారన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి దార్శనికతను రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేస్తూ, ఈ సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ ప్రయోజనాలు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి చేరేలా చారిత్రాత్మక కార్యక్రమాన్ని చేపట్టారని వారు తెలిపారు.కూటమి ప్రభుత్వం కృషి వల్లే, నేడు నిత్యావసరాలు, గృహోపకరణాలపై పన్నులు తగ్గి, మనందరికీ పెద్ద మొత్తంలో డబ్బు ఆదా అవుతోం దన్నారు. జీఎస్టీ ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరువ చేసేందుకు, యువతకు, వ్యాపారస్తులకు దీనిపై అవగాహన కల్పించేందుకు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన చొరవతో, ఈ సంస్కరణల ఫలాలు ప్రతి ఒక్కరూ అనుభవించే అవకాశం దక్కుతుందన్నార. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాముడు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలు మీద జిల్లా అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే విజయశ్రీ




ప్రజాభూమి|ప్రతినిధి - నాయుడుపేటరూరల్
సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి చట్టం శాంతిభద్రతల పరిస్థితులు, ప్రజా భద్రతా చర్యలు మరియు ప్రజా సంక్షేమ అంశాలపై చర్చించారు. పోలీస్ విభాగం చేపడుతున్న ప్రజా సేవలను అభినందిస్తూ, ప్రజల భద్రత కోసం మరింత సమర్థవంతమైన చర్యలు కొనసాగించాలని కోరారు. తరువాత జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే , సూళ్లూరుపేట నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పురోగతి, ప్రజా సమస్య పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు. కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చిన అంశాలు దొరవారిసత్రం మండలంలోని బుడమడుగు గ్రామ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. నాయుడుపేట పట్టణం ఈద్గా స్థలం ముస్లిం సమాజం వినతి మేరకు ఈద్గా స్థలానికి భూమి కేటాయింపును త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అంతేకాకుండా నాయుడుపేట మున్సిపాలిటీ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి అవసరమైన భూమిని సాప్ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కు బదిలీ చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం కార్యకలాపాల కోసం తగిన స్థలాన్ని కేటాయించే అంశంపై కూడా చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గం రైతులకు యూరియా సరఫరా సమయానికి సరిపడ మోతాదులో అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు. ఇలా పలు విషయాలపై ఎమ్మెల్యే నియోజకవర్గం ప్రజల అభ్యున్నతి కోసం అన్ని శాఖల సమన్వయంతో చర్యలు కొనసాగించాలని కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో ఆమె వెంట ఎమ్మెల్యే భర్త తెలుగుదేశం నాయకుడు పార్థసారథి, నాయుడుపేట మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ 786 రఫీలు పాల్గొన్నారు.

# ఓట్ చోర్ గద్దిచోడ్ పై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ

## -తలపా దామోదర్ రెడ్డి



ప్రజాభూమి|ప్రతినిధి శ్రీకాళహస్తిటౌన్
పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి పిలుపు మేరకు డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆదేశాల మేరకు ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమంపై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమం శ్రీకాళహస్తి మండలం వాంపల్లి గ్రామం నందు శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రధాన భూమిక పోషిస్తుంది అని ఇంతటి స్వాతంత్ర్య ప్రతిపత్తి కలిగినటువంటి సంస్థలే ఓట్ల అవకతవకులకు పాల్పడుతుంటే భారతదేశంలో ప్రజాస్వామ్యం అభాసు పాలవుతుంది అని రాబోవు రోజుల్లో ఇటువంటి అవకతవకలు జరగకుండా ప్రజల్లో చైతన్యం నింపడం కొరకు కాంగ్రెస్ పార్టీ మరింత తీవ్ర స్థాయిలో ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమంను ప్రజల్లోకి తీసుకువెళుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్,చరణ్ పాల్గొన్నారు.

# ఎస్టీలకు రుణాలు చెక్కులు పంపిణీచేసిన చైర్మన్ సావిత్రి..!



ప్రజాభూమి|ప్రతినిధి, చంద్రగిరి:
నియోజకవర్గ పరిధిలోని పాకాల మండలం,పాకాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంక్ ద్వారా ఎస్టీలకు



సింగల్ విండో చైర్మన్ కృష్ణమనేని సావిత్రి ఆధ్వర్యంలో సీఈవో బుల్లినేని మురళి మరియు డైరెక్టర్లు,డిసిసి బ్యాంక్ మేనేజర్ బి. చక్రవర్తి సమక్షంలోరుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ సావిత్రి మాట్లాడుతూఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోఅన్ని కులాల వారికి చెందిన ప్రజలకురుణాలుసహకారం అందిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా కావలి వారి పల్లికి చెందిన నక్కల వెంకటాద్రి కి లక్ష రూపాయలు, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మూడు లక్షలు రూపాయలు,చిన్న గోర్పాడు కు చెందిన ఎన్. సుధీర్ కు 90 వేలు రూపాయలురుణ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ సూపర్వైజర్ దొరసామి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన మహిళ, శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది

## -ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ పి.ఆర్. ప్రదీప..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి :
ఆరోగ్యవంతమైన మహిళ, శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది అన్న సందేశంతో, అన్ని అంగన్వాడీ కేంద్రాలలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసోత్సవ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఇందులో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చంద్రగిరి సీడీపీఓ పి.ఆర్. ప్రదీప ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ స్థాయిలో పోషణ మాసోత్సవం చంద్రగిరి లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీడీపీఓ పి.ఆర్. ప్రదీప మాట్లాడుతూ తల్లిదండ్రులకు పిల్లల ఆరోగ్యం, పోషణ మరియు అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా స్థూలకాయం నివారణ, బాల్యదశ సంరక్షణ మరియు విద్య,శిశు మరియు చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు,పిల్లల సంరక్షణలో పురుషుల భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చించడం జరిగింది. తల్లిదండ్రులు తమ పిల్లల ఆహారపు అలవాట్లు, రోజువారీ దినచర్య, శారీరక శ్రమ, నిద్ర వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మరియు పిల్లలకు మంచి ఆహారపు అలవాట్లు అలవర్చాలి, జంక్ ఫుడ్ కి దూరంగా ఉంచాలి, ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకునే అలవాటు చేయాలి, అతిగా తినిపివ్వకూడదు. తినేటప్పుడు మొబైల్ ఫోన్లు, టీవీ వంటి దృష్టి మరల్చే అంశాల నుండి దూరంగా ఉంచి, శారీరక శ్రమను ప్రోత్సహించాలని చెప్పడం జరిగింది. తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, గర్భవతి మరియు బాలింతలు అందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లలిత కుమారి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహా పూర్ణాహుతితో ముగిసిన చంద్రగిరి శ్రీ కోదండరామస్వామి వారి పవిత్రోత్సవాలు...!



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:
చంద్రగిరి శ్రీ కోదండరామస్వామి వారి ఆలయ పవిత్రోత్సవాలు మంగళవారం ఉదయం మహాపూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా స్వామివారిని ఉదయం సుప్రభాతంతో మేల్కొలిపి, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 6 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు చతుష్టార్చన, మహాపూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, పవిత్ర వితరణతో పవిత్రోత్సవాలు ముగిశాయి. సాయంత్రం 5 గంటలకు శ్రీ కోదండరామ స్వామి, శ్రీ సీతాదేవి, శ్రీ లక్ష్మణ స్వామి వార్లతో వీధి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, సూపరింటెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ ముని హరిబాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# 17 నుండి 19వ తేదీ వరకు శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్ర గిరి:
శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అక్టోబరు 17 నుండి 19వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి.

**పవిత్రోత్సవముల విశిష్టత :**
పరమాత్మను శాస్త్రోక్తముగా అర్చించుట బ్రహ్మాది దేవతలకు కూడా సాధ్యం కాని పని, అజ్ఞానులమైన, అశక్తులమైన, అల్పజ్ఞులమైన మనచే చేయబడు అర్చన మంత్రహీనం, ద్రవ్యహీనం, భక్తిహీనం, శ్రద్ధాహీనం, క్రియాహీనం అవుతుంది. ఆగమోక్తంగా జరుపు నిత్య - వార - మాస - పక్ష - నక్షత్ర - సంవత్సరము లందు జరుగు అర్చన, స్నపన, ఉత్సవ, విశేష పూజాదులలో తెలిసీ తెలియని దోషాలు సంభవిస్తే అది సంపూర్ణ ఫలితం ఇవ్వదు. శ్రీమన్నారాయణునకు చేయు అర్చనా దోషములతో పాటు, అన్ని దోషములు నివారించ పవేయునది, సర్వాభీష్టములను అందించునది, మన ఆత్మ యజ్ఞ ఫలమును ప్రసాదించునది, మన శరీరం ఇంద్రియములు వాక్కు, కర్మలను పవిత్రములుగా చేయునది పవిత్రోత్సవము.

**అక్టోబర్ 16న అంకురార్పణ :**
శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారికి ఈ పవిత్రోత్సవ సేవ అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా అక్టోబరు 16న తేదీన ఉదయం 9 గంటలకు ఆచార్య ఋత్విక్వరణం, సాయంత్రం 6 గంటలకు పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణంతో ఈ ఉత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభం కానున్నాయి. పవిత్రోత్సవాల్లో మొదటిరోజైన అక్టోబరు 17వ తేదీన ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, సాయంత్రం 6.30 గంటలకు పవిత్రప్రతిష్ఠ నిర్వహించనున్నారు. రెండో రోజు అక్టోబరు 18వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు పవిత్ర సమర్పణ చేస్తారు. చివరిరోజు అక్టోబరు 19వ తేదీ రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి తదితర వైదిక కార్యక్రమాలతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. పవిత్రోత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్ల వీధి ఉత్సవం నిర్వహించనున్నారు. భక్తులు రూ. 516 చెల్లించి ( ఇద్దరు భక్తులు - ఒక రోజుకు) సంపూర్ణ అర్చనా ఫలమును అందించు ఈ పవిత్రోత్సవ సేవ యొక్క వైదిక కార్యక్రమాలలో పాల్గొనవచ్చు. సేవలో పాల్గొన్న వారికి ఒక పవిత్రమాల తోపాటు ఒక ఉత్తరీయం, రవిక మరియు అన్నప్రసాదం బహుకరించబడును. శ్రీవారి వార్షిక పవిత్రోత్సవాలు సందర్భంగా అక్టోబర్ 16న తిరుప్పావడ సేవను, అక్టోబర్ 17 నుండి 19 వరకు నిత్య కళ్యాణోత్సవం సేవలను రద్దు చేశారు.

# కోటకాడపల్లి పరిసరప్రాంతాల్లో ఏనుగుల సంచారం

- రైతుల కు సంబంధించిన మామిడిచెట్లు ధ్వంసం
- నష్టపరిహారాన్ని అంచనావేసి నివేదిక పంపిన రెవెన్యూ అధికారులు



ప్రజాభూమి|ప్రతినిధి - యర్రావారిపాలెం
తిరుపతిజిల్లా యర్రావారిపాలెం మండలం కోటకాడపల్లి పంచాయతీ కోటకాడపల్లె అటవీ సరిహద్దు గ్రామం కావడంతో అడవి జంతువుల సంచారం ఉంటుంది. అలా అటవి జంతువుల సంచరించి పంటలను ధ్వంసం చేస్తున్నాయి. అటవి జంతువులలో ఏనుగులు సంచరించి పలువురు రైతులకు సంబంధించిన మామిడి చెట్లను ధ్వంసం చేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. అధికారుల సమాచారంతో రెవెన్యూ అధికారులు నష్టంజరిగిన పొలాలను సందర్శించి పంటనష్టపరిహారాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికపంపినట్లు తెలిపారు. సుమారు 150 మామిడి చెట్లను ధ్వంసం చేసినట్లు తెలిపారు. వి ఆర్ ఓ రవినాయక్, సర్వేయర్ షణ్ముఖప్రియ, హార్టికల్చర్ అసిస్టెంట్ స్వప్న పాల్గొన్నారు.

# పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలు



ప్రజాభూమి|ప్రతినిధి - తిరుచానూరు
తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 17 నుండి 25వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఇందుకోసం నవంబర్ 16న అంకురార్పణ నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో నవంబర్ 11న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు, రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు అమ్మవారి వాహనసేవలు నిర్వహించబడతాయి. బ్రహ్మోత్సవాల వాహనసేవల వివరాలు ఈ విధంగా ఉన్నాయి: నవంబర్ 17న ధ్వజారోహణం (ధనుర్ లగ్నం)తో పాటు చిన్నశేషవాహనం, 18న పెద్దశేషవాహనం, హంసవాహనం, 19న ముత్యపుపందిరి వాహనం, సింహవాహనం, 20న కల్పవృక్ష వాహనం, హనుమంతవాహనం, 21న పల్లకీ ఉత్సవం, గజవాహనం, 22న సర్వభూపాల వాహనం, స్వర్ణరథం , గరుడవాహనం, 23న సూర్యప్రభ వాహనం ,చంద్రప్రభ వాహనం, 24న రథోత్సవం, అశ్వవాహనం, చివరిగా నవంబర్ 25న పంచమీతీర్థం, ధ్వజావరోహణం జరుగనున్నాయి.

# కాంట్రాక్ట్ పనులతో లాభాలు గడిస్తున్న కాంట్రాక్టర్లు.. నాణ్యత శూన్యం

**-గుంతల మయంలో కోట, క్రాస్ రోడ్ ఆర్.అండ్.బి తారు రోడ్లు**
**-నాణ్యత నామమాత్రం.. నాసిరకంగా తారు రోడ్ల నిర్మాణం**
**-తారు రోడ్డు వేసిన నెలల వ్యవధిలోనే గుంతల మయంగా మారుతున్న ఆర్.అండ్.బి తారు రోడ్డు**



ప్రజాభూమి ప్రతినిధి - కోట
తిరుపతి జిల్లా కోట మండలం కోట టీ.వీ.ఎస్ షోరూం వద్ద నుండి కోట క్రాస్ రోడ్ వరకు ఇటీవల కొన్ని నెలల క్రితం నిర్మించిన నూతన తారు రోడ్డు మూన్నాళ్ల ముచ్చటగా మారింది. తారు రోడ్డు వేసి కనీసం



ఐదు నెలలు గడవక ముందే ఆర్ అండ్ బి తారు రోడ్డు గుంతల మయంగా మారుతుంది. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత లేకపోవడం కాంట్రాక్టర్ల లాభాల కోసం రోడ్డు నాణ్యతను తగ్గించి కాంట్రాక్టర్లు లక్షల రూపాయల ఆదాయం గడిస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత లేకపోవడంతో నూతనంగా వేసిన తారు రోడ్డు పై అక్కడక్కడ గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారుతున్నాయి. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతను సరి చూడకుండా కోట ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో కళ్ళు మూసుకుని ఉన్నారా అని ప్రజాధనం, ప్రభుత్వ నిధులను

# ఎఫ్ఏ-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ2 ముని సుబ్రహ్మణ్యం



ప్రజాభూమి|ప్రతినిధి - బుచ్చినాయుడుకండ్రిగ
తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో (ఫార్మేటివ్ అసెస్మెంట్-2) పరీక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో ఎంఈఓ2 ముని సుబ్రహ్మణ్యం పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ముందుగా వేణుగోపాలపురం పంచాయతీలోని మొక్కలు చేను పాఠశాలలో కల్లెవెల్లు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం ఉందో లేదో తెలుసుకుని క్రమంలో పరీక్షా హాళ్లను పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పట్ల టీచర్లు తీసుకుంటున్న జాగ్రత్తలను విద్యార్థుల హాజరు, సమయపాలన, ప్రశాంత వాతావరణం వంటి అంశాలపై వారు దృష్టి సారించారు. పరీక్ష పత్రాల పంపిణీ, రాసే సమయంలో విద్యార్థులకు ఇచ్చిన సౌకర్యాలు, మంచినీటి లభ్యత, విద్యుత్ సరఫరా వంటి విషయాలను సమీక్షించారు. అనంతరం నెలవాయి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ నిర్వహించారు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని పిల్లలతో ఆరా తీశారు వంటశాల పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచాలని ఆయాలకు సూచించారు.

# ఆక్రమణలో ఉన్న మా గ్రామ భూములు విడిపించండి - బాలాజి నగర్ గ్రామస్తులు ఆవేదన తహసీల్దార్ కి వినతి



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
వాకాడు మండలం నిడిగుర్తి పంచాయతీ రెడ్డిపాళెం బిట్-1, బాలాజీ నగర్ కు చెందిన గ్రామస్తులు మొత్తం మంగళవారం నాడు ఎమ్మార్వో సయ్యద్ ఇక్బాల్ ను కలిసి తమ సమస్యను అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. మేమంతా దళిత కుటుంబాలకు చెందిన వారిమని మా గ్రామంలో సర్వేనెంబర్ 737 పోగురుతిప్ప నందు ఉంటున్న ప్రభుత్వ భూముల వందల ఎకరాలు ఆక్రమించుకొని వరి పంట వేసుకొని సాగు చేసుకుంటున్నారని చెప్పారు. గ్రామస్తులు చెప్పిన వివరాల ప్రకారం వేరే గ్రామానికి చెందిన కొంతమంది ఆక్రమించుకొని మాకు చెందవలసిన భూములను సాగులో ఉన్నారంటూ చెబుతున్నారు. దళితుల జీవన ఉపాధి కోసం,పొట్టకూటి కోసం సాగు చేస్తున్నప్పుడు వీఆర్వోట, తలారులు తక్షణమే అధికార నోటీసులతో ఆపివేసిన సందర్భంలో కొన్ని సామాజిక వర్గాలు భూమిని ఆక్రమించుకుని సంవత్సరాల తరబడి సాగు చేస్తుంటే ప్రభుత్వ అధికారులకి కనిపించడం లేదా అని తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మార్వో అర్జీని తీసుకుని త్వరలోనే తమ సిబ్బంది ద్వారా పర్యవేక్షణ చేపించి, ఆక్రమించుకున్న భూమిని తక్షణమే సాగులో లేకుండా చేసి గ్రామస్తులకు ప్రభుత్వ భూపంపిణీ ప్రణాళికలో పేదవారికి న్యాయం చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 

బుధవారం 15, అక్టోబర్ 2025

# శ్రీసిటీని సందర్శించిన బెల్జియం కాన్సుల్ జనరల్ -పారిశ్రామిక వసతుల పట్ల ప్రశంస

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

ఈ ప్రాంతంలో బెల్జియన్ పారిశ్రామిక ప్రయోజనాల చర్చల నిమిత్తంహాముంబైలోని బెల్జియం కాన్సుల్ జనరల్ ఫ్రాంక్ గీర్కెన్స్ మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ఇక్కడ పెట్టుబడి అవకాశాలు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, వ్యాపార అనుకూల వాతావరణం గురించి వివరించారు. పర్యటనలో భాగంగా ఆయన శ్రీసిటీ పరిసరాలను సందర్శించారు. శ్రీసిటీ వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కాన్సుల్ జనరల్, విదేశీ పెట్టుబడిదారులకు ఇది అత్యంత అనువైన ప్రదేశం అని వ్యాఖ్యానించారు.






వెర్మీరిన్ సంస్థ అధునాతన వీల్‌చైర్ల తయారు చేయడం ద్వారా బెల్జియం పరిశ్రమలకు శ్రీసిటీలో పునాది వేసిందని ప్రశంసించారు. వెర్మీరిన్ సంస్థకు శ్రీసిటీ మద్దతును అభినందిస్తూ, మరిన్ని బెల్జియన్ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయి పునరావాస పరికరాల తయారీ సంస్థ వెర్మీరిన్ పరిశ్రమ శ్రీసిటీలో ఏర్పాటు కావడం ఆనందంగా ఉందన్నడాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, గ్లోబల్ భాగస్వామ్యాలను ప్రోత్సహించాలనే శ్రీసిటీ నిబద్ధతను కాన్సుల్ జనరల్ సందర్శన ప్రతిబింబిస్తుందని తెలిపారు. అనంతరం వెర్మీరెన్ కంపెనీని ఫ్రాంక్ గీర్కెన్స్ సందర్శించి, అక్కడ ఉత్పత్తులు, ఇతర పారిశ్రామిక కార్యకలాపాలను పరిశీలించారు. ఆయనతో పాటు బెల్జియంలోని ఫ్లాండర్స్ రీజియన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమీషనర్ జయంత్ నడిగర్, వెర్మీరెన్ మేనేజింగ్ డైరెక్టర్ (శ్రీసిటీ ప్లాంట్) సయ్యద్ రియాజ్ ఖాద్రీ పాల్గొన్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలు, కొత్త పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తూ భవిష్యత్తు దిశగా శ్రీసిటీ మరింత ముందడుగు వేస్తోందని చెప్పడానికి ఈ పర్యటన అద్దం పడుతోంది.

# ఆరోగ్య కరమైన పిల్లల ద్వారానే ఆరోగ్య కరమైన దేశం నిర్మితం అవుతుంది

- ఆరోగ్య కరమైన పిల్లల కోసం ప్రతి తల్లి పౌష్టికరమైన ఆహారం అందించాలి
- సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషకాహార అవగాహనా కార్యక్రమాలు
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్






ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

ఆరోగ్య కరమైన పిల్లల ద్వారానే ఆరోగ్య కరమైన దేశం నిర్మితం అవుతుందని, ఆరోగ్య కరమైన పిల్లల కోసం ప్రతి తల్లి పౌష్టికరమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం మద్యాహ్నం స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ పోషకాహార మాసోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పి.డి. ఐ.సి.డి.ఎస్. వసంత బాయితో కలసి పిల్లల తల్లులకు ఆరోగ్య పోషకాల పై జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి 2018 లో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా వివిధ రకాల పోషకాహారం అందించే కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ సెంటర్ ల ద్వారా అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఒక థీమ్ను ఎంచుకుని అన్ని లైన్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో అవగాహన మాసాన్ని నిర్వహిస్తున్నారని, ఈ సంవత్సరం పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషకాహార అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వం 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లలకు , యుక్త వయసు అడ పిల్లలకు , గర్భిణీలు, బాలింతలకు, బాలమృతం, బాలామృతం ప్లస్ లాంటి కార్యక్రమాల అమలు చేయడం జరుగుతోందని తద్వారా వీరిలో హిమోగ్లోబిన్ శాతం పెంచే విధంగా మరియు అనీమియాను తగ్గించే విధంగా మరియు ఇతర మైక్రో న్యూట్రియంట్స్, ఇతర విటమిన్లను ఉన్న ఆహారం అందించి తద్వారా బలవర్థక ఆహారం అందిస్తున్నామని తెలిపారు. ప్రోటీన్ డెఫిషియన్సీ వల్ల చిన్న పిల్లలలో మెరాస్మస్, క్వాషియార్కర్, థైరాయిడ్ వంటి వ్యాధులు వస్తున్నాయని , అలాగే కొందరు తల్లిదండ్రులు పిల్లలకు అధికంగా న్యూట్రీషియన్ వల్ల ఇవ్వడం ఊబకాయం, డయాబెటీస్ వంటివి పిల్లలలో కనిపిస్తున్నాయని అన్నారు. పోషకాహార మరియు అధికంగా పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రభావాలపై తల్లిదండ్రులకు అవగహన కల్పించాలన్నారు. అలాగే ప్యాకింగ్ ఫుడ్స్, మరియు అల్ట్రా ప్రాసేసేడ్ ఆహారాలకు పిల్లలు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీలు తమ ఫీల్డ్ విసిట్ నందు కుటుంబం లోని అందరిని ఒక యూనిట్ గా పరిగణలోకి తీసుకోవాలని ,మారు మూల ప్రాంతాల్లో ఉన్న పిల్లలకు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం , బాలసంజీవిని ద్వారా అందించే పోషకాహారం అందరూ తీసుకునేలా వారికి పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. ఎటువంటి పోషకాహారం తీసుకుంటే ఆరోగ్య లాభాలు కలుగుతాయనే విషయాలను ప్రజలకు అవగాహన కల్పించాలని తద్వారా ప్రజల్లో చైతన్యం పెరిగి వారికి మంచి దృడమైన ఆరోగ్య లాభాలు చేకూర్చిన వారవుతామని ఈ సందర్భంగా అన్నారు. సమతుల్య ఆహారం మరియు వ్యాయామం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిలో మార్పులు చేయడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం అందరికి బలమైన ఆహారం అందించగలితే వీరే రేపటి సమాజానికి మూల స్తంభాలుగా మారుతారని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను తమ వంతు బాధ్యతగా అందిస్తున్న ఐ సి డి ఎస్, హెల్త్, ఎడుకేషన్ శాఖలకు అభినందనలు తెలిపారు. ఐ సి డి. ఎస్ పి. డి వసంత బాయి మాట్లాడుతూ పోషణ మాసోత్సవం ద్వారా పిల్లల ఎదుగుదలకు వారి తల్లులకు ఐ సి డి ఎస్ శాఖ ద్వారా అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని టాటా ట్రస్ట్, విజయ వాహినీ ట్రస్ట్, హెల్త్, ఎడ్యుకేషన్, స్కిల్ డెవలప్మెంట్ వారి సమన్వయంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బెస్ట్ బేబీస్‌గా ఎంపిక కాబడిన పిల్లల తల్లులకు బహుమతులను , అలాగే ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఉన్నటువంటి పిల్లలకు ఆటల పోటీలను నిర్వహించి గెలిచిన వారికి జిల్లా కలెక్టర్ వారి ద్వారా బహుమతులను అందించారు. అనంతరం ఐ సి డి ఎస్ శాఖ ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.ఐ.ఓ. డా శాంతాకుమారి, డి.ఈ.ఓ. కేవిఎన్ కుమార్, టాటా ట్రస్ట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, విజయ వాహిని ట్రస్ట్ నుండి వీరబాబు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి లోకనాథం, ఐ సి డి ఎస్ జిల్లా నోడల్ అధికారి వాసంతి, సి.డి.పి.ఓ లు , సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఎ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు, ఐ సి డి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ నిర్భర్ భారత్ స్వయం సంవృద్ధి భారత్ సంకల్ప అభియాన్



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా, తిరుచానూరు మండలంలో గూడూరుకు చెందిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగోతు రమేష్ నాయుడు, టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రాజు, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర్ భారత్ స్వయం సంపూర్ణ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమం తిరుచానూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ప్రతి ఇంటా స్వదేశీ – ఇంటింటా స్వదేశీ అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. వీరు మండలంలోని పలు గ్రామాల్లో ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణను పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగోతు రమేష్ నాయుడు, టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రాజు, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ.. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం ద్వారానే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. ప్రతి పౌరుడు స్వయం సంపూర్ణ భారత్ నిర్మాణానికి తమ వంతు పాత్ర పోషించాలి అని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు స్వదేశీ ఉత్పత్తుల వినియోగం పై ప్రతిజ్ఞ చేసి ఆత్మ నిర్భర్ భారత్ సంకల్పాన్ని మరింత బల పరిచారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ అధ్యక్షులు కే.దయాకర్, పట్టణ ఉపాధ్యక్షులు గుమ్మడి.శ్రీనివాస్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రవీంద్రబాబు, ఏఎంసీ డైరెక్టర్ గాలి ప్రకాష్ నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు...



# సేవ్ గర్ల్ చైల్డ్, సి పి ఆర్ అవేర్నెస్ క్యాంపెయిన్ నిర్వహన



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

తిరుపతి నెహ్రూ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ షేక్ నజ్మా వారి ఆధ్వర్యంలో ఏటి ఎన్ కాలేజీ తిరుపతి నందు అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో సందర్భముగా సేవ్ గాడ్ చైల్డ్ అవేర్నెస్ క్యాంపెయిన్ను, సీపీఆర్ అవేర్నెస్ క్యాంపెయిన్నిర్వహించడం జరిగినది. సదరు క్యాంపెయిన్ నందు డాక్టర్ షేక్ నజ్మా మాట్లాడుతూ కార్డియో పల్మనరీ రీసస్‌సిటేషన్ అనేది గుండె ఆగిపోయినప్పుడు ప్రాణాలు కాపాడటానికి చేసే అత్యవసర ప్రక్రియ ఇది ప్రాథమిక చికిత్స దీనిని నేర్చుకోవటం చాలా ముఖ్యము. సీపీఆర్ చేయటానికి ముందు సురక్షితమైన వాతావరణాన్ని నిర్ధారించుకొని, వ్యక్తి స్పృహలో ఉన్నారా లేదా అని తనిఖీ చేయాలి తర్వాత సహాయము కోసము 108 లేదా అత్యవసర ఎమర్జెన్సీ నెంబర్లకు కాల్ చేయాలి. ఆ తర్వాత ఎగువ చాతి మధ్యలో రెండు చేతులతో గట్టిగా మరియు వేగముగా( నిమిషానికి 100 నుంచి 120 సార్లు ) 30 సార్లు నొక్కాలి ఆపై రెండుసార్లు కృత్రిమ శ్వాస ఇవ్వాలి. ఈ నిష్పత్తిని వ్యక్తికి స్పృహ వచ్చేవరకు లేదా వైద్య సహాయం అందే వరకు పునరావతము చేయాలి అని తెలియజేసినారు. డి పి హెచ్ ఎన్ ఓ జి మంజుల, ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి, లింగ వివక్షత గురించి వివరించారు. డిప్యూటీ డెమో షేక్ ఖాజావలి, బాల బాలికల నిష్పత్తి గురించి, బాలికల నిష్పత్తి తగ్గిపోవటానికి గల కారణాల గురించి, లింగ నిర్ధారణ చట్టము 1994 ఆవశ్యకత గురించి తెలియజేసినారు. ఈ సమావేశంలో సిహెచ్ఓ శివ రావు , ఎంపీహెచ్ఈఓ,అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంఅమర్నాథ్ రెడ్డి, నెహ్రూ నగర్ ఆశాలు, ఏఎన్ఎంలు తదితరులుహాహాపాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలలో సొంత ఆదాయ వనరులు పెంచుటకు దోహదపడాలి

## -సర్పంచులు,పంచాయతీ సెక్రటరీలకు చూచనలు చేసిన ఎంపీడీఓ సాయిప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపీడీవో సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో పంచాయతీలలో సొంత వనరుల ఆదాయ ప్రణాళిక శిక్షణా కార్యక్రమం మంగళవారం నాడు స్త్రీ శక్తి భవనం నందు పంచాయతీ సర్పంచులు,పంచాయతీ సెక్రెటరీల సమక్షంలో జరిగినది.ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలో భాగంగా పంచాయతీల ఆదాయ అభివృద్ధి భాగంగా పంచాయతీలు కేవలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయ నిధుల మీద ఆధారపడకుండా పంచాయతీల్లో అనుకూలించే వనరుల ద్వారా గ్రామ అభివృద్ధికి సొంత ఆదాయాన్ని చేకూర్చే విధంగా ప్రణాళికను రూపుదిద్దుకోవాలని సర్పంచులకు, పంచాయతీ సెక్రటరీలకు చెప్పారు.గ్రామాలలో సొంత ఆదాయ వనరులు ముఖ్యంగా భవన నిర్మాణాలకు సంబంధించి అనుమతులు,దుకాణాలకు సంబంధించి లైసెన్సులు,గ్రామ పరిధిలో ఉన్న పంచాయతీకి సంబంధించిన ఆస్తుల లీజు వేలం వంటి వాటిపై దృష్టి సారించాలని ఆయన వివరించారు.అయితే చాలా పంచాయతీల్లో భవన నిర్మాణాలకు సంబంధించి పంచాయతీ అనుమతులు తీసుకోవడం లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకోవాలి భవన నిర్మాణం అనుమతులు తద్వారా ఆదాయాన్ని సమకూర్చుకొని పంచాయతీ అభివృద్ధికి దోహదపడవచ్చు అనిహితవు పలికారు.ఈ కార్యక్రమంలో పంచాయతీల సర్పంచులు,పంచాయతీ సెక్రటరీలు,కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆక్రమణకు గురవుతున్న మా గ్రామ భూములను కాపాడండి

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం నిడిగుర్తి పంచాయతీ రెడ్డిపాలెం బిట్ బి1, బాలాజీ నగర్ కు చెందిన గ్రామస్తులు మొత్తం మంగళవారం నాడు ఎమ్మార్వో సయ్యద్ ఇక్బాల్ ను కలసి తమ సమస్యను అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. మేమంతా దళిత కుటుంబాలకు చెందిన వారిమని మా గ్రామంలో సర్వేనెంబర్737 పొగురు తిప్ప నందు ఉంటున్న గ్రామ సిజెఎఫ్ఎస్ భూములను రాజకీయ అండదండలతో వందల ఎకరాలు దౌర్జన్యంతో ఆక్రమించుకొని వరి పంట వేసుకొని సాగు చేసుకుంటున్నారని చెప్పారు. గ్రామస్తులు చెప్పిన వివరాల ప్రకారం మండలటిడిపి నాయకుడి అనుచరులు అయినటువంటి వేరే గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి, నందా రెడ్డి, నాగరాజు, ఇంకా కొంత మంది ఆక్రమించుకొని మాకు చెందవలసిన భూములను సాగులో ఉన్నారంటూ చెబుతున్నారు. దళితులు జీవన ఉపాధి కోసం పొట్టకూటి కోసం సాగు చేస్తున్నప్పుడు వీఆర్వోఓ, తలారులు తక్షణమే అధికార నోటీసులతో ఆపివేసిన సందర్భంలో కొన్ని సామాజిక వర్గాలు భూమిని ఆక్రమించుకుని సంవత్సరాల తరబడి సాగు చేస్తుంటే ప్రభుత్వ అధికారులకి కనిపించడం లేదా లేక వారి నుంచి లంచాలను వసూలు చేసుకుంటూ నిర్వీరం అయిపోతున్నారా అని తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మార్వో అర్జీని తీసుకుని త్వరలోనే తమ సిబ్బంది ద్వారా పర్యవేక్షణ చేపించి ఆక్రమించుకున్న భూమిని తక్షణమే సాగులో లేకుండా చేసి గ్రామస్థులకు ప్రభుత్వ భూ పంపిణీ ప్రణాళికలో పేద వారికి న్యాయం చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు...



# జిల్లా జర్నలిస్ట్ క్రికెట్ టీంకు కలెక్టర్ అభినందనలు



ప్రజాభూమి బ్యూరో – తిరుపతి :

అనంతపురం అంతర్జాతీయ ఆర్డిటి స్టేడియం వేదికగా అక్టోబర్ 5, 6,7, 8 తేదీలలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(జేశాప్)ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ –2025 టోర్నీలో తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లా జట్టు ఛాంపియన్ గా నిలిచిన సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అభినందనలు తెలియజేశారు. మంగళవారం జిల్లా క్రికెట్ జట్టు కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా జట్టు రాష్ట్ర స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీల్లో ఛాంపియన్స్ గా నిలవడం ఆనందంగా ఉందన్నారు. ముందు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా జట్టుకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని తెలిపారు. కలెక్టర్ కలిసిన వారిలో జేశాప్ జిల్లా అధ్యక్షులు విజయ యాదవ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కోశాధికారి నరేష్ రెడ్డి, కెప్టెన్ పులుగూరు శ్రీనివాసులు, క్రీడాకారులు కామేశ్వరయ్య, చిన్నబాబు, వెంకటేష్, మనోహర్, జగదీష్, సుబ్రహ్మణ్యం, సురేష్, ప్రతాప్, నరేష్, మదిఅలగన్, మునిశేఖర్, సతీష్, శ్రీనివాసులు, సాయి తదితరులు ఉన్నారు.

# సొంత వనరుల ఆదాయ ప్రణాళికలను పంచాయతీల్లో విజయవంతం చేయండి



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామ పంచాయతీల యందు సొంత ఆదాయ వనరుల అభివృద్ధి మరియు సుస్థిరత పై ఈ రోజు మరియు రేపు, రెండు రోజుల శిక్షణా కార్యక్రమం సర్పంచులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించబడుచున్నది. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీలు సొంత ఆదాయ వనరులు పెంచుకోవడానికి ఉన్న అన్ని మార్గాలను అన్వేషించుకుని సొంత ఆదాయ వనరులు పెంచుకోవాల్సిందిగా మరియు కేంద్ర ప్రభుత్వ నిధుల పై ఆధారపడకుండా స్థానిక ప్రభుత్వాలు తమ ఆదాయం పెంచుకోవడం వల్ల అభివృద్ధి సాధించుకోవాలని మరియు పంచాయతీలు బలోపేతం కావాలని పంచాయతీరాజ్ చట్టం 1994 ఆక్ట్ ప్రకారం గ్రామ పంచాయతీల పరిపాలన నిర్వహించుకోవాలని గ్రామ పంచాయతీలు పారదర్శకంగా చట్టం ప్రకారము పరిపాలన సాగించినప్పుడు అభివృద్ధి, సంక్షేమము మరియు సుస్థిరత తప్పక సాధించగలరని శిక్షణ కార్యక్రమంలో తెలియపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దిలీప్ కుమార్, ఇంచార్జి డిప్యూటీ ఎంపీడీవో కిరణ్, కార్యదర్శులు సురేషు, నరేంద్ర శిక్షణ ఇచ్చారు...



## శ్రీసిటీని సందర్శించిన బెల్జియం కౌన్సిల్ జనరల్

### ఘనంగా స్వాగతం పలికిన శ్రీ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవి సన్నారెడ్డి




ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం ఈ ప్రాంతంలో బెల్జియన్ పారిశ్రామిక ప్రయోజనాల చర్చల నిమిత్తం ముంబైలోని బెల్జియం కాన్సుల్ జనరల్ ఫ్రాంక్ గీర్కెన్స్ మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి శ్రీసిటీ ప్రగతి ఇక్కడ పెట్టుబడి అవకాశాలు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, వ్యాపార అనుకూల వాతావరణం గురించి వివరించారు. పర్యటనలో భాగంగా ఆయన శ్రీసిటీ పరిసరాలను సందర్శించారు. శ్రీసిటీ వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కాన్సుల్ జనరల్, విదేశీ పెట్టుబడిదారులకు ఇది అత్యంత అనువైన ప్రదేశం అని వ్యాఖ్యానించారు. వెర్మీరిన్ సంస్థ అధునాతన వీల్‌చైర్లు తయారుచేయడం ద్వారా బెల్జియం పరిశ్రమలకు శ్రీసిటీలో పునాది వేసిందని ప్రశంసించారు. వెర్మీరిన్ సంస్థకు శ్రీసిటీ మద్దతును అభినందిస్తూ మరిన్ని బెల్జియన్ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయి పునరావాస పరికరాల తయారీ సంస్థ వెర్మీరిన్ పరిశ్రమ శ్రీసిటీలో ఏర్పాటు కావడం ఆనందంగా ఉ ందన్నడాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, గ్లోబల్ భాగస్వామ్యాలను ప్రోత్సహించాలనే శ్రీసిటీ నిబద్ధతను కాన్సుల్ జనరల్ సందర్శన ప్రతిబింబిస్తుందని తెలిపారు. వెర్మీరెన్ కంపెనీని ఫ్రాంక్ గీర్కెన్స్ సందర్శించి అక్కడ ఉత్పత్తులు, ఇతర పారిశ్రామిక కార్యకలాపాలను పరిశీలించారు. ఆయనతో పాటు బెల్జియంలోని ఫ్లాండర్స్ రీజియన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమీషనర్ జయంత్ నడిగర్, వెర్మీరెన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీసిటీ ప్లాంట్ సయ్యద్ రియాజ్ ఖాద్రీ పాల్గొన్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలు కొత్త పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తూ భవిష్యత్తు దిశగా శ్రీసిటీ మరింత ముందడుగు వేస్తోందని చెప్పడానికి ఈ పర్యటన అద్దం పడుతోంది అని అన్నారు...

## యూరియా కొరతకు కార్డు ఇవ్వడం తప్పనిసరి



ప్రజా భూమి ప్రతినిధి - ఏర్పేడు కందాడ పంచాయతీలో ముసలిపేడు, సరస్వతికండ్రిగ, కందాడ గ్రామాల రైతులకు యూరియా కొరకు కార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పేరం నాగరాజ నాయుడు, మండల అగ్రికల్చర్ ఏవో, కేశినేని సుబ్రహ్మణ్యం, అంకయ్య, డాక్టర్ మునెయ్య, జయప్రకాశ్ నారాయణ, బాలాజీ, మనోజ్, తేజ, నరేంద్ర, సత్యం, మునేశ్వర్, హరి, చినబాత్తిరెడ్డి, బాబు నాయుడు, రాజగోపాల్, సుధాకర్ నాయుడు, రమేష్ నాయుడు, చంగలరాయలు, మధు, మనోహర్ నాయుడు తదితరులు పాలుగున్నారు...

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెలుగుదేశం కార్యకర్త తేజ నాయుడు

### -పరామర్శించిన బొజ్జల రిషితా రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - రేణిగుంట



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త తేజ నాయుడును ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి మంగళవారం పరామర్శించారు. ప్రైవేట్ హాస్పిటల్లో ఐసీయూ విభాగం చికిత్సలో తేజ నాయుడు ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి అడిగి తెలుసుకున్న రిషితా రెడ్డి, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



కుటుంబ సభ్యులను ధైర్యం చెబుతూ అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రిషితా రెడ్డి మాట్లాడుతూ..పార్టీ కార్యకర్తలు పార్టీ బలానికి మూలస్తంభాలని వారి సేవలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్యకర్త తేజ నాయుడు కుటుంబ సభ్యులు, స్థానిక తెలుగుదేశం నాయకులు ఆమె ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, కిరణ్, చినబాబు, జయ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## గుంతల మయమైన రోడ్డుతో పొంచి ఉన్న ప్రమాదం

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి: నాగలాపురం

నాగలాపురం చెల్లాతమ్మ ఆలయం సమీపంలోని పుత్తూరు - చెన్నై బైపాస్ నుండి నాగలాపురం బజారు వీధి మీదుగా భారత్ గ్యాస్ వద్ద ఉన్న ఆర్చి వరకు వెళ్ళు తారు రోడ్డు పూర్తిగా గుంతల మయమై ప్రమాదాలకు నిలయంగా మారింది. నాగలాపురంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా భారీ గుంతలు ఏర్పడి గుంతల్లో సిమెంట్ దిమ్మెలను వేసి ఉన్నారు. ఎదురెదురుగా వాహనాలు వచ్చినా, వాహనదారులు పెట్రోల్ బంకులో పెట్రోల్ నింపుకొని వెలుపలికి వచ్చిన ఊహించని ప్రమాదాలు తప్పక జరుగుతాయని వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. బజారు వీధి, వీకేఎం వీధిలో సైతం భారీ గుంతలు ఉన్నాయి. ఆర్ అండ్ బి అధికారులు రోడ్డును పరిశీలించి గుంతలను పూడ్చి ప్రమాదాలను నివారించాలని వాహన చోదకులు, మండల ప్రజలు కోరుతున్నారు.



# శ్రీకాళహస్తిలో స్పీడ్ బ్రేకర్లకు బ్రేక్

- హౌసింగ్ బోర్డు రోడ్ - ప్రాణాల పయనం
- రైల్వే స్టేషన్ ఎయిర్ బైపాస్ వరకు రద్దీ
- వేగం పెరిగే రోడ్డు భద్రత పై ముప్పు
- భక్తుల రాకపోకల సమయంలో ప్రమాదాలకు అవకాశం
- పాఠశాల మార్గం పిల్లలకు ప్రాణాలకు ప్రమాదం
- ఆర్ అండ్ బి నిర్లక్ష్యం ప్రజల ఆగ్రహం

**ఒకప్పుడు నిదానంగా నడిచే వాహనాలు, ఇప్పుడు గాలివేగంతో దూసుకెళ్తున్నాయి. హౌసింగ్ బోర్డు రోడ్డుపై నడుస్తున్న ప్రతి ఒక్కరికీ ఇప్పుడు ఒక భయం ఎదురుగా వచ్చే వాహనం వేగం తగ్గుతుందా?.అన్నదే. శ్రీకాళహస్తిలో స్పీడ్ బ్రేకర్లు లేని ఈ మార్గం, రోజురోజుకూ ప్రమాదకరంగా మారిపోతోంది...రండి వివరాలకు వెళ్దాం....**

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తి పట్టణంలోని హౌసింగ్ బోర్డు రోడ్ ఇప్పుడు రహదారి కంటే ప్రమాదాల మార్గంగా మారింది. గతంలో వేగాన్ని నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు ఇప్పుడు చరిత్రలో కలిసిపోయాయి. ఫలితంగా ఈ రహదారి మీద వాహనాలు గంటకు 100 కిమీ వేగంతో పరుగులు పెడుతుండటంతో, ప్రమాదాలు పెరిగిపోతున్నాయి.

**హౌసింగ్ బోర్డు రోడ్ ప్రాణాల వయనం...**

శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ నుంచి ఎయిర్ బైపాస్ వరకు ఉన్న ఈ రహదారి ఇప్పుడు అత్యంత రద్దీ మార్గంగా మారింది. హౌసింగ్ బోర్డు, ఏపీ సీడ్స్, ఎయిర్ బైపాస్ ప్రాంతాల గుండా ప్రయాణించే వాహనాల రద్దీ వల్ల ఈ మార్గం మీద రోజూ వందలాది వాహనాలు కిక్కిరిసి తిరుగుతున్నాయి. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు వేగాన్ని తగ్గించడం లేదు. ఫలితంగా ప్రమాదాలు పెరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**పిల్లల రాకపోకలకే ముప్పు**

హౌసింగ్ బోర్డు రోడ్డు వెంబడి పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. ప్రతి ఉదయం, సాయంత్రం విద్యార్థులు ఈ రహదారిని దాటుతూ ప్రయాణిస్తారు. ఈ సమయంలో వాహనాలు వేగంగా దూసుకెళ్లడం వల్ల చిన్నపిల్లలు తరచూ ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొంది. తల్లిదండ్రులు ఆందోళన చెందుతూ స్పీడ్ బ్రేకర్లు లేవు ట్రాఫిక్ నియంత్రణ లేదు, పిల్లల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయి అని మండిపడుతున్నారు.

**భక్తులకు ఇబ్బందులు... యాత్రికులకు ప్రమాదాలు**

ప్రతిరోజూ వేలాది మంది భక్తులు శ్రీకాళహస్తేశ్వర స్వామి దర్శనానికి వస్తుంటారు.వారిలో చాలా మంది రైల్వే స్టేషన్ నుంచి నడుచుకుంటూ ఆలయానికి వెళ్తారు. ఈ రహదారిలో వాహనాలు వేగంగా పరిగెత్తడం వల్ల భక్తులు ఎప్పుడైనా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. భక్తుల రక్షణ కోసం సరైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

**ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యం... ప్రజల ఆగ్రహం...**

గతంలో హౌసింగ్ బోర్డు రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినప్పటికీ, మరమ్మతుల సమయంలో అవి తొలగిపోయాయి. తరువాత తిరిగి ఏర్పాటు చేయలేదు..రోడ్డు పనులు చేశారు కానీ భద్రతా చర్యలు మర్చిపోయారు అంటూ ప్రజలు ఆర్ అండ్ బి అధికారులపై తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు.ప్రతిరోజూ ప్రమాదాలు జరుగుతున్నా, అధికారులు కళ్లుమూసుకుని కూర్చున్నారు.





**తక్షణ చర్యలు అవసరం**

ప్రజలు, యాత్రికులు, పాఠశాల తల్లిదండ్రులు ఏకగామిగా ప్రభుత్వం, ఆర్ అండ్ బి శాఖను కోరుతున్నారు. స్పీడ్ బ్రేకర్లు తిరిగి ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు, భక్తుల రక్షణ కోసం ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టాలి. శ్రీకాళహస్తి పట్టణం రోజురోజుకీ విస్తరిస్తూ ఉండగా, రోడ్ల భద్రత కూడా అదే స్థాయిలో ఉండాలని ప్రజల డిమాండ్. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. అధికారులు వెంటనే స్పందించాలి అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్య నేరం - లింగ వివక్ష, లింగ నిర్ధారణ పరీక్షలు

ప్రజా భూమి ప్రతినిధి - రేణిగుంట

తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ ఆదేశాల మేరకు రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ హెల్త్ సూపర్వైజర్ కామరాజు రేణిగుంటలోని ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినులకు బాలికల సాధికారత లింగ వివక్ష, లింగనిర్ధారణ పరీక్షలు, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అనే అంశాల పై విలువైన సూచనలు చేసారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ..బాలిక ప్రతి కుటుంబానికి వెలుగని బాలికలను రక్షించాలని చదివించాలని వారే ఒక తరం అభివృద్ధికి పునాది అని కొనియాడారు. సమాజంలో బాలికలకు బాలురతో సమానంగా అవకాశాలు కల్పించి సమాజ సమగ్ర అభివృద్ధిని సుసాధ్యం చేయాలని పేర్కొన్నారు. బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం, భద్రత పై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి అని పేర్కొన్నారు. హెల్త్ సూపర్వైజర్ కామరాజు మాట్లాడుతూ.. ప్రతి




బాలికకు సమయానికి టీకాలు వేయడం, పోషకాహారం అందించడం, బాలురతో సమాన విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు దక్కాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలికల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం విస్తృత స్థాయిలో ప్రచార అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బాలిక బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుందని, కుటుంబం బలమైనదైతే - దేశం బలంగా ఉండి ఆ సమాజం బలంగా అభివృద్ధి చెందుతుంది అనే సందేశాన్ని అందరూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని అటువంటి పరీక్షలకు పాల్పడిన వారికి చట్టరీత్యా పి.సి.పి.ఎన్.టి యాక్ట్ 1994 ప్రకారం శిక్షలు, జరిమానాలు ఉంటాయని పేర్కొన్నారు. బాల్య వివాహాలు కూడదని నేరమని యుక్త వయస్సు దాటకుండా బాల బాలికలకు వివాహం చేస్తే ఆరోగ్య సమస్యలు ఉంటాయని,18 సం" లోపు బాలికకు 21సం" లోపు బాలుడికి పెళ్ళి చేయడం చట్ట విరుద్ధం అని తెలిపారు. బాల్య వివాహాలు చేయడంలో తోడ్పాటు ఇచ్చిన ఏ వ్యక్తికైనా రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా ఉంటుందని హెచ్చరించారు. బాలికలు మరియు మహిళల రక్షణ, సహాయం కోసం 1098, 112,181 నెంబర్లకు కాల్ చేస్తే పోలీసులు స్పందించి రక్షణ కల్పిస్తారని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు మోహన్, ఎఎన్ఎంలు రేవతి, విజయలక్ష్మి, రాఘవేంద్ర, ఆశాకార్య కర్తలు, పాఠశాల సిబ్బంది కళాశాల విద్యార్థినులు, కళాశాల అధ్యాపకులు ఉపాధ్యాయులు., వైద్య సిబ్బంది పాల్గొన్నారు...

## మత్తు వైపు అడుగు వేస్తే జైలుకే : జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

- డ్రోన్ పర్యవేక్షణలో మత్తు ఇంజక్షన్లు వేసుకుంటున్న ముగ్గురు అరెస్ట్
- తిరుపతి పుణ్యక్షేత్రంలో డ్రగ్స్ కు తావు ఉండదు

ప్రజా భూమి ప్రతినిధి - తిరుపతి నేర విభాగం

తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్సీ గేట్ రైల్వే ట్రాక్ సమీపంలో ముగ్గురు వ్యక్తులు మత్తు ఇంజక్షన్లు వేసుకుంటున్నట్లు డ్రోన్ పర్యవేక్షణ ద్వారా గుర్తించారు. ఈ క్రమంలో తక్షణమే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ముగ్గురినీ అదుపులోకి తీసుకుని వెస్ట్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి విచారణ చేపట్టారు. జిల్లా ఎస్పీ యల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యసనాల పై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. యువత మత్తు వైపు అడుగు వేస్తే జైలు తలుపులు తెరవక తప్పవు! మత్తు పదార్థాల వినియోగం భవిష్యత్తును చీకటిలోకి నెడుతుంది. ఎవరు ఇటువంటి వ్యసనాలకు లేదా అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా వారి పై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవు అనీ అన్నారు. జిల్లా పోలీసులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ తమ పిల్లల ప్రవర్తన స్నేహ వర్గాలను గమనించి మత్తు, వ్యసనాల నుండి దూరంగా ఉంచాలని సూచించారు...



# సర్పంచులు,పంచాయతీ సెక్రటరీల శిక్షణ కార్యక్రమం

### ప్రతి పంచాయతీ ఆర్థిక వనరులను పెంపొందించుకోవాలి- ఎంపీడీవో ఉమా మహేశ్వరావు

ప్రజభూమి ప్రతినిధి - చిట్టమూరు




తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం మండల పరిషత్ ఆవరణం లోని స్త్రీ శక్తి భవనంలో ఎంపీడీవో ఉమా మహేశ్వరావు అధ్యక్షతన స్థానిక వనరులపై సర్పంచులు,పంచాయతీ సెక్రటరీలకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిపాలన అధికారి ఉ మా మహేశ్వరావు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో నూటికి నూరు శాతం ఇంటి పన్నులను వసూలు చేయాలన్నారు.దీంతోపాటు స్థానిక ఆర్థిక వనరులను పెంచుకోవడంపై దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా భవన నిర్మాణాలకు సంబంధించి అనుమతులు,దుకాణాలకు సంబంధించి లైసెన్సులు,గ్రామ పరిధిలో ఉన్న పంచాయతీకి సంబంధించిన ఆస్తుల లీజు వేలం వంటి వాటిపై దృష్టి సారించాలని ఆయన వివరించారు.అయితే చాలా పంచాయతీల్లో భవన నిర్మాణాలకు సంబంధించి పంచాయతీ అనుమతులుతీసుకోవడం లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. దీనిపై పంచాయతీ సెక్రెటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దృష్టి సారించి చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలని కోరారు.తదనంతరం స్థానిక వనరులు ఎలా పెంచుకోవాలన్న అంశంపై రిసోర్స్ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,మండల సర్పంచ్ లు నీటి సంఘాల అధ్యక్షులు,పంచాయతీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

బుధవారం 15, అక్టోబర్ 2025

# వీకేఆర్. వై కాలనీలో ఆగని ఆక్రమణలు

- కొనసాగుతున్న అక్రమ కట్టడాలు
- రెవెన్యూ హెచ్చరిక పెట్టిన బోర్డును రాత్రికి రాత్రి బోర్డు పెకలించి మట్టి తోలిన భూబకాసురులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు




ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

తరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం చిన్న పాండురు పంచాయతీ వి.కే.ఆర్.వై గిరిజన కాలనీ వద్ద అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల వి.కె.ఆర్.వై గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల సమీపంలో ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు..తాసిల్దార్ కు అందిన ఫిర్యాదుల మేరకు పనులను నిలుపుదల చేసి రెవిన్యూ అధికారుల ద్వారా బోర్డు పెట్టించారు. తాజాగా వికేఆర్వై కాలనీ కూడలి నుండి హీరో పరిశ్రమకు వెళ్లే మార్గంలో కుడి చేతి వైపుగా ఉన్న కొబ్బరి బోండా కొట్టును రాత్రి వేళలో అక్రమంగా ఇంటి స్థలాన్ని ఓ కబ్జాదారుడు నిర్మాణాలను దర్జాగా చేపడుతున్నారు. ఈ ఆక్రమణదారులకు కొందరు దళారులుగా ఉంటూ కమిషన్లు తీసుకుని రెవెన్యూ అధికారులకు కాసులు అందిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతోంది.

ఈ నేపథ్యంలో ఇంత జరుగుతున్నా..నియంత్రింల్సిన రెవెన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తుఉండటం ఈ అనుమానాలకు బలం చేకూరుతుంది. పట్టపగలే నిర్మాణాలు జరుగుతున్నా.. రెవిన్యూ అధికారుల నుండి ఏమాత్రం స్పందన లేదు. అక్రమ నిర్మాణాలను ఆక్రమణలను అడ్డుకునేందుకు రెవెన్యూ అధికారులు ఇద్దరు సిబ్బందిని అక్కడే ఉండి పర్యవేక్షించాలని ఆదేశించిన.. అక్రమ నిర్మాణాలు సాగుతుండటంతో రెవెన్యూ అధికారుల అండదండలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తం అవుతోంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గ్రామ స్థాయిలో ఇలాంటి భూకబ్జాదారుల్ని నియంత్రించాలని కోరుతున్నాను...

# మద్యం పైన సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు - ఇద్దరు అరెస్ట్

## తిరుపతిలో కల్తీ మద్యం అమ్మకాలు - మద్యం సేవించి పడిపోయిన వ్యక్తి అని తప్పుడు ప్రచారం

ప్రజా భూమి ప్రతినిధి - తిరుపతి నేర విభాగం

తిరుపతిలో "ఎన్ బ్రాండ్ మద్యం తాగి అపస్మారక స్థితిలోకి వ్యక్తి" అనే తప్పుడు వీడియో ప్రచారం. అలాగే 13వ తేదీన "కపిలతీర్థం సర్కిల్ ప్రాంతంలో మద్యం సేవించి పడిపోయిన వ్యక్తి ఇన్స్టాగ్రామ్ లో పోస్టు చేసి ప్రజల్లో ఆందోళన రేపే విధంగా తప్పుడు వార్తలను వ్యాప్తి చేసినట్లు బయటపడింది. ఈ వీడియోలు, ఫోటోలు తిరుపతిలో ఎటువంటి కల్తీ మద్యం ఘటనలు జరగకపోయినా ప్రజల్లో తప్పుడు అభిప్రాయం కలిగించే ఉద్దేశ్యంతో కావాలనే తయారు చేసి ప్రచారం చేసినట్లు విచారణలో తేలింది. దీని పై తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో తిరుపతి అర్బన్ ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మండపల్లె రామచంద్ర గారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఈస్ట్ పోలీసులు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఐ.పి.ఎస్, ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ రవిమనోహర ఆచారి శాంతి భద్రతలు వారి సూచనల మేరకు తిరుపతి డి.ఎస్.పి భక్తవచలం సూచనల మేరకు ఈస్ట్ సి.ఐ శ్రీనివాసులు ఫిర్యాదులోని అంశాలను పరిశీలించిన అనంతరం సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుదారి పట్టించే సమాచారం ప్రసారం చేయబడినట్లు ప్రాథమికంగా నిర్ధారించి వీడియోలోని నిజానిజాలు, మూలం, మరియు స్వరూపం నిర్ధారించేందుకు ప్రాథమిక విచారణ జరిపిన తరువాత సోషల్ మీడియాలో పోస్టింగ్ చేసిన వారిని అదుపులోకి తీసుకుని వారి పైన చట్టప్రకారం చర్యలు



తీసుకుంటాం అని తెలిపారు. మీడియా సమావేశంలో అదనపు ఎస్పీ రవిమనోహర ఆచారి మాట్లాడుతూ..కావాలనే తప్పుడు దుష్ప్రచార కంటెంట్‌ను సృష్టించి ప్రభుత్వాన్ని ఎక్సైజ్ శాఖను మరియు ప్రజా విశ్వాసాన్ని దెబ్బ తీయాలనే ఉద్దేశ్యంతో కుట్ర చేసినట్లు తేలింది వీరి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతోంది అని తెలిపారు...

# 17 నుండి 19వ తేదీ వరకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు

ప్రజాభూమిబ్యూరో - తిరుపతి

శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో అక్టోబరు 17 నుండి 19వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి.

**పవిత్రోత్సములు విశిష్టత**

పరమాత్ముని శాస్త్రోక్తముగా అర్పించుట బ్రహ్మాది దేవతలకు కూడా సాధ్యం కాని పని, అజ్ఞానుల పైన, అశక్తులపైన, అల్పజ్ఞులపైన మనచే చేయబడు అర్చన మంత్రహీనం, ద్రవ్యహీనం, భక్తిహీనం, శ్రద్ధాహీనం, క్రియాహీనం అవుతుంది. ఆగమోక్తంగా జరుపు నిత్య - వార- మాస-పక్ష -నక్షత్ర - సంవత్సరము లందు జరుగు అర్చన, స్నపన, ఉత్సవ, విశేష పూజాదులలో తెలిసీ తెలియని దోషాలు సంభవిస్తే అది సంపూర్ణ ఫలితం ఇవ్వదు. శ్రీమన్నారాయణునకు చేయు అర్చనా దోషములతో పాటు, అన్ని దోషములు నివారిం



పచేయునది, సర్వాభీష్టములను అంతించునది, యజ్ఞ ఫలమును ప్రసాదించునది, మన ఆత్మ శరీరం ఇంద్రియములు వాక్కు, కర్మలను పవిత్రములుగా చేయునది పవిత్రోత్సవము.

**అక్టోబర్ 16న అంకురార్పణ :** శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారికి ఈ పవిత్రోత్సవ సేవ అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా అక్టోబరు 16వ తేదీన ఉదయం 9 గంటలకు ఆచార్య ఋత్విక్‌కరణం, సాయంత్రం 6 గంటలకు పుణ్యాహవాచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణంతో ఈ ఉత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభం కానున్నాయి. పవిత్రోత్సవాల్లో మొదటిరోజైన అక్టోబరు 17వ తేదీన ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, సాయంత్రం 6.30 గంటలకు పవిత్రప్రతిష్ఠ నిర్వహించనున్నారు. రెండో రోజు అక్టోబరు 18వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు పవిత్ర సమర్పణ చేస్తారు. చివరిరోజు అక్టోబరు 19వ తేదీ రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి తదితర వైదిక కార్యక్రమాలతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. పవిత్రోత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్ల వీధి ఉత్సవం నిర్వహించనున్నారు. భక్తులు రూ. 516 చెల్లించి ( ఇద్దరు భక్తులు - ఒక రోజుకు) సంపూర్ణ అర్చనా ఫలమును అందించు ఈ పవిత్రోత్సవ సేవ యొక్క వైదిక కార్యక్రమాలలో పాల్గొనవచ్చు. సేవలో పాల్గొన్న వారికి ఒక పవిత్రమాలతోపాటు ఒక ఉత్తరీయం, రవిక మరియు అన్నప్రసాదం బహుకరించబ డును. శ్రీవారి వార్షిక పవిత్రోత్సవాలు సందర్భంగా అక్టోబర్ 16న తిరుప్పావడ సేవను, అక్టోబర్ 17 నుండి 19 వరకు నిత్య కళ్యాణోత్సవం సేవలను రద్దు చేశారు.

# జిల్లాలో వ్యవసాయదారులకు సహకరించని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పరిశ్రమలకు రాయితీలు నిలుపుదల : జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్నీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాది అవకాశాల పెంపులో భాగంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరిశ్రమల శాఖ ద్వారా పూర్తి



సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలో వ్యవసాయదారులకు సహకరించని 3 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పరిశ్రమలకు ప్రభుత్వం అందించే రాయితీలు నిలుపుదల చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన నిమిత్తం వారికి అవసరమైన నైపుణ్యాల పెంపునకు చర్యలు చేపట్టడంలో భాగంగా జిల్లాలో గల పరిశ్రమలకు అవసరమైన శిక్షణ కలిగిన సిబ్బంది నిమిత్తం సంబందిత పరిశ్రమలతో సమన్వయం చేసుకుని, డిఆర్డిఏ, మెప్మా, ఉద్యానవన శాఖ అధికారుల సమన్వయంతో నియోజకవర్గాల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ కేటాయింపులు త్వరితగతిన మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గంగాధర నెల్లూరు లోని పాలీ హౌస్ లకు సంబంధించి త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. చిత్తూరు - తచ్చూరుకు జాతీయ రహదారి సమీపంలో ఉన్న పరిశ్రమలకు దారి ఏర్పాటు చేసేలా నేషనల్ హైవే పిడి చర్యలు చేపట్టాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరిశ్రమల ఏర్పాటుకు రుణాల మంజూరు చేసేలా చర్యలు చేపట్టా లన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన రెవెన్యూ, అగ్నిమాపక, లేబర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, చుడా, తదితరాల నుండి అనుమతుల మంజూరు వేగవంతం చేయాలని సూచించారు.

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు - నూక తోటి రాజేష్

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి: నాగలాపురం



వైకాపా ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన 17 వైద్య కలాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని కోవడం తగదని సత్తి గాడు నియోజకవర్గ వైకాపా సమన్వ యకర్త నూక తోటి రాజేష్ అన్నారు. మంగళవారం ఉదయం నాగలాపురం సన్నిధి వీధిలో జరిగిన కార్యక్రమంలో నూక తోటి రాజేష్ పార్టి శ్రేణులతో కలిసి కోటి సంతకాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని వైకాపా నేతలు హెచ్చరించారు. నూక తోటి రాజేష్ పాత్రికేయులతో మాట్లాడుతూ నవంబరు 22వ తేదీ వరకు గ్రామాలలో కోటి సంతకాల సేకరణ జరుగుంతుందన్నారు. మండల వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సంతకాల సేకరణ పూర్తి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం 17 నెలల పాలనలో వైఎస్సార్సీపీ శ్రేణులపై కుట్రలు, కుతంత్రాలతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం మానుకొని ప్రజా సంక్షేమంపై దృష్టి పెడితే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి బీరేంద్ర వర్మ, మండల పార్టీ అధ్యక్షులు అపరంజిరాజు, వైకాపా నేతలు చిన్నదొరై, శ్యామ్, జగదీష్ రెడ్డి, మహేష్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, మోహన్ మొదలియార్, కులశేఖర్ రెడ్డి, వజ్రవేలు, షాబుద్దీన్,ఈశ్వర్, దేసప్పన్, దానివేలు, ఏలుమలై, బాబు, చిరంజీవి, ఉదయ్ కుమార్, హరిబాబు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# విలువైన వస్తువుల కోసం ఓ వ్యక్తి వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్నాడు

ప్రజాభూమిబ్యూరో - తిరుపతి



తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున ఓ అగ్నిప్రమాదం జరిగింది. సుమారు మూడు గంటల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యింది. ప్రమాదంలో కొడుకు మరణించగా.. తల్లి ప్రాణాలతో బయటపడిందిస్థానిక శివాలయందగ్గర ఉన్న ఓ ఇంట్లో తల్లి హేమక్క.. ఆమె కొడుకు మునికుమార్ నివాసం ఉంటున్నారు. ఏం జరిగిందేమో తెలియదు కాని.. ఉదయం ఒక్కసారిగా ఆ ఇల్లును మంటలు . చుట్టుముట్టాయి. ఇది గమనించిన తల్లి, కొడుకు.. వేగంగా బయటకు వచ్చి వాళ్ల ప్రాణాలను కాపాడుకున్నారు. అయితే, కాసేపటికే ఇంట్లో విలువైన వస్తువులు కాలిపోతున్నాయంటూ కొడుకు మునికుమార్.. మళ్లీ ఇంట్లోకి వెళ్లాడు. కానీ, అప్పటికే మంటలు తీవ్రంగా వ్యాపించడం.. దట్టమైన పొగ కమ్ముకోవడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

# విశాఖలో గూగుల్ గిగాడీల్

## - ఢిల్లీలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఒప్పందం

## - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి


ప్రజాభూమిప్రతినిధి - గుడూరు



దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ మధ్య చారిత్రాత్మక ఒప్పందం కుదిరింది. విశాఖపట్నంలో 15 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన గిగావాట్ స్థాయి ఏఐ డేటా సెంటర్‌ను స్థాపించేందుకు ఈ ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్ట్ భారతదేశపు తొలి ఏఐ సిటీకి పునాది వేస్తూ, అమెరికా వెలుపల అతి పెద్ద ఏఐ డేటా హబ్‌గా రూపుదిద్దుకోనుంది..ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ మరియు మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్‌తో పాటు ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

# 30న శ్రీవారి ఆలయంలో పుష్పయాగం

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల



తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబర్ 30న గురువారం పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా జరుగనుంది. అక్టోబర్ 29న బుధవారం రాత్రి 8 నుండి 9 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహించనున్నారు. పుష్పయాగం రోజున ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.

**ఆర్జిత సేవలు రద్దు :** అక్టోబర్ 29న అంకురార్పణ కారణంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. అక్టోబర్ 30 పుష్పయాగం రోజున తిరుప్పావడ సేవ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

# చంద్రగిరిలో కోదండరామ స్వామి ఉత్సవాలు సంపూర్ణం

## -వైభవంగా లక్ష్మణ సమేత సీతారాముల వారి ఉరేగింపు

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



శ్రీ కోదండరామ స్వామి వారి పవిత్రోత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాల ఆఖరి రోజు సందర్భంగా, లక్ష్మణ సమేత సీతారాముల వారి ఉత్సవ మూర్తుల చంద్రగిరి పట్టణంలో కన్నుల పండుగగా, అత్యంత వైభవంగా ఊరేగింపు జరిగింది. స్వామివారి ఊరేగింపును వీక్షించడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పట్టణ వీధులలో భక్తులు హారతులిచ్చి మొక్కలు చెల్లించుకున్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులకు శిక్షణ తరగతులు

ప్రజా భూమి ప్రతినిధి - తొట్టంబేడు

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం హాల్లో శిక్షణ తరగతులు ప్రారంభించారు. 2030 నాటికి శిరస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడంలో భాగంగా 2025-2026 సంవత్సరానికి సంబంధించిన1-8 అంశాల పై రెండు రోజులు పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు. ఎల్.ఎస్.డి.జి లక్ష్యాల సాధనలో స్థానిక సంస్థల పాత్ర పై దృష్టి ఏ విధంగా సాధించాలో శిక్షణలో నేర్పించడం జరుగుతుందని శిక్షణలో సర్పంచులు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు...

# జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్‌లకు ఘన వీడ్కోలు

## - సన్మానించిన జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్ , అధికారులు

ప్రజాభూమిబ్యూరో - తిరుపతి:

జిల్లా నుంచి బదిలీపై వెళ్తున్న జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాలకు మంగళవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, డి.ఆర్.ఓ నరసింహులు, రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు, జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. బదిలీపై వెళ్తున్న అధికారులను పూలమాలలు వేసి సన్మానించారు.







## సబ్సిడీ శనగలు పంపిణీలో కూటమి ప్రభుత్వం విఫలం
### సబ్సిడీ కింద రైతులకు వెంటనే శనగలు పంపిణీ చేయాలి
### వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షుడు డివిశశికాంత్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



రైతులకు సబ్సిడీ శనగలు పంపిణీలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షుడు పివి శశికాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రబీ సీజన్ మొదలై రైతులు తమ వ్యవసాయ పొలాల్లో ఎరువులు విత్తడం జరిగినదని ,కానీ ఈ తరుణంలో వ్యవసాయ అధికాదు లు రైతులకు ఇవ్వవలసిన నచ్చిడీ శనగలు ఇంతవరకు ఇవ్వకపోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా సకాలం లో విత్తనా లు పంపిణీ చేసి రైతులకు అండగా ఉండేది అని ఆయన అన్నారు.వైసిపి ప్రభుత్వంలో 40 శాతం రాయితీతో సబ్సిడీ విత్తనాలు ఇచ్చేవా రు కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో 40 శాతం రాయితీని 25 శాతానికి తగ్గించినప్పటికీవిత్తనాల సరపరా చేయకపోవడం ప్రభుత్వ విఫలమన్నారు. బహిరంగ మార్కెట్లో ఒక క్వింటాలు ధర 6000 రూపాయలు ఉన్నాయని కానీ ప్రభుత్వం ఇచ్చే ధర 5850 అంటే కేవలం ఒక కేజీకి 150 రూపాయలు మాత్రమే ఇస్తుందన్నారు. అయినప్పటికీ అందుబా టులో విత్తనాలు లేకపోవడంవలన ప్రైవేటు వ్యాపారస్తులను ప్రోత్స హిస్తున్నట్లు అనిపిస్తుంద న్నారు. యూరియాను కూడా రైతులకు సకాలంలో ప్రభుత్వము అందించలేక పోయిందన్నారు. ప్రస్తుతం శనగల పంపిణీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు రాయితీ కింద శనగలను రైతులకు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## డిజిటల్ బుక్ గోడపత్రికలను ఆవిష్కరించిన వైకాపా
### -కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేది లేదు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి సూచనల మేరకు హిందూపురం రూరల్ మండల కన్వీనర్ రాము ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ గోడపత్రికలను ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఆవిష్కరణలో కన్వీనర్ రాము మాట్లాడుతూ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పడే కష్టాలను, బాధలను ఈ డిజిటల్ బుక్ లో పొందుపరచడం జరుగుతుందన్నారు. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్యకర్తలు నేరుగా డిజిటల్ బుక్ లో వివరాలను నమోదు చేయవచ్చని తెలిపారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తోందని ఆరోపించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నాయకులు, అధికారులు పెట్టే ఇబ్బందులను ఈ డిజిటల్ బుక్ లో పొందుపరిస్తే వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులు బదిలీ అయినా, పదవీ విరమణ పొందినా వదిలే ప్రసక్తే లేకుండా జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. కూటమి నాయకుల అన్యాయాలకు, అక్రమాలకు గురైన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త ఆవేదన ఈ డిజిటల్ బుక్ ద్వారా వైయస్ జగన్ మోహన్ రెడ్డికి చేరుతుందని, ఇది జగన్ కార్యకర్తలకు ఇచ్చిన ఒక రక్ష అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ కృష్ణ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సూర్య మోహన్, నియోజకవర్గ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు అమీర్ ఖాన్, నాగరాజు, నంజీ రెడ్డి, లోకేష్, బాలాజీ, రామంజి, వైసిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మా ఇంటి కల ఇప్పుడే నెరవేరద అంటున్నా జగనన్న కాలనీవాసులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా బద్వేల్ తాలూకా పోరుమామిళ్ల మండలంలోని కాలవ కట్ట దగ్గర జగనన్న కాలనీ ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు సందర్శించడం జరిగినది. గత ప్రభుత్వము నిర్మించిన ఈ గృహాలు అసంపూర్తిగా ఉన్నాయి ఇక్కడ మొత్తము 76 ఇల్లు ఉన్నాయి ఎవరు కూడా ఇక్కడ సంసారం లేరు ఈ ఇల్లు కట్టేరే కానీ ఇక్కడ ఒక భయానక వాతావరణంగా తయారయింది. ఒక అడవిలో ఉన్నట్లుగా కంపచెట్లు రకరకాల చెట్లతో కట్టిన ఇల్లే కనపడకున్నటువంటి చెట్లు పెరిగిపోయాయి. కరెంటు సౌకర్యం గాని రోడ్డు సౌకర్యం కానీ వాటర్ సౌకర్యం గాని ఇక్కడ ఏవి సరిగా లేవు ప్రజలకు ఏవి అందుబాటులో లేవు ఇక్కడ 76 ఇల్లు లబ్ధి పొందిన వాళ్లు వాళ్ల ఊర్లోనే ఉన్నారు . ఇక్కడికి వచ్చి సంసారం చేసే పరిస్థితి లేదు. ఎందుకంటే సరైన వసతులు లేవు ఏ రాత్రి ఏమి జరిగినా కూడా ఏది ఇక్కడ అందుబాటులో లేదు కనీసం ఈ ప్రభుత్వము అయినా ఇలాంటి కానీలను సంబంధిత అధికారులతో పరిశీలించి ప్రజలకు సౌకర్యమైనవంతమైన వసతులు కల్పించి లబ్ధిదారులకు అప్పగించ వలెను . కూటమి ప్రభుత్వం చూసి చూడనట్టు ఉండకుండా హౌసింగ్ బోర్డు సంబంధించిన డిపార్ట్మెంటును ప్రతి కాలనీకి పంపించి తగిన వసతులు కల్పించి లబ్ధిదారులకు అప్పగించవలనని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు సెక్రెటరీ ఫణి రావు ప్రెస్ సెక్రటరీ ప్రవీణ్. జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి కోరుతున్నారు. ప్రతి రాజకీయవేత్త ఎలక్షన్ ముందు ప్రతి ఇంటి ప్రతి మనిషికి ఓ ఇల్లు అని వాగ్దానాలు చేస్తారు కానీ వాళ్ల సీటు వాళ్లకు వచ్చిన తర్వాత ప్రజలను పట్టించుకోకుండాన వారి సీటును కాపాడుకుంటారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వ ఖజానాను దుర్వినియోగం చేయకుండా ప్రజల సౌకర్యాలతో కాలనీని సంబంధిత అధికారులు త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వవలసిందిగా కోరడమైనది.



## పులివెందుల ఆర్టీసీ డిపో డిఎం గా ప్రేమ్ కుమార్ బాధ్యతల స్వీకరణ
### శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ సిబ్బంది

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల ఆర్టీసీ డిపో నూతన డిఎంగా ఏ. ప్రేమ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. బాధితులు చేపట్టిన డిఎం ను పలువురు ఆర్టీసీ సిబ్బంది ఆయనను కలిసి దుష్ శల్వాలతో పూలహారాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. డిఎంగా బాధ్యతలు చేపట్టిన ప్రేమ్ కుమార్ గతంలో పులివెందుల డిపో పరిధిలో ఎం ఎఫ్ గా విధులు నిర్వహించి అదే స్థానంలో కుప్పం డిపోకు బదిలీ కాగా నేడు ప్రభుత్వ నిర్వహించినటువంటి బదిలీ ల్లో భాగంగా పులివెందుల డిపో మేనేజర్ గా పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేయగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవంతో సిబ్బందితో పరిచయంతో ఇక్కడ పరిస్థితులపై పూర్తి అవగాహనతో అందరి సహాయ సహకారాలతో ముందుకు వెళ్తా అన్నారు. కార్మికు ల సంక్షేమం కోసం , డిపో అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎన్ రావు, సీనియర్ అసిస్టెంట్, ఇబ్బంది షరీఫ్, ఎం ఎం రెడ్డి, జేవి రమణ, పి పి రెడ్డి, కేశవరెడ్డి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమే

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం బలపనూరు ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న సి.లావణ్య ఇటీవల జరిగిన సాధారణ బదిలీలో భాగంగా కమలాపురం నియోజకవర్గంలోని కోగ టం గ్రామానికి బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్తున్నాను మంగళవారం హెడ్మాస్టర్ మురళీకృష్ణ, మోడల్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాజేశ్వర్ రెడ్డి, సురేందర్ ఆమెను దుశ్శాలువతో పూలహారంతో సత్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె చేసిన సేవలు గురించి కొనియాడారు. ఆమె స్థానంలోకి చిట్వేల్ మండలంలో ఉపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి రానున్నా రు.ఈ కార్య క్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ భాస్కర్ రెడ్డిని కలిసిన మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గ వైకాపా పార్టీ ఇంచార్జ్ వైయస్ భాస్కర్ రెడ్డి ని హైదరాబాదులో తన నివాసంలో మంగళవారం మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, వైసిపి సీఈసీ నెంబర్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా వైయస్ భాస్కర్ రెడ్డి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కనిగిరి నియోజకవర్గం రాజకీయ పలు విషయాలను ఆయనతో చర్చించారు.ఈ సందర్భం గా వైయస్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి పార్టీ అభివృదే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేసే రాబోవు రోజులలో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి ని చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వైసిపి పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి పార్టీ తరపున అండదండలు ఉంటాయని ఆయనకు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, బండి బాబు రెడ్డి తదితరులు ఉన్నారు.

## వైఎస్ మంజులరెడ్డికి డాక్టరేట్

ప్రజాభూమి,పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమీప బంధువు వైఎస్ మంజులరెడ్డికి గుంటూరు జిల్లా విజ్ఞాన్ యూనివ ర్శిటీ(వీఎస్ఎఫ్టీఆర్) గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. వైఎస్ మంజుల రెడ్డి ఇంగ్లీష్ లిటరేచర్లో నార్త్ ఈస్ట్ ఇండియా నుంచి ముగ్గురు రైటర్ను తీసుకుని ఈకోస్ అక్రాస్ జనరేషన్స్ అనే అంశంపై రీసెర్చ్ చేశారు.మన పూర్వీకులు ఎలా ఉండేవారు, ప్రస్తుతం మనం ఎలా ఉన్నాం, ఫ్యూచర్లో మన జనరేషన్ ఎలా ఉండబోతుంది. ఈ డిఫెరెన్స్ను ఎలా ఫిలప్ చేయాలి, తద్వారా గొడవలు, ఇతర అంశాల నివారణ ఎలా ఉండవచ్చుననే అంశాలపై వైఎస్ మంజులరెడ్డి, రీసెర్చ్ చేయడం జరిగింది. ఇందుకుగానూ విజ్ఞాన్ యూనివర్శిటీ ఆమెకి గౌరవ డాక్టరేట్ను ఈనెల 7వ తేదీన డిక్లరేషన్ చేయడం జరిగింది.

## మల్లెల గ్రామం లో రైతులకు మట్టి పరీక్ష పై అవగాహన కార్యక్రమం
### "భూమి మట్టి పరీక్షతో పంటల భవిష్యత్తు మారుతుంది!"

ప్రజాభూమి ప్రతినిధి,తొండూరు:



తొండూరు మండలం మల్లెల గ్రామం లో పంట భూములకు మట్టి పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులకు సూచిస్తూ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సందర్భంగా 2025 మట్టి పరీక్ష వివరాలు రైతులకు అందజేయడం జరిగింది.నిపుణులు మాట్లాడుతూ మట్టి ఆరోగ్యం తెలుసుకోవడం ద్వారా సరైన ఎరువుల వినియోగం, పంటల ఎంపిక మరియు ఉత్పాదకత పెంపు సాధ్యమవుతుందని తెలిపారు. రైతులు మట్టి పరీక్ష ఫలితాలను ఆధారంగా తీసుకొని, భూమి శక్తి మేరకు పంటలను సాగు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మర్రిపాటి నాగరాజు (ఏ.డి.ఏ – ఎమ్.ఎస్.టి.ఎల్), పి. పద్మజా, కె. సుచిత్ర (ఏ.ఓ), కె. రాజు (మండల వ్యవసాయ అధికారి – తొండూరు), ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, వెలుగు సిబ్బంది రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మ కృషి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి ప్రశంస


ప్రజాభూమి, ధర్మవరం



ఢిల్లీలో ఇటీవల జరిగిన ప్రధాని ధన ధాన్య యోజన మరియు సహజ వ్యవసాయ ధ్రువపత్రం కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం రాఘవంపల్లి గ్రామానికి చెందిన సహజ వ్యవసాయ రైతు మహిళ సాకే గంగమ్మ, అన్నమయ్య జిల్లాకు చెందిన సురం శ్రీదేవి తో కలిసి దేశ గర్వకారణమైన ఘనతను సాధించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని, భారతీయ సహజ వ్యవసాయ సంప్రదాయాన్ని ప్రతిబింబించే సామల చిత్రకళ, ఎద్దుల బండి ప్రతిరూపంతో సన్మానించారు. ఈ సత్కారం భారతదేశ సహజ వ్యవసాయ వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, సంప్రదాయాన్ని సంరక్షించే క్రమంలో జాతీయ సహజ వ్యవసాయ మిషన్ (ఎన్ ఎం ఎస్ ఎఫ్) ఆత్మను ప్రతినిధ్యం వహించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, గంగమ్మ ని అభినందిస్తూ %–% ప్రకృతి ముందుకు నడిపితే రైతులు ఎదుగుతారు, భారత్ అభివృద్ధి చెందుతుంది అని పేర్కొని, సహజ వ్యవసాయం పట్ల తన మద్దతును వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మంగళవారం రాఘవంపల్లి గ్రామానికి వెళ్లి గంగమ్మ ని దుశ్శాలువ కప్పి సన్మానించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ తో ఫోన్ ద్వారా మాట్లాడించి గంగమ్మ కి శుభాకాంక్షలు తెలిపారు. మీరు ధర్మవరం ప్రాంతానికి గర్వకారణం. మీరు చూపించిన సహజ వ్యవసాయ నిబద్ధత మరెందరికీ ప్రేరణ కావాలి. త్వరలోనే మీ ఇంటికి స్వయంగా వస్తాను అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ .. ధర్మవరం ప్రాంత రైతులు సహజ వ్యవసాయం దిశగా ముందుకు సాగడం ఆనందకర విషయం. ప్రధాన మంత్రి మోడీ స్వయంగా ప్రశంసించిన గంగమ్మ వంటి రైతులు మన ప్రాంతానికి గౌరవాన్ని తెచ్చిపెడుతున్నారు అన్నారు.

## ఆగుతున్న గ్యాస్ సరఫరా..!
### -ఇబ్బంది పడుతున్న వినియోగదారులు
### -ప్రత్యామ్నాయం లేకుండా చేసిన ఏజెన్సీ
### -లబో దిబోమంటున్న వినియోగదారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తమ వద్ద గ్యాస్ కనెక్షన్ తీసుకుంటే 24 గంటలు ఎక్కడా అంతరాయం లేకుండా గ్యాస్ సరఫరా చేయడంతో పాటు అదనపు రాయితీలు అందిస్తామని పట్టణంలో ఓ ప్రైవేట్ గ్యాస్ ఏజెన్సీ టీచర్స్ కాలనీతో పాటు పట్టణంలో వివిధ ప్రాంతాలలో భూగర్భ పైప్ లైన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. నిజమే కదా అని నమ్మి చాలామంది వినియోగదారులు ఇప్పటికే వాడుతున్న హెచ్.పి. ఇండియన్ గ్యాస్ కనెక్షన్లను తొలగించుకొని నిత్యం గ్యాస్ సరఫరా పైప్ లైన్ ద్వారా గ్యాస్ కనెక్షన్లను తీసుకున్నారు. ఉన్న గ్యాస్ కనెక్షన్లను తొలగించుకొని నిత్యం సరఫరా అవుతుందన్న నమ్మకంతో పైప్ లైవ్ ద్వారా తీసుకున్న గ్యాస్ కనెక్షన్ లో గ్యాస్ సరఫరా కాక రెంటికి చెడ్డ రేవడిలా వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై వినియోగదారులు ఏజెన్సీ నిర్వాహకులను గ్యాస్ సరఫరా కావడం లేదని ఫిర్యాదులు చేస్తే వారు చెప్పే మాట ఒక్కటే... గ్యాస్ పైప్ పగిలి లీకేజీ అవుతోందని, దీంతో గ్యాస్ సరఫరా ఆపేశామని చెబుతున్నట్లు వినియోగదారుల పేర్కొంటున్నారు. ముఖ్యంగా పిల్లలు పాఠశాలకు వెళ్లే సమయంలోనే గ్యాస్ సరఫరా నిలిచిపోతుండటంతో పిల్లలకు అల్పాహారం సిద్ధం చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతున్నారు. ప్రత్యామ్నాయం చేసుకోవడానికి వీలు లేకుండా ఏజెన్సీ నిర్వాహకులు గ్యాస్ స్టవ్, గ్యాస్ సరఫరా అవుతున్న పైప్ కు నేరుగా కనెక్షన్ ఇవ్వడంతో సాధ్యం కావడం లేదని వినియోగదారులు పేర్కొంటున్నారు. ప్రకృతి సిద్ధంగా దొరికే కట్టెలను కాదనుకుని, సమాచారం ఇచ్చిన వెంటనే సిలిండర్ ఇంటి వద్దకే సరఫరా చేసి ఏజెన్సీని సైతం వదులుకూని పైప్ లైన్ ద్వారా గ్యాస్ కనెక్షన్ తీసుకోవడంతో పెనం మీద నుంచి పొయ్యిలోకి పడినట్లు ఉందని వినియోగదారులు వాపోతున్నారు. గ్యాస్ సరఫరాలలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏజెన్సీ పై అధికార యంత్రాంగం శాఖ పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు గ్యాస్ సరఫరా ఆగిపోయిన వెంటనే చర్యలను ఏర్పాటు చేసే విధంగా ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## టిడిపి మండల కన్వీనర్ ను సన్మానించిన జనసేన పార్టీ నాయకులు చలపతి



ప్రజాభూమి, వేంపల్లె

తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండల కన్వీనర్ గా ఎన్నికైనా సింగారెడ్డి రామముని రెడ్డిని, టిడిపి పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైనా నామా వేమకుమార్ లను, ఇడుపులపాయ జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ రామముని రెడ్డి, వేమకుమార్ ల నాయకత్వంలో వేంపల్లె మండలంలో టిడిపి పార్టీ మరింత బలపడుతుందనే విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి నడిపించాలని మండల కన్వీనర్ రామముని రెడ్డిని, జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి కోరారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ సింగారెడ్డి రామముని రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి సాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. స్థానిక సమస్యలపై దృష్టి సారించి తాగునీరు, విద్యుత్, రైతు సంక్షేమం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామనీ, మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం మా ప్రధాన ధ్యేయం అని తెలిపారు.

## కొనసాగుతున్న సబ్సిడీ శనగ విత్తన పంపిణీ

ప్రజాభూమి, ఆలూరు ప్రతినిధి (చిప్పగిరి):




రబీ సీజన్లో మండల పరిధిలో శనగ పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసిన శనగ విత్తనాలను ఆయా రైతు సేవ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ మంగళవారం 'ప్రజాభూమి' ప్రతినిధితో మాట్లాడారు. చిప్పగిరి మండలానికి మొత్తం 3500 క్వింటాళ్ల సబ్సిడీ శనగ విత్తనాలు మంజూరయ్యాయన్నారు. ఇప్పటివరకు మండల కేంద్రంలోని చిప్పగిరి రైతు సేవా కేంద్రంలో 300 క్వింటాళ్లు, ఏరూరు రైతు సేవ కేంద్రంలో 200 క్వింటాళ్లు, బెల్డోన రైతు సేవ కేంద్రంలో 200 క్వింటాళ్లు, నేమకల్లు రైతు సేవ కేంద్రంలో 200 క్వింటాళ్లు, నగరడోన రైతు సేవ కేంద్రంలో 200 క్వింటాళ్లు, రామదుర్గం రైతు సేవ కేంద్రంలో 200 క్వింటాళ్లు, గుమ్మనూరు రైతు సేవ కేంద్రంలో 100 క్వింటాళ్లు, దేగల హాల్ రైతు సేవ కేంద్రంలో 50 క్వింటాళ్లు, దౌల్తాపురం రైతు సేవ కేంద్రంలో 50 క్వింటాళ్ల చొప్పున సబ్సిడీ శనగ విత్తన పంపిణీ జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన సబ్సిడీ శనగ విత్తన ధర ఒక క్వింటాలు రూ.7800 ఉండగా.. సబ్సిడీ రూ.1950 పోను రైతు తన వాటా కింద రూ.5850 చెల్లించాల్సి ఉంటుందని ఆమె వివరించారు.ఒక్కో రైతు కు ఎకరాకు 20 కిలోల చొప్పున 5 ఎకరాల వరకు రెండు క్వింటాళ్ల చొప్పున సబ్సిడీపై శనగ విత్తనం పంపిణీ చేస్తామన్నారు. అవసరమైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా సుప్రీం హీరో సాయిధరమ్ తేజ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



గుంతకల్లు పట్టణంలో జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కార్యదర్శి, సాయిధరమ్ తేజ యువత అధ్యక్షుడు పవర్ శేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం సుప్రీం హీరో సాయిధరమ్ తేజ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక బాధ్యతతో పవర్ శేఖర్ మిత్ర బృందం ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్లు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు కురుబ పురుషోత్తం, చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు పామయ్య, రామకృష్ణ, గాజుల రాఘవేంద్ర, కథల వీధి అంజి, సుబ్బయ్య, అమర్, హెచ్ పి సి శేఖర్, మంజు, పరశురాం, ముద్దలాపురం ప్రసాద్, శివ, శివ కుమార్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## హథిరాం బాబాజీ బర్సి సమ్మేళన మహోత్సవానికి తరలిన సేవాలాల్ జ్యోతి

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:




ఈనెల 18, 19 వ తేదీల్లో తిరుపతిలోని హథిరాం బాబాజీ బర్సి సమ్మేళనానికి గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి మండలం, చెర్లోపల్లి గ్రామంలో వెలసిన బంజారాల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సేవాఘడ్ నుండి మంగళవారం ఉదయం సేవాలాల్ జ్యోతి బయలుదేరింది. ఈ మేరకు శ్రీ సంత్ సేవాలాల్ మహా రాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గణపతి స్వామి(గురూజీ) నేతృతంలో సేవఘడ్ లో మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు హోమం నిర్వహించిన అనంతరం గణపతి స్వామి (గురూజీ)సేవాలాల్ జ్యోతిని తీసుకొని తిరుపతికి బయలుదేరారు. సేవఘడ్ నుండి బయలుదేరిన ఈ జ్యోతి గుంతకల్లు మండలం గుండాల తాండ, పులిగుట్టపల్లి తండ మీదుగా తాడిపత్రి, కడప, అన్నమయ్య జిల్లాలోని పలు తండాలలో ప్రవేశించి ఈనెల 18వ తేదీ ఉదయానికల్లా తిరుపతిలోని హథిరాం బాబాజీ మఠానికి చేరుకుంటుందని సేవాలాల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు.మంగళవారం సేవఘడ్ లో జరిగిన ప్రత్యేక హోమం, పూజా కార్యక్రమాల్లో శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు భూక్య వెంకటరమణ నాయక్, హథిరాం బాబాజీ కమిటీ సభ్యులు దాడి కృష్ణ నాయక్, నారాయణ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వామ్మో వయ్యారి భామ



అయినవిల్లి, ప్రజా భూమి ప్రతినిధి :

అదిగో వయ్యారిభామ అనగానే ఆ అమ్మాయి ఎక్కడ ఎక్కడ అని తిరిగి చూస్తారు. అలాగే "వయ్యారి భామ నీ హంస నడక" అంటూ భావకవిత్వం సైతం సినిమాలో పాట రూపంలో వయ్యారిభామ పై వచ్చింది. అయితే ఓ వయ్యారి భామను చూస్తే మాత్రం అయ్యబాబోయ్ అని దూరంగా జరుగుతారు. మరి ఎవరా వయ్యారిభామ ఎవరా అనుకుంటున్నారా.. ఇప్పుడు చెప్పుకుంటుంది అమ్మాయి గురించి కాదు. అది ఒక మొక్క. మొక్క అంటే ఆషా మాషి మొక్క కాదు. దాని పేరు వింటేనే రైతుల గుండెల్లో గుబులు పుడుతోంది.. అసలు ఈ వయ్యారి భామ మొక్క ఏంటి, దానివల్ల రైతులు ఎందుకు భయపడుతున్నారు ఇప్పుడు తెలుసుకుందాం.

చిన్న పిల్లల ముక్కుపుడక

వయ్యారిభామ అనేది ఓ కలుపు మొక్క. దీని పూలు ఆకర్షణీయంగా ఉంటాయి. వజ్రంలా తెల్లవిగా పూస్తాయి. పిల్లలు ఆడుకునే సమయంలో వీటిని కోసి ముక్కును తుడి చేసి ముక్కుపుడుకలా పెట్టుకునేవారు. తడి ఆరే వరకు ముక్కుపుడుక అందంగా కనిపిస్తుంది. మొదలు , కొమ్మలు అన్నీ సన్నగా , ఆకులు చామంతి చెట్టు ఆకులను పోలి ఉంటాయి. గాలి కి ఈ మొక్క అటు ఇటూ ఊగుతుంటే దాని వయ్యారం గట్టుపై గడ్డి మోపుతో వెళ్లే మగువ నడకలా ఉంటుంది.. అందుకే మన తెలుగు వారు దీనికి వయ్యారి భామ అని పేరు పెట్టారు. వాస్తవానికి ఇది ఒక కలుపు మొక్క. దీని వల్ల ప్రతియేటా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ కలుపు మొక్కను ఎన్ని రకాలుగా అంతమొందించాలని చూసినా మళ్లీ ఎక్కడో ఒకచోట ఏదో ఒక మూలన పుట్టుకు వస్తూనే ఉంది. దీన్ని పార్థీనియం మొక్క అంటారు. అయితే మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రం రైతులు దీనిని వయ్యారి భామ అని అంటారు. ఈ మొక్క అన్ని భాగాల్లో పార్థినిస్ అనే విష పదార్థం ఉండుట వలన మనుషులకే గాక పశువులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఈ మొక్క వ్యవసాయంలో సుమారు 40 శాతం వరకు పంటని నష్టపరుస్తుంది. ఈ కలుపు మొక్క ఎక్కువగా పంట పొలాలు, బంజరు భూముల్లో, ఖాళీ ప్రాంతాలలో, రోడ్లకు ఇరువైపులా, అటవీ ప్రాంతాల్లో కనిపిస్తుంది.

మన దేశానికి ఎలా వచ్చిందంటే..

ఈ మొక్క అమెరికాకు చెందిన మొక్క అని చెబుతారు. విదేశీయులు క్రోటన్ మొక్క కుండీలో ఇక్కడకు తీసుకువచ్చారని చెబుతారు. మరికొందరు సుమారు 70 సంవత్సరాల క్రితం గోధుమ విత్తనాల దిగుమతి ద్వారా భారతదేశంలోకి ప్రవేశించిందంటారు.. ఇది సుమారు రెండు మీటర్ల ఎత్తు పెరిగి, ఆకులు చీలికలతో కూడి వాటిపై రోమాల వంటి సన్నని నూగుతో శాకోప శాఖలుగా విస్తరించి ఉంటుంది. మొలకెత్తిన నాటి నుంచి నాలుగు నుంచి ఆరు వారాల్లోనే పూత దశకు చేరుకుని 10 వేల నుంచి 25 వేల వరకు విత్తనాలను ఉత్పత్తి చేస్తుంది. దీని విత్తనాలు గాలిలో సుమారు మూడు కిలోమీటర్ల వరకు వ్యాపిస్తాయి.

మొక్కల వలన కలిగే ఆరోగ్య సమస్యలు

ఈ మొక్కల పుప్పడి వలన మనుషులు చాలా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. ముఖ్యంగా శ్వాసకోశ వ్యాధులు, తామర లాంటి చర్మవ్యాధులు, విష జ్వరాలు, ఉబ్బసం పుప్పుడిని పేల్చడం ద్వారా జలుబు కళ్ళు ఎర్రబడటం, కళ్ళ వాపులు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అలాగే పశువుల్లో సైతం ఈ వయ్యారిభామ కలుపు మొక్క తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా పశువులకు ఊపిరితిత్తుల వ్యాధులు, తీవ్ర జ్వరం, అలాగే వెంట్రుకలు రాలిపోవడం, పాల ఉత్పత్తి తగ్గి బరువు కూడా తగ్గిపోతాయి. సాధారణంగా వీటిని పశువులు తినవు కొన్ని సందర్భాల్లో గడ్డితో పాటు వాటి శరీరాల్లోకి ప్రవేశించటం వల్ల అవి అనారోగ్య బారిన పడతాయి.

పర్యావరణానికి పెను సవాల్

రైతులు ఈ మొక్కలు నిర్మూలించటానికి ప్రతి యేటా చాలా శ్రమిస్తారు. వీటిని పీకి పడేస్తే అవి చనిపోవు. విత్తనాలు రాలి మళ్లీ మొలకెత్తుతాయి. అందుకే ఎటువంటి రసాయనాలు వాడిన వాటి నిర్మూలన అంతంత మాత్రమే. ఈ మొక్కను పీకిన తరువాత ఎండబెట్టి తగలబెడితేనే తప్ప వీటికి మరణం లేదు. క్రమం తప్పకుండా రైతులు ఎక్కడ కనిపించినా వేర్లతో సహా పీకి తగలబెట్టడమే ఈ సమస్యకు పరిష్కారమని చెబుతున్నారు.ఎంత అందమైన మొక్క అయినా ఇది విషతుల్యమైనది కావటం, దీని భాగాలు మనుషులకు, పశువులకు హానికలిగించేవి కావటంతో దీనిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం. కంటికి ఇది కనిపిస్తే పూత రాకముందే పీకి కాల్చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పోషణ్ మహా 2025 ప్రచార కార్యక్రమం

### ఉత్తమ తల్లితండ్రులకు సత్కారం

ప్రజాభూమి ప్రతినిధి,నర్సీపట్నం:




సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విటమిన్ ఎంజిల్స్ సంస్థ సహకారంతో రాష్ట్రీయ పోషణ్ మహా 2025 కార్యక్రమంపై గ్రామీణ యువతీ యువకులకు అవగాహన కార్యక్రమాలు గత 10 రోజులుగా గొలుగొండ ఎస్సీ, బీసీ కాలనీ చిన్నయ్యపాలెం కళ్యాణపు లోవ, కుంజుర్తి, ఎర్రవరం, ఏనుగు తుని, చింతలపాలెం, నర్సింగబిల్లి, వెదుళ్లపాలెం, చీమలపాడు, ధర్మవరం, చిటిబట్ల ఆగ్రహారం, న్యాయంపూడి గ్రామాలలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల తల్లి తండ్రులకు పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించినట్లు సమిద సంస్థ కార్యదర్శి డి వీరభద్రరావు తెలిపారు.గర్భిణి సమయంలో పౌష్టికాహారం ప్రాముఖ్యత అప్పుడే పుట్టిన బిడ్డకు 6 నెలల వరకు తల్లి పాలు ప్రాముఖ్యత వ్యాధి నిరోధక టీకాలు విటమి ఏ, డి వార్మింగ్ సప్లిమెంట్స్ వాటి ప్రాముఖ్యత ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ఇతర అంశాలపై తల్లితండ్రులకు అవగాహన కల్పించి అనంతరం పిల్లల తల్లితండ్రులలో వారికున్న అవగాహన పిల్లల పట్ల వారు చూపించే శ్రద్ధ ఇవన్నీ పరిశీలించి ఉత్తమ తల్లితండ్రులుగా ఎంపిక చేసి వారిని సమావేశంలో సత్కరించినట్లు సమిద సంస్థ కార్యదర్శి డి. వీరభద్రరావు తెలియజేశారు.కార్యక్రమం లో అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది సమిద సంస్థ బోర్డ్ మెంబర్ నల్లి కల్యాణ్, సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ లగుడు వరహాల బాబు, సిబ్బంది కర్రి నాగేశ్వరరావు, మడగల అశ్వని, లక్ష్మి, కిడారి లక్ష్మీ, శెట్టి సంధ్యారాణి, జగతా సాయి, చలపాక ప్రశాంతి, చందక బాల నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ప్రజల శాస్త్రవేత్త - భారత ప్రేరణా పురుషుడు

### ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినం సందర్భంగా...

ప్రజాభూమి, ముదిగుబ్బ




అక్టోబర్ 15న భారతదేశం తన అత్యంత గొప్ప శాస్త్రవేత్తల్లో ఒకరైన, మాజీ రాష్ట్రపతి, "మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా"గా పేరుగాంచిన డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం జన్మదినాన్ని జాతీయ స్థాయిలో "యువ దినోత్సవం"గా జరుపుకుంటుంది.1931 అక్టోబర్ 15న తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం అనే చిన్న పట్టణంలో జన్మించారు. పేద కుటుంబంలో పుట్టి, కష్టపడి చదువుకున్న ఆయన విద్యపై, క్రమశిక్షణపై గొప్ప ఆసక్తి కనబరిచారు. శాస్త్రవేత్తగా అద్భుత సేవలు: ఇస్రోలో పనిచేస్తూ ఎస్ఎల్వి–3 రాకెట్ విజయవంతంగా ప్రయోగించారు. దేశ రక్షణ రంగంలో అణ్వాయుధ ప్రయోగాల్లో కీలక పాత్ర పోషించారు."అగ్ని", "పృథ్వి" వంటి క్షిపణి ప్రాజెక్టులకు మార్గదర్శకుడిగా నిలిచారు.

2002 నుండి 2007 వరకు భారత రాష్ట్రపతిగా సేవలు అందించారు. ప్రజలతో, విద్యార్థులతో మమేకమై "పీపుల్స్ ప్రెసిడెంట్"గా పేరు తెచ్చుకున్నారు."డ్రీమ్ బిగ్ %–% థింక్ బిగ్ %–% అచీవ్ బిగ్" అనే ఆయన సందేశం తరతరాల యువతకు మార్గదర్శకం."ఇగ్నైటెడ్ మైండ్స్", "వింగ్స్ ఆఫ్ ఫైర్" వంటి పుస్తకాలు లక్షల మందిని ఉత్తేజపరిచాయి.

2015 జూలై 27న ఐఐఎమ్‌షిల్లాంగ్‌లో ఉపన్యాసం ఇస్తూ తుదిశ్వాస విడిచారు.

ఆయన మరణం కూడా విద్యార్థుల మధ్యే జరిగింది. విద్య పట్ల ఆయన నిబద్ధతకు ఇది సాక్ష్యం. అబ్దుల్ కలాం కలలతో జీవించినవారు, కలలను నిజం చేసే శక్తిని విద్యార్థులు, ప్రజల్లో నింపారు. ఆయన స్ఫూర్తి ప్రతీ భారతీయ యువకుడిలో "నిన్ను నువ్వు నమ్ము %–% దేశాన్ని నమ్ము" అనే భావనను నాటింది.

## హంద్రీనీవాతో రాయలసీమకు జలసిరి

**హంద్రీనీవా పరిధిలో 517 ట్యాంకులకు, 299 కృష్ణాజలాలతో నింపాము**

**వైకాపా 5 ఏళ్లలో చేయలేనిది సంవత్సరంలోనే చేసి చూపించాం**

**సకాలంలో హంద్రీనీవా పనులు పూర్తి చేసిన అధికారులకు అభినందనలు**

**జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి,కర్నూలు:

హంద్రీనీవా ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని మొత్తం 517 చెరువులకు గాను 299 చెరువులని కృష్ణాజలాలతో నింపామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. హంద్రీ నీవా నీరుతో చెరువులు నింపే కార్యక్రమానికి సంబంధించి కర్నూలు ఇరిగేషన్ సిఈ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారాయన. హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు సకాలంలో పూర్తి చేసిన అధికారులను అందరినీ మంత్రి నిమ్మల రామానాయుడు అభినందించారు. చివరన ఉన్న కుప్పం వరకు కృష్ణాజలాలు తరలి వెళ్ళడంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. రాయలసీమకు గుండెకాయ అయిన హంద్రీనీవా ప్రాజెక్ట్ ని గత ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం ఆటకెక్కించింది అన్నారు. ఆ ప్రభుత్వం ఐదేళ్లలో చేయనిది, కూటమి ప్రభుత్వం సంవత్సరంలో చేసి చూపించిందని రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లన్ని 961 టిఎంసిల సామర్థ్యం ఉంటే 844 టీఎంసీలతో వాటిని నింపగలిగామన్నారు. అంటే 87.86% నీటిని నిల్వ చేయగలిగామని వివరించారు. అలాగే రాయలసీమలోని మొత్తం 38 నియోజకవర్గాల పరిధిలో హంద్రీనీవా ప్రాజెక్టు కాలువలు విస్తరించి ఉన్నాయి అన్నారు. ఈ కాలువలకు అనుబంధంగా 517 చెరువులు ఉన్నాయి. వీటిలో 174 చెరువులు పూర్తిగా, 125 చెరువులు పాక్షికంగా అంటే మొత్తం 299 చెరువులు నింపగలిగామన్నారు. మిగిలినవి ప్రాధాన్య క్రమంలో ఫిబ్రవరి మాసానికల్లా నింపుతామన్నారు. ఈ కారణంగా ప్రస్తుతం రాయలసీమ చెరువుల్లో జలసిరి తాండవిస్తోందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్న ఆయన ఆశయం మేరకు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నామన్నారు. ప్రతిష్టాత్మకమైన హంద్రీనీవాకు రూ 3,850 కోట్ల రూపాయలు వెచ్చించడమే గాక 738 కిలో మీటర్లు కృష్ణమ్మ జలాలను కుప్పం వరకు తీసుకెళ్లడం ఒక చరిత్రగా మంత్రి అభివర్ణించారు. ప్రతి నియోజకవర్గంలో ఉన్న చెరువులను నింపే బాధ్యతను, పర్యవేక్షణను ఇరిగేషన్ అధికారులతో పాటు, రెవెన్యూ అధికారులకు కూడా అప్పగించినట్లు రామానాయుడు పేర్కొన్నారు. ఇందులో భాగంగా అక్కడున్న కలెక్టర్లు, తహసిల్దార్లు, వీఆర్వోలు వరకు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు అవుతారని ఆయన స్పష్టం చేశారు.

ఈ ఆనంద సమయంలో రాయలసీమ ప్రజలు గత ప్రభుత్వ పనితీరుకు, కూటమి ప్రభుత్వ పనితీరుకు మధ్య వ్యత్యాసాన్ని గమనించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో సినిమా సెట్టింగులు, అద్దె ట్యాంకర్లు, అద్దె గేట్లు, బెంగళూరు నుంచి పూలు తెప్పించి నీటి వనరుల ప్రారంభోత్సవాలు నిర్వహించిన సంగతి, జగన్ హెలికాప్టర్ ఎక్కే సమయానికి ఆ నీరు ఆవిరి అయిపోయిన సంగతి అందరికీ గుర్తుండే ఉంటుందని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. రాయలసీమ ముద్దుబిడ్డనని చెప్పుకునే జగన్ రాయలసీమ ప్రాజెక్టులకు తీరని ద్రోహం చేశాడని రామానాయుడు విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పింది చేస్తున్నారు. చేసిందే చెబుతున్నారు. వాస్తవాలన్నీ ప్రజలు కళ్ళారా చూసే విధంగా ఈ ప్రభుత్వ పనితీరు పారదర్శకంగా ఉన్న సంగతి గమనించాలని రామానాయుడు విజ్ఞప్తి చేశారు.

హంద్రీనీవా ప్రాజెక్టు రెండోదశగా మడకశిర బ్రాంచ్ కాలువ పనులు అన్నీ పూర్తి చేసి హిందూపురం, మడకశిర, పెనుగొండ నియోజవర్గాలకు నీరుస్తామన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి 400 కిలోమీటర్ల నుంచి 554 కిలోమీటర్ల వరకు అంటే అడివిపల్లి రిజర్వాయర్ నుంచి నీవా, అక్కడ నుంచి తిరుపతి కళ్యాణి డ్యామ్ వరకు అతి త్వరలో నీరు తీసుకెళ్లాలనేది ముఖ్య మంత్రి ఆశయంగా రామానాయుడు స్పష్టం చేశారు. తద్వారా రాయలసీమను రతనాల సీమ చేయాలని కూటమిలోని తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీలు కృత నిశ్చయంతో ఉన్నట్లు మంత్రి మరోసారి చెప్పారు.ఈసమీక్ష సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, ప్రాజెక్టు సిఈలు కబీర్ భాషా నాగరాజు, ఎస్ఈలు, ఈఈలు, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వడ్డెర్లందరూ సంఘటితమైతేనే.. అన్ని విధా లా అభివృద్ధి సాధ్యం

### - ఓసిసిఐ రాష్ట్ర అధ్యక్షురాలు దేరంగుల లక్ష్మీదేవి పిలుపు

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి :



వడ్డెర్ల కులస్తులందరూ సంఘటితమైతేనే అన్ని రంగాల్లోనూ రాణించేందుకు సాధ్యమవుతుందని ఓడి కమ్యూనిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ( ఓసిసిఐ) రాష్ట్ర అధ్యక్షురాలు దేరంగుల లక్ష్మీదేవి పిలుపునిచ్చారు. ఈ మేరకు గుంతకల్లు పట్టణంలోని దోనిముక్కల రోడ్డులో నిర్మాణంలో ఉన్న వడ్డెర్ల కమ్యూనిటీ భవనంలో మంగళవారం ఆ కులస్తుల నియోజకవర్గ స్థాయి ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన వారిని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో కీలకంగా ఉన్న వడ్డెర్ల కులస్తులను ప్రభుత్వాలు, పాలకులు పట్టించుకోవడంలేదని ఆమె విచారం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అన్ని రాజకీయ పార్టీలు కల్లి బొల్లి కబుర్లు చెబుతూ ఓట్లు దండుకొని అనంతరం గద్దెనెక్కాక వడ్డెర్ల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని విమర్శించారు. అందుకే వడ్డెర్లందరూ సంఘటితమైతేనే ప్రభుత్వాలు, పాలకుల మెడలు వంచి అన్ని రంగాల్లోనూ రాణించేందుకు వీలవుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం వడ్డెర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డే మంజుల మునిస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నప్పటికీ నేటికీ వడ్డెర్లకు సముచితస్థానం లభించడం లేదన్నారు. అధికారంలోకి వస్తున్న వివిధ రాజకీయ పార్టీలు తమ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాక వడ్డెర్ల రాజకీయ ఎదుగుదలకు సహకరించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వడ్డెర్లను గుర్తించి రాజకీయ పదవులను గానీ, నామినేటెడ్ పదవులను గాని కేటాయించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఓసిసిఐ రాష్ట్ర కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్( గుత్తి పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి)మాట్లాడుతూ వడ్డెర్లందరూ ఐకమత్యంగా ఉంటూ ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడం ద్వారా సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో ఆనంద్ (ఆత్మ కమిటీ మాజీ చైర్మన్, రామగిరి), సుధాకర్ (గుంతకల్లు మండలం టిడిపి బీసీ సెల్ కార్యదర్శి, పాత కొత్తచెరువు), మనోజ్ కుమార్ (బిజెపి జిల్లా కార్యదర్శి, పామిడి), ఆర్. కె. రవికుమార్ (టిడిపి బీసీ సెల్ నాయకులు, కొండాపురం), సుబ్బరాయుడు (గుంతకల్లు మండలం వడ్డెర సంఘం నాయకులు) తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం తయారుచేసినా.. నిల్వ ఉంచినా పిడి యాక్ట్

### -చిలమత్తూరు మండలంలో ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కల్తీ మద్యాన్ని తయారుచేసినా, నిలువ ఉంచినా అలాంటి వారిపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య పేర్కొన్నారు. మంగళవారం హిందూపురం పట్టణంలో ఉన్న మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లలో ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య మద్యాన్ని శాంపిల్స్ సేకరించారు. అదే విధంగా చిలమత్తూరు మండలంలో ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు చేపట్టారు. దీనికి సంబంధించి సీఐ లక్ష్మీ దుర్గయ్య వివరాలను వెల్లడించారు. పట్టణ వ్యాప్తంగా మద్యం దుకాణదారులు, బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు కల్తీ మద్యాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారిపై శాఖాపరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. దీనికోసమే దుకాణాల్లో శాంపిల్ సేకరించి ల్యాబ్ కు పంపడం జరుగుతుందన్నారు. మద్యం దుకాణదారులకు ఎవరైనా తక్కువ ధరకు మద్యాన్ని సరఫరా చేస్తామని ముందుకు వస్తే అలాంటి వారి వివరాలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అదే విధంగా ఎక్సైజ్ ఎస్ఐలు పృథ్విరాజ్, ఫారూఖ్, నారాయణ స్వామి ల ఆధ్వర్యంలో చిలమత్తూరు మండలంలో విస్తృత దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో మండల పరిధిలోని మొరసలపల్లి క్రాస్ వద్ద ఒక వ్యక్తి నుండి కర్ణాటక రాష్ట్రానికి చెందిన హైవార్డ్స్ 48 టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకొని వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. కోడూరు తోపు వద్ద లైసెన్స్ లేని పది లీటర్ల కల్లు కలిగి ఉన్న వ్యక్తిని అరెస్టు చేసి, కల్లును సీజ్ చేశామన్నారు. ఈ దాడులలో వీరితోపాటు హెడ్ కానిస్టేబుల్స్ నరసింహ, వెంకటేష్, రమణ, సతీష్, కానిస్టేబుల్స్ అంజి, రవీంద్ర, కుమార్, రంగధామా, శివ, సుధాకర్ రెడ్డి, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నట్లు వివరించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తి పడిపోయిన విషయాన్ని కొంతమంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలన చేసి పడిపోయిన అతన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోలీసులు ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మృతిని వివరాలు తెలిస్తే వన్ టౌన్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సీఐ రాజగోపాల్ నాయుడు సూచించారు.

## దేవర కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ప్రజాభూమి, ఆలూరు ప్రతినిధి (చిప్పగిరి):



గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తన స్వగ్రామం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం గుమ్మనూరు గ్రామంలో మంగళవారం జరిగిన పెద్దమ్మతల్లి ఇంటిదేవర కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎర్రిస్వామి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఆయన సోదరులు దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, గుమ్మనూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో మాన్సూన్ సీజన్ నేపథ్యం అందుబాటులో ఇంకా 8.19 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక

## ఇసుక లభ్యతపై ప్రజల అభిప్రాయాలపై నివేదిక ఇవ్వాలి.. జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఆదేశాలు - కలెక్టర్ కీర్తి చేకూరి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఇసుక ఆపరేషన్లలో పారదర్శకత, చట్టబద్ధత తప్పనిసరి అని, ప్రజల సంతృప్తి కోసం అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తో కలిసి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక లభ్యతకు ఎటువంటి ఇబ్బందులు లేవని, నిర్మాణ పనుల కోసం అవసరమైన ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద సమృద్ధిగా అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లా పరిధిలో 29 స్టాక్ పాయింట్లలో మొత్తం 9,96,736 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉండగా, ఇప్పటివరకు 5,20,397 మెట్రిక్ టన్నులు వినియోగమయ్యాయి. ప్రస్తుతం 4,76,339 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని వివరించారు. ఇతర జిల్లాలకు కేటాయించిన 8 స్టాక్ పాయింట్లలో 3,92,434 మెట్రిక్ టన్నులలో 49,914 ఎమ్.టి. వినియోగమై, ఇంకా 3,42,520 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గోదావరి నదిలో నీటి స్థాయిలను దృష్టిలో ఉంచుకొని, తదుపరి ఆదేశాల వరకూ ఓపెన్ రీచ్‌లలో డీ%-%సిల్టేషన్ త్రవ్వకాలకు అనుమతులు ఇవ్వబడవు అని పేర్కొన్నారు. అయితే నిర్మాణ పనుల అవసరాలకు తగినంత ఇసుక లభ్యత ఉందని స్పష్టం చేశారు. జిల్లాలోని 66 రీచ్‌లలో 14 ఓపెన్ రీచ్‌లు (మాన్యువల్) ద్వారా 9,60,012 ఎమ్.టి. అనుమతులు ఇవ్వబడ్డాయని, అందులో ఇంకా 1,68,850 ఎమ్.టి. అందుబాటులో ఉందన్నారు. 9 ఓపెన్ సాండ్ రీచ్‌లు (సెమీ మెకనైజ్డ్) లో 53,55,540 ఎమ్.టి. లలో 39,90,893 ఎమ్.టి. ఇంకా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాన్సూన్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జూన్ 1 నుండి అక్టోబర్ 15 వరకు త్రవ్వకాలు నిలిపివేయబడ్డాయని, ఆమేరకు గతంలో ఉత్తర్వులు జారీ చెయ్యడం జరిగిందనీ తెలిపారు. ప్రస్తుతం వరద నీటి స్థాయిలు తగ్గిన వెంటనే త్రవ్వకాలు తిరిగి ప్రారంభించనున్నట్లు , ఆ మేరకు మార్గదర్శకాలు అనుసరించి అనుమతులు ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. 4 లక్షల క్యూసెక్కుల కంటే తక్కువ నీటి నిల్వ ఉన్నప్పుడు మాత్రమే త్రవ్వకాలకు అనుమతి ఇవ్వబడు తుందని ఇరిగేషన్ అధికారులు వివరించారు. మాన్సూన్ తర్వాత సాండ్ ఆపరేషన్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు, ఇతర జిల్లాల అనుభవాలనుంచి ఉత్తమ పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. చట్టబద్ధమైన అనుమతులు ప్రాసెస్‌ను వేగవంతం చేయాలని, అన్ని దశలకీ ప్రాధాన్యత నివ్వాలని ఆదేశించారు. పట్టా ల్యాండ్లలో డీకాస్టింగ్ త్రవ్వకాలు అధికారుల పర్యవేక్షణలో, ఎన్.జి.టి. మార్గదర్శకాలకు అనుగుణంగా మాత్రమే జరగాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే క్రిటికల్ పాయింట్లపై సమగ్ర నివేదిక సమర్పించాలనీ, ప్రజల అభిప్రాయాలు (పెర్సెప్షన్ సర్వే ) పై వాస్తవ పరిస్థితులకు సంబంధించిన ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ఇసుక విక్రయ ధర నియంత్రణ, అక్రమ రవాణా కార్యకలాపాలు, అధిక లోడుతో రవాణా మరియు స్పిల్లింగ్ వంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. సాండ్ ట్రాన్స్‌పోర్ట్, త్రవ్వకాలు, డ్రెడ్జింగ్ ఆపరేషన్లను కట్టడి చేయాలని ఆమె సూచించారు. ఇప్పటివరకు 247 వాహనాలను బ్లాక్‌లిస్ట్ చేసి రూ.80 లక్షల జరిమానాలు విధించగా, 1,675 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేశామని అధికారులు వివరించారు. అదే విధంగా జిల్లాలో 35 డ్రెడ్జింగ్ బోట్లు, 27 సాధారణ బోట్లు, 3 ప్రొక్లైనర్లు గుర్తించి వాటిపై కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, అదనపు ఎస్పీ డి. మురళీ కృష్ణ, జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, ఆర్డీవోలు ఆర్. కృష్ణ నాయక్, రాణి సుస్మిత, పిసిబి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్. శంకరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్.ఇ. బి.వి. గిరి, గ్రౌండ్ వాటర్ డీడీ వై. శ్రీనివాస్, ఇరిగేషన్ డీఈ కె. ఆనంద్ బాబు, మైన్స్ శాఖ అధికారులు విఘ్నేష్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు రేపు (15,16) నన్నయలో ఆహార మహోత్సవ ప్రదర్శన

## బ్యానర్ ఆవిష్కరించి అకాడమిక్ ఈవెంట్స్ ప్రారంభించిన వీసీ ఆచార్య పి ప్రసన్న శ్రీ




ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో 15,16 తేదీలలో నిర్వహిస్తున్న ఆహార మహోత్సవ ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అన్నారు. మంగళవారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భవనం పై నుండి వరల్డ్ ఫుడ్ డే ఆహార మహోత్సవం 2025 బ్యానర్ ను వీసి ఆవిష్కరించి ఫుడ్ ఫెస్టివల్ కు సంబంధించిన అకాడమిక్ ఈవెంట్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ 15,16 తేదీల్లో ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఆసక్తి గలవారు వంటలు సిద్ధం చేసుకొని యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో ప్రదర్శించవచ్చునని చెప్పారు. ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికీ భాగస్వామ్య సర్టిఫికెట్లను అందిస్తామని తెలియజేశారు. ఆధునిక జీవితంలో ప్రపంచీకరణ ప్రభావంతో ఆత్మీయతలు, అనుబంధాలు మాయమై సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయని తరాల మధ్య సంబంధాన్ని చాటి చెప్పేందుకు చక్కని కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. మన సంప్రదాయాలను, ఆహారపు అలవాట్లను, వంటకాలను ఆరోగ్యకరమైన జీవితాన్ని, గోదావరి జిల్లా వంటల గొప్పతనాన్ని తెలియజేయాలనే ప్రయత్నం మెగా ఫుడ్ ఫెస్టివల్ లక్ష్యం అన్నారు. 1960 కి ముందు అమ్మమ్మ, నాన్నమ్మల నుండి వంటలు, 1980 కి ముందు వచ్చిన, తర్వాత వచ్చిన కొత్త కొత్త వంటలు, 2001 నుండి ఈమధ్య కాలంలో వచ్చిన కొత్త కొత్త ఆహారపు అలవాట్లు, వంటలు వీటన్నిటిని సమీక్షించేందుకు నన్నయ వర్సిటీ మెగా ఫుడ్ ఫెస్టివల్ వేదిక అవుతుందన్నారు. తర్వాత యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భవనంలో మెగా ఫుడ్ ఫెస్టివల్ కు సంబంధించి క్విజ్, డిబేట్, పోస్టర్ ప్రజెంటేషన్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు వివిధ కళాశాలల నుండి విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ప్రపంచ ఆహార భద్రతతో ఆహార నియంత్రణ పాత్ర వంటి అంశాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.పి. విజయనిర్మల, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య డి కళ్యాణి, అధ్యాపకులు ఎం ఎం కృష్ణవేణి, కె సింధుజ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి

## నైపుణ్యం తో మెరుగైన ఉద్యోగ అవకాశాలు సాధ్యం తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్‌లో "వికాస" ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన జాబ్ మేళాలో విఎంఎస్ (వాయుపుత్ర మానేజ్మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్) కంపెనీ తరపున ప్రాసెస్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల కోసం ఇంటర్వ్యూలో పాల్గొన్న 30 మందిలో 5 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం సాయంత్రం స్వయంగా ఆఫర్ లెటర్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూనైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యాలతో ప్రభుత్వం చేపట్టిన పథకాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన, న్యాక్, వికాస వంటి విభాగాల ఆధ్వర్యంలో నిరంతరం జాబ్ మేళాలు నిర్వహిస్తూ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగం రాకపోయిన అభ్యర్థులు నిరాశ చెందవద్దని, ఆయా కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టి, త్వరలోనే వారికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

"అవకాశాలు మన వద్దకు తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది," అని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను అభివృద్ధి చేసుకుంటూ, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కే. లచ్చారావు, వికాస్ స్టాఫ్ బాబు, వి ఎం ఎస్ కంపెనీ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం

## అధిక వసూళ్లపై కఠిన చర్యలు తప్పవు - అధికారులకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హెచ్చరిక.



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి

కొత్తపేట - కొత్తపేట మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. కార్యాలయం బయట ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. తన ప్రసంగంలో అధికారులు అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించాలని, తగ్గిన రేట్ల కంటే ఎక్కువగా వసూలు చేసే వ్యాపారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. వినియోగదారులకు తగ్గిన రేట్లు స్పష్టంగా కనిపించేలా ప్రతి షాపు వద్ద రేట్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారుల హితాన్ని దృష్టిలో ఉంచుకొని సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాయని చెప్పారు. వినియోగదారులు ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు ఉన్నప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1915 ద్వారా సంప్రదించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ బి. వెంకటేశ్వరరావు, కొత్తపేట గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు, వానపల్లి గ్రామ సర్పంచ్ పల్లి భీమారావు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మిద్దె ఆదినారాయణ, ఎండీఓ నరేష్, ముత్యాల బాబ్జి, గనిశెట్టి వీరేష్, కంఠం శెట్టి శ్రీనివాస్, పాలూరు సత్యానందం, ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అనుమతి లేని మద్యం విక్రయాలపై నిరంతరం దాడులు నిర్వహిస్తాం...

## తూర్పుగోదావరి జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ ఉన్నతాధికారి సిహెచ్ లావణ్య....



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రంగంపేట, కొవ్వూరు, నిడదవోలు, దేవరపల్లి, కోరుకొండ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్లకు మరియు జిల్లా ఎక్సైజు అధికారులకు వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వచ్చి నకిలీ మద్యం అరికట్టాలంటూ వినతిపత్రాలు అందజేశారనీ జిల్లా ఎక్సైజ్ ప్రోహిబిషన్ అధికారి సీహెచ్ లావణ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ విషయమై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ద్వారా వివరాలు తెలియ చేయడం జరిగింది. ప్రజారోగ్యం, సామాజిక శాంతి, భద్రత పరిరక్షణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని, అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలు, నాటుసారా, కల్తీ కల్లు, అనుమతిలేని మద్యం విక్రయ కేంద్రాలపై నిరంతర దాడులు నిర్వహిస్తూ, వాటిలో పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటూ ఉన్నామని ఆమె తెలియ చేశారు. జిల్లాలోని 7 ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లు, ఈఎస్ టాస్క్ ఫోర్స్, ఎన్ఫోర్స్మెంట్ టీములు సమన్వయంతో అన్ని A4 మద్యం షాపులు, బార్లు, పర్మిట్ రూములు, ఇండస్ట్రియల్ ఏరియాలు, పాడుబడ్డ భవనాలు, మారుమూల ప్రాంతాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం జరుగు తోందన్నారు . ఇప్పటి వరకు జిల్లాలో నకిలీ మద్యం తయారీ లేదా విక్రయాల కార్యకలాపాలు లేవని నిర్ధారిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నిరంతర పర్యవేక్షణలో, జిల్లాలోని 138 మద్యం దుకాణాలు మరియు 20 బార్లలో నాణ్యత తనిఖీలు జరుగుతున్నాయన్నారు. 16.10.2024 నుండి ఇప్పటివరకు 574 శాంపిళ్లు సేకరించి, రీజనల్ ప్రొహిబిషన్ %ఆ% ఎక్సైజ్ ల్యాబ్‌కు పంపగా, ఎక్కడా కల్తీ మద్యం ఆనవాళ్లు లభించలేదనీ లావణ్య తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో విడుదలైన ఏ పి ఎక్సైజు సురక్ష" యాప్ ద్వారా మద్యం కొనుగోలు చేసే వారు బాటిల్ మూతపై ఉన్న హీల్ ను స్కాన్ చేసి, అది నిజమైనదా లేక నకిలీదా తెల్చుకోవచ్చు. నకిలీదని అనిపించిన పక్షంలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 14405 కి సమాచారం అందించగలరనీ విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా నాటుసారాయి తయారీ, అక్రమ విక్రయాల అరికట్టడంలో ప్రజల సహకారం అత్యవసరం. అనుమానాస్పద మద్యం తయారీ లేదా రవాణా గురించిన సమాచారం ఉన్నపక్షంలో సమీప ప్రొహిబిషన్ %ఆ% ఎక్సైజ్ స్టేషన్‌కి లేదా టోల్ ఫ్రీ నంబర్ 14405 కి తెలియ జేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేసారు. అటువంటి సమాచారం ఇచ్చిన వారి వివరాలు విషయంలో గోప్యత పాటించడం జరుగుతుందని తెలియ చేశారు.

# ప్రత్తిపాడు బి.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో జీఎస్టీ పై విస్తృత అవగాహన వర్క్ షాప్

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సత్య ప్రభ



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు బీ.వి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో జీఎస్టీ 2.0 పై విస్తృత అవగాహన వర్క్‌షాప్ ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారవేత్తలు, మేధావులు పాల్గొని, జీఎస్టీ 2.0 కొత్త విధానం గురించి సవివరంగా చర్చించారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న మేధావులు తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ, జీఎస్టీ 2.0 ద్వారా వస్తు సేవల పన్ను తగ్గడం వల్ల మార్కెట్లో వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. దీని ఫలితంగా ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక చలనం మెరుగవుతుందని అన్నారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ, జీఎస్టీ 2.0 అమలుతో నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, ఔషధాలు, ఎరువులు, వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్ర వాహనాల ధరలు తగ్గుతాయని, ఇది సామాన్య ప్రజలకు భారీగా లాభం చేకూర్చే నూతన సంస్కరణగా నిలుస్తుందని అన్నారు. అలాగే, గత 15 రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా జీఎస్టీ 2.0 పై విస్తృత ప్రచారం చేస్తున్నామని, ప్రజలు కొత్త పన్ను విధానంపై సానుకూలంగా స్పందిస్తున్నారని అన్నారు. ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో ఇవేద దుకాణాలలో జీఎస్టీ 2.0 నూతన స్లాబ్ విధాన వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలని వ్యాపారవేత్తలకు సూచించారు. గ్రామీణ స్థాయిలో జీఎస్టీ 2.0 అమలు సక్రమంగా జరుగుతుందో లేదో పర్యవేక్షించే బాధ్యత స్థానిక అధికారులు మరియు పన్ను శాఖాధికారులపై ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ నూతన పన్ను విధానం విజయవంతమవుతుందని ఆమె నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమికి చెందిన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విఆర్ పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా బొర్రా నరేష్ కుమార్



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా బొర్రా నరేష్ కుమార్ ను ఎన్నుకున్నట్లు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం ప్రకటించి, ఆయనకు శాలువ కప్పి, పూలమాలవేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ ఆదేశాలు మేరకు నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు చిత్తశుద్ధితో సేవ చేయాలని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుల సన్మాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పదవులు పొందినవారు అందరూ అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. అలాగే సూపర్ జీ ఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం వంద శాతం పూర్తిచేసిన బూత్ ఇంచార్జి హెచ్. రవి ని సన్మానం చేసి గౌరవించారు. పార్టీ కార్యక్రమాల్లో అందరూ మంచిగా సాగాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాన్, మండల పార్టీ అధ్యక్షులు పి. అనంతమోహన్, గురుకుశేషు కుమార్, గోళ్ళ చంటిబాబు, సొసైటీ చైర్మన్ లు మాగపు బాబురావు, సీనియర్ నాయకులు గణజాల తాతారావు, అడబాల బాపిరాజు, మండల నాయకులు గొంది చంద్రయ్య, వాళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, బొర్రా ఆది, ముత్యాల సిద్దు, మామిడి రాజు, ముత్యాల చంద్రశేఖర్, బొర్రా సూరి, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన ఎస్ఈజెడ్ రైతుల చిరకాల వాంఛ

- రిజిస్ట్రేషన్లు జిఓ ఇప్పించిన పిఠాపురం నియోజకవర్గ శాసన
- సభ్యుడు పవన్ కళ్యాణ్
- పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎస్ఈజెడ్ రైతులు



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని యు.కొత్తపల్లి మండలం ముమ్మిడివారి పాడులో ఎస్ఈజెడ్ రైతుల చిరకాల వాంచ అయిన భూమికి భూమి రిజిస్ట్రేషన్లు జిఓ ఇప్పించిన పిఠాపురం నియోజకవర్గ శాసన సభ్యుడు మరియు డిప్యూటి సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి ఎస్ఈజడ్ రైతులు, సీనియర్ జనసేన నాయకులు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, నారాయణస్వామి, చింత సూర్యనారాయణ మూర్తి, బండి సీతయ్య కాపు, బి.రాముడు, బాపన్న దొర ఆధ్వర్యంలో పాలాభిషేకం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్రావు, డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 900ల ఎకరాలకు భూమికి భూ రిజిస్ట్రేషన్ కల్పించినందుకు ఇక్కడున్న రైతులు వారి ఆనందాన్ని వ్యక్తపరుస్తూ పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారని, అలాగే వారికి మరికొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. వాటిని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఎస్ఈజడ్ రైతులు అయిన సీనియర్ జనసేన నాయకులు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇటువంటి నాయకుడిని మేము ఎన్నడూ చూడలేదని, తమ సమస్యలను పరిష్కరించిన పవన్ కళ్యాణ్ను ఎప్పుడు నియోజకవర్గం శాశ్వత ఎమ్మెల్యేగా నిలబెట్టుకుంటామని ఆయనకు కృతజ్ఞతలు చూపుకుంటామని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈజెడ్ రైతులు, జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు

# 15 ఏళ్లు మైలు రాయి దాటిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాజీ ఎమ్మెల్యే వర్మ



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో హానిక రాజు గారి కోటలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అక్టోబర్ 10వ తారీఖుకు 15 ఏళ్లు మైలు రాయి దాటిందని పిఠాపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి వర్మ మాట్లాడుతూ 1995 సెప్టెంబర్ ఒకటిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు తొలిసారి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు రెండు పర్యాయాలుగా 8 ఏళ్ళు 225 రోజులు ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు. మూడోసారి 2014లో నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా 1816రోజులు పని చేసి, తిరిగి ప్రస్తుతం నాలుగోసారి ముఖ్యమంత్రిగా గత 485 రోజులుగా పనిచేస్తున్నారన్నారు. మొత్తం మీద ముఖ్యమంత్రిగా సరిగ్గా 15 ఏళ్ళు మైలురాయిని దాటుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీ బ్రాండ్ పునరుద్ధరణతోనే భారీ పెట్టుబడులు

**విశాఖలో గూగుల్ డాటా సెంటర్ దేశానికే తలమానికం**
**గూగుల్ పెట్టుబడుల వెనుక ఐటీ మంత్రి లోకేష్ కీలక పాత్ర**
**అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ సంస్థను సంప్రదించారు**
**ఏఐ డాటా సెంటర్‌తో విద్య, వైద్యం, వ్యసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు**
**గూగుల్ ఇన్వెస్టిమెంట్‌పై శుభాకాంక్షలు తెలిపిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో సీఎం చంద్రబాబు**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి



ఏపీ బ్రాండ్ పునరుద్ధరణతోనే 16 నెలల్లో భారీ పెట్టుబడులు సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటు ఏపీ చరిత్రలోనే కాకుండా...దేశ ఐటీ చరిత్రలోనే ఇదొక పెద్ద మలుపు కానుందని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ దశ దిశ నాడు మైక్రోసాఫ్ట్‌తో మారిందని....నేడు ఏపీలో గూగుల్ డాటా సెంటర్ ఆ పాత్ర పోషిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీకి గూగుల్ డాటా సెంటర్ రావడంలో ఐటీ మంత్రి లోకేష్ కీలక పాత్ర పోషించారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ సంస్థను సంప్రదించి...నిరంతరం ఫాలో అప్ చేయడం వల్లే లక్ష్యాన్ని చేరుకున్నామని సీఎం అన్నారు. ఢిల్లీలో గూగుల్ సంస్థ నిర్వహించిన భారత్ ఏఐ శక్తి సదస్సులో పాల్గొన్న అనంతరం అమరావతికి చేరుకున్న సీఎం చంద్రబాబుకు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు శుభాకాంక్షలతో స్వాగతం పలికారు. థాంక్యూ సీఎం సార్, గూగుల్ కమ్స్ టు ఏపీ అంటూ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలతో సీఎం చంద్రబాబు కొద్దిసేపు ముచ్చటించారు.

**ఏఐ డాటా సెంటర్‌తో విద్య, వైద్య, వ్యవసాయంలో కీలక మార్పులు**

ఏఐ డాటా సెంటర్ ఏర్పాటుతో విద్య, వైద్యం, వ్యవసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు వస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ఇటువంటి సంస్థల రాకతో కలిగే మేలును ప్రజలకు వివరించాలని నేతలకు సూచించారు. సామాన్యులకు సైతం డేటా సెంటర్ ప్రయోజనాలేంటో తెలిసేలా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రానికి వచ్చిన ఈ భారీ పెట్టుబడి తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. '30 ఏళ్ల క్రితం ఐటీని ప్రోత్సహించినప్పుడు నాడు సమాజంలో ఆ రంగంపై ఇంత అవగాహన, చర్చ, పోటీ లేదు. కానీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగానికి ఉన్న అవకాశాలను నాడు ఊహించి ప్రణాళికలు అమలు చేశాం. దీనికోసం అనేక విమర్శలను కూడా ఎదుర్కొన్నాం. నాడు ముఖ్యమంత్రులు కంపెనీల కోసం విదేశాలకు వెళ్లి పెట్టుబడులు ఆకర్షించిన సందర్భాలు లేవు. అయితే విదేశాల్లో తిరిగి, దావోస్ పెట్టుబడుల సదస్సులకు వెళ్లి పరిశ్రమలు తెచ్చేందుకు పయత్నాలు చేశాం. అనేక ప్రయత్నాలతోనే హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ సహా అనేక కంపెనీలను తెచ్చి ఐటీకి పునాది వేశాం. నాడు మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ ముఖచిత్రాన్ని మార్చేసింది. అనేక కంపెనీలు రావడానికి నాడు మైక్రోసాఫ్ట్ కారణం అయ్యింది. నేడు విశాఖకు వస్తున్న గూగుల్ ఏఐ డాటా సెంటర్ పెట్టుబడి కూడా అంతే ప్రభావాన్ని చూపుతుంది. విశాఖను ఐటీ హబ్‌గా చేసేందుకు మనం చేస్తున్న ప్రయత్నాల్లో ఇదో పెద్ద ముందడుగు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## గరుడ వాహనంపై మళయప్ప అలంకరణలో శ్రీవారి అమ్మ వాళ్లకి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దంపతులు..శ్రీ స్వామివారికి బంగారు పుష్పాలతో పూజలు..

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆత్రేయపురం - కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం 13 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా
ఐదవ రోజు ఉదయం విష్వక్సేన పూజ, ప్రారంభమై పుణ్యాహవచనం,సప్త కళశారాధన,మహా న్నవనం,వనంతోత్సవము,అష్టదళ పాదపద్మారాధన, ప్రధాన హెూమములు,దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పం, పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు నేతృత్వంలో శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దంపతులు వారు కుటుంబ సభ్యులు, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు శ్రావణి దంపతులు, ఆలయ డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు కనకదుర్గ దంపతులు పాల్గొని స్వామివారికి అమ్మ వాళ్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీ స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం స్వస్తి వచనము, ప్రధాన హెూమాలు, హనుమత్ మూలమంత్ర హవనము, దిగ్దేవతా బలిహరణ, అష్టోత్తర శత కళశారాధన పంచశయ్యాధివాసము, ఏకాంతసేవ, నీరాజన మంత్రపుష్పం, రాత్రి గరుడ వాహనంపై మళయప్ప అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి సేవలో మండల టిడిపి



అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, మద్దూరు సుబ్బారావు, పి ఎస్ రాజు, తెలుగు యువత అధ్యక్షులు వెచ్చా అనిల్ కుమార్, నీటి సంఘం అధ్యక్షులు జుజ్జువరపు శ్రీహరి, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, సొసైటీ అధ్యక్షులు ముదునూరి రామభద్రరాజు, నాగిరెడ్డి సత్యనారాయణ, దండు సీతారామరాజు, ముత్యాలు బాబ్జి, కంఠం శెట్టి శ్రీనివాస్, ఎపిగంటి వెంకటేష్, తెలుగు యువత ఉపాధ్యక్షులు సల్లపూడి పవన్, తహసీల్దార్ టి ఆర్ రాజేశ్వరరావు, ఎంపీడీవో బి కే ఎస్ ఎస్ వెంకట రామన్, పాలూరి సత్యానందం, గురవనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యాన పంటల సాగులో యాజమాన్య పద్ధతి పై ఉద్యాన శాఖ అధికారి దివ్యశ్రీ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఉద్యాన పంటల సాగులో యాజమాన్య పద్దతులపై మండల ఉద్యాన శాఖ అధికారిని దివ్యశ్రీ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. యర్రవరం గ్రామ పంచాయతీ కార్యాలయము వద్ద ఏర్పాటు కార్యక్రమానికి ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త మానుకొండ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతులు ఉద్యాన పంటలను సాగు చేసే విధానాన్ని తెలుసుకున్నారు. ఉద్యానపంటల సాగులో తీసుకోవాల్సిన మెలుకువలను రైతులకు వివరించారు. అనంతరం గ్రామంలో అరటి బొప్పాయి జామ తదిత ఉద్యాన పంటలను రైతుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ. బయో ఫెర్టిలైజర్ అవేర్నెస్ వీక్ లో భాగంగా ఉద్యాన రైతులకు యాజమాన్య పద్ధతులు మరియు బయో ఫెర్టిలైజర్ వాటిపై అవగాహన కల్పించమన్నారు. రైతులకు లాభసాటిగా ఉండే విధంగా వ్యవసాయ పద్ధతులను పాటించాలని సూచించారు. ఎరువుల వినియోగం తగ్గించే విధంగా రైతులు అలవాటు పడి జీవన ఎరువులు విధానాన్ని పెంపొందించుకోవడం ద్వారా, పర్యావరణ పరిరక్షణతో పాటు భూమి సారవంతంఅయి రైతులకు లాభసాటిగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతంలో ముఖ్యంగా ఆఫ్రికన్ నత్తల బెడద



రైతులకు ఎక్కువైందని దానిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసెట్టి అప్పలరాజు, కూటమి నాయకులు బస్సా ప్రసాద్, మైరాల కనకారావు, తోట వెంకటేశ్వరరావు, బండారు సూరిబాబు, వి ఏ ఏ, బి మణికంఠ, వి హెచ్ ఏ,మనోజ్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపు తోనే దుకాణం కూల్చారు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

కావాలనే కక్ష తో కొందరు అధికారులతో కుమ్మక్కై తమ కొట్టు తొలగించడానికి పూనుకున్నారని, డ్రైనేజీ మీద అడ్డు ఉన్న దుకాణం తొలగించి షాపును వెనక్కి జరిపినా మళ్లీ దుకాణం ఎందుకు కూల్చివేసారో అధికారులు చెప్పాలని, బీసీ కాలనీ లోని బాధిత కుటుంబం ఒక ప్రకటనలో వాపోయారు. డ్రైనేజీ అడ్డు వున్నదని నెపంతో తన దుకాణం తనకు నోటీసులు కూడ ఇవ్వకుండా కూల్చివేసిన అధికారులకు అక్కడ డ్రైనేజీలో పడవేసిన కొట్టు అవశేషాలు అక్కడే కాల్వలో నుండి ఎందుకు తీయలేదని భాదితులు అధికారులను ప్రశ్నించారు. గొప్ప చదువులు చదువు కొని ప్రజలకు సేవకులుగా ఉద్యోగాలు చేస్తున్నా అధికారులు, చిన్న దుకాణం కూల్చివేతలో నిబంధనలు పాటించని వారు, మండలంలో వున్నా ఏ దుకాణం కూడ డ్రైనేజీ మీద లేకుండా ఉన్నాయా? తమ మీద కక్ష తో కొందరు వత్తిడి కి అధికారులు వారికి అనుకూలంగా ఈ చర్యలు చేయడం శోచనీయమని, ఈ సంఘటనలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరి పై జిల్లా కలెక్టర్ కి



జిల్లా ఎస్. పి. కి పిర్యాదు చేస్తున్నానని, అక్కడ తమకు న్యాయం జరగక పోతే న్యాయస్థానం కు వెళతామని ఆ దళిత కుటుంబ పెద్ద అలివేలు ఆవేదన వ్యక్తం చేశారు.

## రైతుల పై పోలవరం నిర్వాసితుల పై సవితి తల్లి ప్రేమ చూపిస్తున్న ప్రభుత్వం..

### వరదల వల్ల ఇళ్లకు పంటలకు నష్టపరిహారం ఇంకెప్పుడు..

కూనవరం ప్రజా భూమి ప్రతినిధి :

మండలం లోని సిపిఎం పార్టీ ఆవుల నాగమయ్య భవనంలో సమావేశంలో జిల్లా కమిటీ సభ్యురాలు సర్పంచ్ మడకం నాగమణి మాట్లాడుతూ మండలంలోని ఈ సంవత్సరం అధిక వర్షాలతో వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన నేటి పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా మండల వ్యాప్త ప్రజానికం వ్యవసాయ పనులు లేక ఇతర ఏ విధమైన ఉపాధి లేక ఆర్థికంగా మానసికంగా తీవ్ర శోభకు గురి అవుతున్న ప్రభుత్వం ప్రకటించిన వరదల నష్టపరిహారం ఐదు నెలలు గడుస్తున్నా వ్యక్తిగత ఖాతాలకు సహాయం చేయకపోగా రేపు మాపు అంటూ ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేయటం తగునా,అదేవిధంగా ఇప్పటికే రెండు రెండేసి సార్లు వరి వేసి మునిగి నష్టపోయిన రైతులను పూర్తిస్థాయి లో సకాలంలో సర్వే చేయకపోవడం నష్టపోయిన పంటలకు నిర్దిష్టమైన నష్టపరిహారం ఇప్పటిదాకా ప్రకటించకపోవడం నిర్వాసిత మండల రైతులను ప్రజల పై సవితి తల్లి ప్రేమను చూపటం ఇకనైనా మానండి,విజయవాడలో బుడమేరా వాగు పొంగి వరదలు ముంచేస్తే రాష్ట్ర ప్రభుత్వం స్పందించిన తీరు అభినందనీయం కానీ ఈ మండలాలలోని ప్రజానీకాన్ని కనీసం ఆదుకోవాలని ఆలోచన ప్రభుత్వానికి ఉందా



లేదా,ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం ప్రకటించిన వరద సహాయాన్ని వెంటనే అందించాలని లేనిపక్షంలో ముంపు మండల ప్రజలను ఏకం చేసి ఉద్యమాలు చేస్తామని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం ఈ సమావేశంలో పాల్గొన్న మేకల నాగేశ్వరరావు పాయం సీతారామయ్య మండల కార్యదర్శి బాబు బొరయ్య మండల కమిటీ సభ్యులు తాలూరి శ్రీనివాస్ తెల్లం తమ్మయ్య పట్టణ శాఖ కార్యదర్శి కొండ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## సి పి ఆర్ పై అవగాహన

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





మండల కేంద్రం లోని రేకపల్లి ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ స్వర్ణలత ఆద్వర్యంలో గుండె నొప్పి వచ్చిన వ్యక్తికి సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాన్ని కాపాడవచ్చు అని తెలిపి సిపిఆర్ పై ప్రజలకు, స్థానిక సిబ్బందికి మంగళవారం అవగాహన కల్పించారు. సి పి ఆర్ అవగాహన వారం, నేషనల్ ఎమర్జెన్సీ లైఫ్ సపోర్ట్ కార్యక్రమంలో భాగంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ ఆకస్మికంగా గుండె నొప్పి వచ్చిన వ్యక్తి స్పృహ కోల్పోయిన సందర్భంలో అతనికి సీ పీ ఆర్ చేయడం మూలంగా గుండె కొట్టుకునే స్థితి కి తీసుకువచ్చే అవకాశం ఉంది, అలా చేసి ప్రాణాలు నిలబెట్టవచ్చని, ఈ విధంగా ప్రతీ ఒక్కరూ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ భద్రకాళి, హెచ్ వి సీత, ఏఎన్ఎంలు, హెచ్ ఏ లు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ తో గూగుల్ సంస్థతో ఎం ఓ యూ కార్యక్రమంలో ఎంపీ హరీష్ బాలయోగి

అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి,



ఢిల్లీలోని తాజ్ మాన్ సింగ్ హెూటల్ లో భారత ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, గూగుల్ సంస్థ ప్రతినిధులు గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈఓ థామస్ కురియన్ తదితరులతో జరిగిన ఎం ఓ యూ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్,అశ్వనీ వైష్ణవ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో విశాఖపట్నం లో నూతనంగా ఒక గిగాబైట్ సామర్థ్యం గల ఏఐ హబ్ ఏర్పాటు చేస్తున్నారని తద్వారా ఆంధ్ర ప్రదేశ్ లో ఉద్యోగ అవకాశాలతో రాష్ట్ర అభివృద్ధి దోహదం చేస్తుందని ఎంపీ హరీష్ తెలిపారు.

## కోడిపందాల వ్యసనంతో హత్యకు దారి తీసిన మనస్పర్ధలు....

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం పట్టణానికి చెందిన వల్లూరి రాజా రమేష్ కు కోళ్లను పెంచి కోడిపందాలు ఆడే అలవాటు ఉంది. ఈ నేపథ్యంలో బొద్దిరెడ్డి వెంకటేశ్వర్లకు కోడిపందాలు ఆడే అలవాటు ఉండటంతో (రాజా రమేష్ వెంకటేశ్వర్లు) వీరిద్దరి మధ్య కోడిపందాల ఆటలలో పరిచయం ఏర్పడింది. దీంతో రాజా రమేష్ వెంకటేశ్వర్లు వద్ద పది లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు చెల్లించకపోవడంతో పదేపదే వెంకటేశ్వర్లు అప్పు ఇమ్మని అడగడంతో వెంకటేశ్వర్లను హత్య చేసేందుకు రాజా రమేష్ కుట్రపన్నాడు. అయితే ఈనెల మూడవ తేదీన నర్సీపట్నం మండలంలో కోడిపందాలు ఉన్నాయని ముద్దాయి రాజా రమేష్ వెంకటేశ్వర్లను నమ్మించి ఒక కారు లో తీసుకుని వెళ్ళాడు. ముందుగా హత్యకు అనుకున్న పథకం ప్రకారం అతడికి ఒక కూల్ డ్రింక్ లో మత్తుమందు కలిపి ఇచ్చాడు. వెంకటేశ్వర్లు స్పృహ కోల్పోవడంతో అతడిని ఎవరు లేని బురద రాళ్ల ఘాటి వద్ద హత్య చేసి సాక్ష్యాలను చెరిపే ప్రయత్నం చేశాడు. మృతుడి వద్ద ఉన్న నగదును బంగారాన్ని దోచుకెళ్లినట్లు ముద్దాయి రాజా రమేష్ వివరించినట్లు పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు తెలిపారు. అయితే నిజం ఎక్కడ బయట పడుతుందో అని రాజా రమేష్ పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడితే రాజా రమేష్ తన సోదరుడు ఆస్పత్రిలో చేర్పించారు. ఈ నెల 13వ తేదీ సోమవారం ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అవ్వగా అతడిని ప్రత్తిపాడు సిఐ అప్పారావు అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించినట్లు డిఎస్పి శ్రీ హరి రాజు మీడియాతో తెలిపారు.

## డాక్టర్ శ్రీకాంత్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఉండ్రు సోదరులు

అమలాపురం ప్రజా భూమి ప్రతినిధి

రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ సెక్రటరీ గా మరియు రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రటరీ గా నియమితు లైన సందర్భంగా మంగళవారం భట్నవిల్లి,పార్లిమెంట్ కో-ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ , నివాసం వద్ద అమలాపురం నియోజక వర్గ కో-ఆర్డినేటర్ డా:పినిపే శ్రీకాంత్ ని" మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఉండ్రు బాబ్జీ , ఉండ్రు వెంకటేష్ మరియు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,మండల-గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## కీలక ప్రగతి సూచికల (కేపిఐ) లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలి.




**అలసత్వం వహిస్తే కఠిన చర్యలు**

**కేపిఐ లపై సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ**

**ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ**

కీలక ప్రగతి సూచికల (కే పి ఐ) లక్ష్యాల సాధనకు ప్రతి శాఖ కృషి చేయాలని, ఇందుకు సరైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులకు సూచించారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కీలక ప్రగతి సూచికల పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ... కెపిఐ ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో అప్డేట్ చేయాలని చెప్పారు. వార్షిక తలసరి ఆదాయ వృద్ధితో పాటు వృద్ధిరేటు 18 శాతం ఉండాలన్న లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. వార్షిక రుణ ప్రణాళికలకు అనుగుణంగా రైతులు, కౌలు రైతులకు రుణాలు మంజూరు లక్ష్యాలను చేరుకోవాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటలను ప్రోత్సహించాలని చెప్పారు. మత్స్య రంగ (ఫిషరీల) విస్తరణ పై దృష్టిసారించాలన్నారు. సహకార సంఘాల పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి గోనె సంచులు నేరుగా రైతుకు చేరేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రతి మంగళవారం కీలక ప్రగతి సూచికలపై సమావేశం నిర్వహిస్తామని, జిల్లా అధికారులంతా తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.

# ప్రచారం జాస్తి- ఉద్యోగాలు నాస్తి

**డేటా సెంటర్ ఒప్పందం సారాంశం ఇదే**

- **అదానీ భాగస్వామ్యంతోనే గూగుల్ డేటా సెంటర్**
- **గూగుల్ అనే బ్యానర్ ముందుపెట్టి అసలు విషయాలు చెప్పలేదు**
- **ఉద్దేశ పూర్వకంగా చంద్రబాబు అదానీ పేరు బయటకు రానీయలేదు**
- **అదానీ డేటా సెంటర్కు వైయస్ జగన్ హయాంలో పునాది**
- **చంద్రబాబు కుదుర్చుకున్న ఒప్పందంపై ప్రజల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి**
- **రూ.22వేల కోట్ల రాయితీలకు కేవలం 200 ఉద్యోగాల కల్పనా?**
- **ఈ డేటా సెంటర్ వల్ల వచ్చే రెవెన్యూ ఎంత?**
- **ఐటీ ఎకో సిస్టమ్ డెవలప్మెంట్ ద్వారా భారీగా ఉద్యోగాల కల్పనను ఎందుకు కోరలేదు**

**: సూటిగా ప్రశ్నించిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్**

**ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం**

విశాఖలో గూగుల్ సంస్థను ముందుపెట్టి డేటా సెంటర్ ఏర్పాటుకు కుదుర్చుకున్న ఒప్పందానికి సీఎం చంద్రబాబు చేసుకున్న ప్రచారం జాస్తి... దీనివల్ల యువతకు కొత్తగా వచ్చే ఉద్యోగాలు నాస్తి... అని మాజీ మంత్రి, వైయస్ఆర్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ విమర్శించారు. విశాఖపట్నం నగర పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ ఒప్పందంలో రూ.22 వేల కోట్ల రాయితీలను ఇచ్చేందుకు ఒప్పుకున్న సీఎం చంద్రబాబు, దాని వల్ల కేవలం 200 ఉద్యోగాలు మాత్రమే వస్తాయనే నిజాన్ని ఎందుకు వెల్లడించలేక పోతున్నారని నిలదీశారు. దీనిని ప్రశ్నిస్తే మేం పెట్టుబడులకు వ్యతిరేకం అంటూ మాపై బుదరచల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో సీఎంగా వైయస్ జగన్ డేటా సెంటర్ల ఏర్పాటు వల్ల ఉద్యోగాల కల్పన స్వల్పంగా ఉంటుందని గ్రహించే, అనుబంధ కార్యక్రమాల ద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. దానిలో భాగంగానే ఆనాడే ఆదానీతో చేసుకున్న ఒప్పందాల్లో ఏపీ ప్రయోజనాలకు పెద్ద పీట వేశారని వెల్లడించారు. ఇంకా ఆయనేమన్నారంటే..విశాఖపట్నంలో గూగుల్కు చెందిన సంస్థతో డేటా సెంటర్ ఏర్పాటుపై కుదుర్చుకున్న ఒప్పందంపై ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలి. వాస్తవానికి ఆదానీ భాగస్వామ్యంతోనే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఈ ఒప్పందం జరిగింది. కానీ ఉద్దేశపూర్వకంగానే ఆదానీ పేరును బయటపెట్టకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంది. ఎందుకంటే గత ప్రభుత్వంలోనే సీఎంగా వైయస్ జగన్ హయాంలోనే ఆదానీ డేటా సెంటర్ ఏర్పాటుకు పునాది పడింది. ఈ మేరకు భూముల కేటాయింపు, అనుమతుల ప్రక్రియ కూడా పూర్తయ్యింది. ఆనాడు ఆ ఒప్పందంతో టెక్నాలజీలో భారీ పెట్టుబడులకు విశాఖను గేట్వే గా మార్చేందుకు సీఎంగా వైయస్ జగన్ శ్రీకారం చుట్టారు. టెక్నాలజీ అనుబంధం సంస్థలను ప్రోత్సహించడం ద్వారా భారీ ఉద్యోగ కల్పన జరగాలని కూడా సంకల్పించారు. ఒకవైపు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడం, మరోవైపు భారీగా ఉద్యోగాలను సృష్టించేందుకు చర్యలు తీసుకున్నారు. ఆదానీతో ఆనాడు చేసుకున్న ఒప్పందంలో సీఎంగా తన పాలనాదక్షతను, నేర్పును వైయస్ జగన్ చాటుకున్నారు. ఇప్పుడు చంద్రబాబు కుదుర్చుకున్న ఒప్పందంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భారీ రాయితీలను కల్పిస్తూ, సాధించే ఉద్యోగాల విషయంలో ఎందుకు స్పష్టత ఇవ్వలేకపోతున్నారు? ఈ ఒప్పందం ద్వారా చంద్రబాబు తన ప్రచారానికి ఇచ్చిన ప్రాధాన్యత ప్రజలకు ఇవ్వలేదని స్పష్టం అవుతోంది. ఉద్యోగాల్లేని ఒప్పందం గురించి టన్నుల కొద్దీ ప్రచారం చేసుకున్నారు. మరోవైపు విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి ప్రభుత్వ సంస్థ నిర్వీర్యం అవుతున్నా దాని గురించి పల్లెత్తు మాట మాట్లాడరు. స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణ ద్వారా వేలమంది ఉద్యోగుల పొట్ట కొడుతున్నారు. కాంట్రాక్ట్ కార్మికుల రూపేణా, వీఆర్ఎస్ రూపేణా వేలకొద్దీ ఉద్యోగులను రోడ్డుమీదకు తీసుకువచ్చారు. ప్రైవేటీకరణతో ఉత్తరాంధ్ర ఉపాధి ఉసురు తీస్తున్నారు. ఆ రోదనలు, వేదనలు చంద్రబాబుకు వినిపించడం లేదు.దేశ ఐటీ మినిస్టర్ అశ్వనీ వైష్ణవ్, ఆర్థిక మంత్రి నిర్మళా సీతారామన్, ఏపీ సీఎం చంద్రబాబు సమక్షంలో గూగుల్ అనుబంధ సంస్థ రైడన్ తో విశాఖపట్నం కేంద్రంగా వన్ గిగా వాట్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఢిల్లీలో ఎంవోయూ చేసుకున్నారు. విశాఖపట్నంలోని నాలుగైదు లోకేషన్లలో దాదాపు పది బిలియన్ డాలర్లు (సుమారు రూ. 87వేల కోట్లతో..) ఈ రైడన్ కంపెనీ డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్టు ఒప్పందం చేసుకున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. కంపెనీల ఏర్పాటు వల్ల స్థానిక యువతకు ఏ మేరకు లాభం ఉంటుందో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ఆ మేరకు డేటా సెంటర్ ఏర్పాటు సందర్భంగా నిపుణుల నుంచి సేకరించిన సమాచారంతో ప్రభుత్వాన్ని కొన్ని ప్రశ్నలు అడుగుతున్నాం. సంస్థ ఏర్పాటు కోసం ప్రభుత్వం భారీగా భూములిచ్చి, రాయితీలిచ్చి ఇతర సహకారం అందిస్తున్న నేపథ్యంలో దీనిపై చర్చ జరగాలి. కంపెనీ ఏర్పాటు వల్ల రాష్ట్ర యువతకు వచ్చే ఉద్యోగాలతోపాటు ఆ కంపెనీ ఏర్పాటు వల్ల జనరేట్ అయ్యే రెవెన్యూ గురించి కూడా ప్రజలకు నిజాయితీగా తెలియజెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.మొన్న పదో తారీఖున ఎస్ఐపీబీ సమావేశం జరిగితే మరుసటి రోజున ఈనాడు పత్రికలో రాష్ట్రానికి రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్టు రాశారు. ఈ గూగుల్ డేటా సెంటర్కి సంబంధించి రూ. 87,520 కోట్లు పెట్టుబడులు పెట్టడానికి ప్రపోజల్ ఇచ్చిందని చెబుతూ 200 మందికి ఉపాధి లభిస్తుందని రాశారు. 2023లో వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో 200 మెగా వాట్స్ తో అదానీ డేటా సెంటర్ ఏర్పాటుకు విశాఖలో 132 ఎకరాలు కేటాయించాల్సి వచ్చినప్పుడు డేటా సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు వచ్చే పరిస్థితి పెద్దగా ఉండదని దానిపై ఆరోజున కేబినెట్లో చర్చించాం. ఇటీవలే సిఫీ డేటా సెంటర్ ఏర్పాటుకు భూమి పూజ జరిగితే, ఆ సందర్భంగా ఆ సంస్థ అధినేత మాట్లాడుతూ డేటా సెంటర్ ఏర్పాటు వల్ల ఉద్యోగాలు రావని స్పష్టంగా చెప్పారు. ఇక్కడే కాదు, ప్రపంచంలో ఎక్కడ డేటా సెంటర్ ఏర్పాటు జరిగినా ఉపాధి కల్పన జరగదు.ందని చెప్పాం.గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకి భూములకు 25 శాతం రాయితీకి కేటాయిస్తున్నారు. కేపిటల్ సబ్సిడీ కింద రూ. 2200 కోట్లు ప్రభుత్వం ఇస్తోంది. ట్రాన్స్మిషన్ చార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ మినహాయింపు, పవర్ టారిఫ్ సబ్సిడీ కింద ఈ కంపెనీకి భారీగా రాయితీలిస్తున్నారు. కేవలం పవర్ టారిఫ్ సబ్సిడీ కింద యూనిట్ కి రూపాయి సబ్సిడీ ఇస్తున్నారు. అంటే ప్రతీ గంటకు రూ. 10 లక్షలు సబ్సిడీ ఇస్తున్నారు. రోజుకు రూ.2.40 కోట్లు ఏడాదికి దాదాపు రూ. వెయ్యి కోట్లు సబ్సిడీ ఇస్తున్నారు. ఇది కేవలం పవర్ టారిఫ్ సబ్సిడీ కింద ఇచ్చే రాయితీ మాత్రమే. ఇది కాకుండా 15 ఏళ్లపాటు ఎలక్ట్రిసిటీ డ్యూటీ మినహాయింపు ద్వారా రూ. 1200 కోట్లు, 20 ఏళ్లకు ట్రాన్స్మిషన్ చార్జెస్ మినహాయింపు కింద రూ.4 వేల కోట్లు ... ఇలా దాదాపు రూ.22 వేల కోట్లు సబ్సిడీ ఇస్తున్నారు. రూ. 22వేల కోట్లు సబ్సిడీ ఇస్తున్నప్పుడు ఉద్యోగ కల్పన లేకపోయినా రాష్ట్రానికి కనీసం ఆదాయమైనా సమకూరాలి కదా. కానీ అది కూడా జరగడం లేదు. డేటా సెంటర్ కోసం 5 టీఎంసీలు నీరు కావాల్సి ఉంటుంది. దాన్ని పోలవరం నుంచి ఇస్తామంటున్నారు. పోలవరం ద్వారా విశాఖ నగరం, పారిశ్రామిక అవసరాల కోసం 23.44 టీఎంసీలు నీరు కేటాయించాలని 2004లో నిర్ణయించారు. విశాఖ పారిశ్రామిక అవసరాల నుంచి మినహాయించుకుని 5 టీఎంసీల నీటిని డేటా సెంటర్కి కేటాయిస్తే దాన్ని ఎలా సర్దుబాటు చేస్తారో ప్రభుత్వమే చెప్పాలి. అసలు పోలవరం నీరు విశాఖకు ఎప్పుడు తీసుకొస్తారో కూడా ఇంతవరకు ప్రభుత్వం దగ్గర కనీసం క్లారిటీ కూడా లేదు. అలాంటప్పుడు డేటా సెంటర్ ఎలా నడుస్తుందని మార్కెటింగ్ చేస్తున్నారో చెప్పాలి. గతంలో ఇలాగే లూలూ గురించి ఊదరగొట్టారు. మా హయాంలో ఏ ప్రచారం లేకుండానే తీసుకొచ్చిన ఇనార్బిట్ మాల్ ఇప్పుడు ఓపెన్ కాబోతుంది. ఇది వైయస్సార్సీపీ గొప్పతనం. ఇది మా నాయకుడి విజన్. విశాఖ నగరం పట్ల మాకున్న కమిట్మెంట్ అని గుడివాడ అమర్నాథ్ అన్నారు.

## చిత్తడి నేలల గుర్తింపు... సంరక్షణతో పర్యాటక అభివృద్ధికి శ్రీకారం

**ఒకేసారి 16 చిత్తడి నేలల గుర్తింపు రాష్ట్రానికి గర్వకారణంం**

**చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియలో సరికొత్త చరిత్ర సృష్టించబోతున్నాం**

**సోంపేట చిత్తడి నేలల్లో టూరిజం కారిడార్**

**వీరాపురం, పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పక్షి సంరక్షణ కేంద్రాలు**

**కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీకి ప్రతిపాదనలు**

**స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్**



**ప్రజాభూమి ప్రతినిధి ,అమరావతి**

'చిత్తడి నేలల సంరక్షణ భావితరాల భవిష్యత్తుకు అవసరం. పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల, పర్యాటక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టామ'ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 16 చిత్తడి నేలలను గుర్తించి, వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశ చరిత్రలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున చిత్తడి నేలలకు గుర్తించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని తెలిపారు. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో వేలాది ఎకరాల్లో విస్తరించి వున్న మూడు చిత్తడి నేలలను అనుసంధానిస్తూ భారీ పర్యాటక ప్రాజెక్టుకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. కొల్లేరు మాదిరిగా మరిన్ని చిత్తడి నేలలకు రాంసర్ గుర్తింపు దక్కేలా అటవీ శాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో చర్యలు చేపడతామని చెప్పారు. మంగళవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల భౌగోళిక సరిహద్దుల గుర్తింపు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "సుప్రీం కోర్టు ఆదేశాలకు లోబడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా 23,450 చిత్తడి నేలలు ఉన్నాయి. అందులో 99.3 శాతం నేలలకు డిజిటల్ సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. వీటికి ఈ నెల 28 లోపు భౌతిక సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. అందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి ఆ ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి.పోరాటయాత్రలో సోంపేట చిత్తడి నేలలను పరిశీలించాను చిత్తడి నేలల గుర్తింపు, అభివృద్ధి ప్రక్రియలో అన్ని రాష్ట్రాల కంటే మనం ముందున్నాం. రాష్ట్ర పరిధిలో ఒకేసారి 16 చిత్తడి నేలలకు టెక్నికల్, గ్రీవెన్స్ కమిటీ ఆమోదం లభించింది. వీటిని అధికారికంగా గుర్తిస్తూ నోటిఫై చేయబోతున్నాం. దక్షిణ భారత దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి చిత్తడి నేలలకు గుర్తింపు ఇచ్చి చరిత్ర సృష్టించబోతున్నాం. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో 5 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న పెద్ద బీల, చిన బీల, తుంపర, చిత్తడి నేలలను ఒక కారిడార్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. 2018లో పోరాట యాత్ర సందర్భంగా సోంపేట ప్రాంతంలో చిత్తడి నేలలను పరిశీలించాను. పర్యవేక్షణ లేక పేద బీల, చిన బీల ప్రాంతం ఆక్రమణలకు గురైన విషయం స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వస్తే ప్రకృతి ప్రసాదితమైన ఆ చిత్తడి నేలలకు రక్షణ కల్పించడంతోపాటు అభివృద్ధి చేయాలని భావించాము. అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా సోంపేట చిత్తడి నేలలకు అధికారిక గుర్తింపు తీసుకువచ్చే చర్యల్లో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది. పెద బీల, చిన బీల, తుంపర కలిపి వేలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఆ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తాం. ఎకో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అనంతపురం జిల్లా పరిధిలోని వీరాపురం, రాజమండ్రి సమీపంలోని పుణ్యక్షేత్రంలో విస్తరించి ఉన్న చిత్తడి నేలలు అరుదైన పక్షి జాతులకు నెలవుగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక పక్షుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకుంటాం.రాష్ట్రంలోనే అతిపెద్ది చిత్తడినేలగా రాంసర్(అంతర్జాతీయ) గుర్తింపు పొందిన కొల్లేరు లాంటి సరస్సుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కొల్లేరు చిత్తడి నేల పరిరక్షణ కోసం అటవీశాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో 'కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించాను. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన మిగిలిన చిత్తడి నేలలకు కూడా అంతర్జాతీయ గుర్తింపు లభించేందుకు కృషి చేయాలి" అని చెప్పారు.

ఈ సమావేశంలో సీసీఎల్ఏ జయలక్ష్మి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, ఏపీసీసీఎఫ్ శాంతిప్రియ పాండే, అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్. శరవణన్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఫరిదా థంపాల్, ప్రముఖ శాస్త్రవేత్తలు రామ సుబ్రహ్మణ్యన్, డాక్టర్ గోల్డిన్ ఖుద్రోస్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ ధాన్యం సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

**పటిష్ట సమన్వయంతో కొనుగోలుకు సిద్ధంకండి**

**రైతు క్షేమం, సంక్షేమం లక్ష్యంగా కార్యాచరణ ఉండాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ**



జిల్లాలో రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఖరీఫ్ ధాన్యం సేకరణకు పగడ్బందీ ప్రణాళికలు రూపొందించి, అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.

ఖరీఫ్ 2025 - 26 ధాన్యం సేకరణకు సంబంధించి పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో గాంధీనగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో మంగళవారం జిల్లాస్థాయి అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులతో కలిసి పాల్గొన్నారు.పౌరసరఫరాలు, వ్యవసాయం, సహకార ఇతర శాఖల అధికారులు, కస్టోడియన్ అధికారులు తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. జిల్లా మొత్తంలో 3,59,733 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తిని అంచనా వేయగా ప్రాథమికంగా సుమారు 3,03,154 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 159 రైతు సేవా కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాల్సిందిగా, కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు వాట్సాప్ ద్వారా ధాన్యం కొనుగోలు షెడ్యూల్ను తెలియజేయడం ద్వారా అవగాహన కల్పించాల్సిందిగా సూచించారు. అలాగే గన్నీలు, కార్మికులు, వాహనాలు అవసరానికి అనుగుణంగా అందుబాటులో ఉంచాలని, టార్పాలినులు కూడా అవసరమైన చోట్ల అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రైతులకు కనీస మద్దతు ధర లభించే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ఏ రైతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఇబ్బంది పడకుండా చూడాలని.. క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించాలని ఆదేశించారు. తేమ శాతాన్ని కొలిచే యంత్రాలు సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలని సూచించారు.సమావేశంలో పౌరసరఫరాల డీఎం టి.వెంకట సతీష్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంచి మనస్సు కలిగిన వ్యక్తి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

**గూడూరు డివిజన్లో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా అందరినీ కలగలుపుకొనీ కష్టం పడి పని చేశారు**

**జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ గా, సబ్ కలెక్టర్ గా రాఘవేంద్ర మీనా జిల్లాకు చేసిన సేవలు ఎనలేనివి**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**ప్రజాభూమిబ్యూరో - తిరుపతి**




జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ గా పని చేసి పరిశ్రమల డైరెక్టర్ గా, బదిలీ పై ఢిల్లీకి వెళున్న సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా చేసిన సేవలు ఎనలేనివి అని, జిల్లాలో సమర్థవంత%శీ%గా పనిచేశారని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ కొనియాడారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పరిశ్రమల డైరెక్టర్ గా బదిలీపై వెళ్తున్న జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, బదిలీపై ఢిల్లీకి వెళ్తున్న రాఘవేంద్ర మీనా కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం మున్సిపల్ కమిషనర్ మౌర్య, డి ఆర్ ఓ నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అధ్యక్షతన కలెక్టరేట్లో సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ మంచి మనసున్న వ్యక్తి అని, వారు సమర్థవంతంగా జాయింట్ కలెక్టర్ గా తమ బాధ్యతలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. క్లిష్టమైన తిరుపతి జిల్లా లో రెవెన్యూ కు సంబంధించిన భూ సమస్యల పై పరిష్కార దిశగా ఆయన ఎంతో కృషి చేశారని, కష్టపడ్డారని తెలిపారు.భూ సమస్యలకు సంబంధించి ఎక్కడ ఎక్కువ మంది లబ్ధి పొందుతారు అలాంటి విషయాలపై క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపారని తెలిపారు. జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతర విఐపి లు జిల్లాకు సందర్శించినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాయింట్ కలెక్టర్ ఎంతో సపోర్టుగా ఉన్నారని అన్నారు. ఫైల్స్ విషయంలో ఎలాంటి పొరపాట్లు కనిపించకుండా డ్రాఫ్టింగ్ చాలా అద్భుతంగా చేశారని వాటి మీద నైపుణ్యం కలిగి ఉన్నారని తెలిపారు. జిల్లాలో శ్రీ సిటీ, నాయుడుపేట సెజ్ , క్రిసిటీ పనులను పరిష్కరించారని తెలిపారు. ఎవరిని ఎక్కడ కూడా నొప్పించకుండా చాలా మెచ్యూరిటీ



లెవెల్ లో జిల్లాలో పనిచేశారని ఎలాంటి కల్మషం లేని వ్యక్తి అని తెలిపారు. పిజి ఆర్ ఎస్ కు సంబంధించి అర్జిదారుల ఇంటి వద్దకే నేరుగా వెళ్లి వారి సమస్యలకు పరిష్కారం చూపిన గొప్ప దయగల వ్యక్తి అని తెలిపారు. వారి పనితీరును రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పరిశ్రమల డైరెక్టర్ గా పదవి రావడం చాలా గొప్ప విషయం అని ఇరువురికి అంతా మంచి జరగాలని కోరుకున్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నేను జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి జిల్లా కలెక్టర్ ఎంతో సపోర్టుగా ఉండి సూచనలు, సలహాలు ఇచ్చి నాయకత్వంతో ముందుకు నడిపించారని, కలెక్టర్ కు ధన్యవాదాలు అన్నారు. తిరుపతి జిల్లా వంటి క్లిష్టమైన జిల్లా అని చాలా ఛాలెంజ్ గా తీసుకొని ఈ జిల్లాలో పనిచేయడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ కు సంబంధించి వెబ్ ల్యాండ్ కరెక్షన్స్, మ్యుటేషన్, రైల్వే, నేషనల్ హైవే పెండింగ్ పనులకు సంబంధించిన అన్ని విషయాలలో సమర్థవంతంగా పనిచేయడానికి సంబంధిత రెవెన్యూ అధికారులు చాలా తోడ్పాటును అందించారని వారందరికీ కూడా పేరుపేరునా కృతజ్ఞతలు అని తెలిపారు. గూడూరు సబ్ కలెక్టర్ మాట్లాడుతూ గూడూరు డివిజన్లో భూ సంబంధిత విషయాల పైన జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ సూచనల మేరకు పలు భూ సమస్యలను పరిష్కరించేలా ముందుండి నడిపించారని తెలిపారు. జాయింట్ కలెక్టర్ కు పరిశ్రమల డైరెక్టర్ గా పదవి రావడం చాలా సంతోషంగా ఉందని, వారికి అంతా మంచి జరగాలని కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.. జాయింట్ కలెక్టర్ చాలా సౌమ్యులు అని తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించారని తెలిపారు. జిల్లాలో పరిశ్రమలు చాలా ప్రాధాన్యత ఉందని వాటికి సంబంధించిన వెబ్ ల్యాండ్ కరెక్షన్స్, ఏపీఐఐసీ భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, 22ఎ ముఖ్యమైన పెండింగ్ పనులను కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని సకాలంలో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మన్ననలు జాయింట్ కలెక్టర్ పొందడం జరిగిందన్నారు. రైల్వే, నేషనల్ హైవే కి సంబంధించిన పనులలో జాయింట్ కలెక్టర్ స్థాయిలో ప్రతి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. (పరిశ్రమలు డైరెక్టర్ బదిలీపై వెళ్తున్న జాయింట్ కలెక్టర్, బదిలీపై ఢిల్లీకి వెళ్ళనున్న సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఇంకా మంచి స్థాయిలో ముందుకు వెళ్లాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్, గూడూరు సబ్ కలెక్టర్ దంపతులను జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, డిఆర్ఓ, ఆర్డీవోలు, తాసిల్దార్లు, పలువురు అధికారులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆర్ డి ఓ లు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయ, జిల్లా అధికారులు, ఆర్డీఓ లు, తాసిల్దారులు, రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## గుంటూరు...సీసీఐ ద్వారా పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు సిద్ధం

**-గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయ**

**ప్రజా భూమి ప్రతినిధి,గుంటూరు**

జిల్లాలో రైతులకు ఇబ్బంది లేకుండా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు.మంగళవారం వట్టిచెరుకూరు మండలం కూర్నూతల గ్రామంలో సిసిఐ పత్తి కొనుగోలుకు నోటిఫై చేసిన గాయత్రి కాటన్ ప్రెస్సింగ్ మిల్లు వద్ద పత్తి కొనుగోలు సన్నద్ధత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మిల్లు సమీపంలో సాగులో ఉన్న పత్తి పంటను,పరిశీలించి, పంట పరిస్థితిని, సాగు ఖర్చులు, దిగుబడి తదితర వివరాలను రైతుల ద్వారా తెలుసుకున్నారు. పత్తి పంట సాగు వివరాలను రైతులు జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తూ రెండు, మూడు వారాల్లో పత్తి మొదటి కోతకు సిద్ధమవుతుందని, దిగుబడిని బట్టి మూడు నాలుగు కోతలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల పత్తి దిగుబడి కొంత తగ్గే అవకాశం ఉందని, ఎకరాకు సాగు ఖర్చులు రూ. 50 వేల వరకు అవుతున్నాయని తెలిపారు. ఏర్పాట్లు గురించి వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, కాటన్ మిల్లుల నిర్వాహకులతో చర్చించి తగు సూచనలు అందించారు. ఈ సందర్భంగా కాటన్ మిల్లుల నిర్వాహకులు మాట్లాడుతూ జిన్నింగ్ మిల్లులకు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, తెలంగాణ నుంచి తీసుకువచ్చే పత్తికి మార్కెట్ సెస్ రాయితీ ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

# స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పించిన ఎమ్మెల్యే బండారు

- బ్రహ్మోత్సవాల్లో కుటుంబసమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.
- తిరుమల తరువాత తిరుమలలా వాడపల్లి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నాం





ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - తిరుపతి తిరుమల వెళ్ళి బ్రహ్మోత్సవాలను దర్శించుకోలేని భక్తులందరూ వాడపల్లి వచ్చి బ్రహ్మోత్సవాలను దర్శించుకునేలా, తిరుమలను తలపించే విధంగా వాడపల్లి లో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే బండారు దంపతులకు, కుటుంబ సభ్యులకు దేవస్థానం అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణ మహోత్సవంలో, హోమాల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే బండారు దంపతులు సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు, ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి స్వామివారి అనుగ్రహం కూడా తోడు అవ్వాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. తిరుమల తర్వాత మరో తిరుమలగా వాడపల్లి క్షేత్రం వెలుగులీననుందని, స్వామి వారి వైభవం ప్రపంచమంతా చాటేలా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాడపల్లి దివ్య క్షేత్రం రెండున్నర కి.మీల విద్యుత్ దీపాలంకరణతో, దేవస్థానమంతా ఫల, పుష్పాలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దడంతో భక్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. స్వామివారిని దర్శించుకునే భక్తులకు దర్శనం, అన్నప్రసాదం, అల్పాహార ఏర్పాట్లతో సౌకర్యవంతంగా దర్శనం జరిగేలా ఉన్నాయని తెలిపారు. శానిటేషన్, టాయిలెట్ సౌకర్యాలతో భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చంటి బిడ్డల తల్లులకు, వృద్ధులకు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా దర్శనం ఏర్పాట్లతో గతంలో రెండు, మూడు గంటలు పట్టే దర్శనం ఇప్పుడు ఉచితంగా, అత్యంత శీఘ్రంగా జరుగుతుందన్నారు. శాసనసభ్యునిగా తాను, నూతన చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు మాస్టర్ ప్లాన్ అమలుకు తీవ్రంగా కృషిచేస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు శనివారం వచ్చిందంటే ఏ విధంగా రద్దీని తట్టుకోవాలా? అనే పరిస్థితి ఉండేదని నేడు మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా రహదారుల అభివృద్ధి, 90 టాయిలెట్ల నిర్మాణం, పార్కింగ్ ఏరియా లెవెలింగ్ మొదలైన పనులు పూర్తి చేశామన్నారు. వకుళమాత అన్నదాన కేంద్రం మరి కొన్ని రోజుల్లోనే నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మరో 8 ఎకరాలు పార్కింగ్ ఏరియా కోసం ఫిల్లింగ్ చేయనున్నట్లు, 54 రూములు, 4 డార్మెటరీలతో మరో పెద్ద భవనం నిర్మించబోతున్నట్లు తెలిపారు. జాతీయ రహదారి నుంచి అటు రాజమహేంద్రవరం నుంచి గాని ఇటు రావులపాలెం నుంచి గాని అన్ని వైపులా వాడపల్లికి వచ్చేలా రహదారుల అభివృద్ధి చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని 57 గ్రామాల నుంచి వాడపల్లికి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉచిత బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందరూ తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

## భీమేశ్వరుని సన్నిధిలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి

### -ఆలయ మర్యాదలతో స్వాగతం.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



దక్షిణ కాశీగా విరాజల్లుతున్న ద్రాక్షారామం భీమేశ్వర స్వామి సన్నిధిలో సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వి రమణకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈమేరకు మంగళవారం శ్రీమాణిక్యాం బా సమేత శ్రీ భీమేశ్వరస్వామి దేవస్థానాని విచ్చేసిన ఆయనకు ఆలయంలో స్వామివారికి పంచామృత అభిషేకం, శ్రీమాణిక్యాంబా అమ్మవా రికి,కుంకుమార్చన చేయించుకుని ఉన్నారు. వారికి ఆలయ మర్యాదాలతో దేవస్థానం అధికారులు పూర్ణకుంభ స్వాగతం, అర్చుకులు, వేదంపండితులచే, వేద ఆశీర్వాశనం గావించారు.అనంతరం తీర్థ,ప్రసాదంలు అందచేసారు.వీరివెంట రామచంద్రపురం మేజిస్ట్రేట్ నాగేశ్వర నాయక్ , ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్, ఆలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23 నుంచి 29 వరకు స్కౌట్ టీచర్స్‌కు శిక్షణ కార్యక్రమం

### -పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏఎంవో రాంబాబు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - ఈ నెల 23వ తేది నుంచి 29వ తేది వరకు భారత్ స్కౌట్ అండ్ టీచర్స్‌కు రావుల పాలెం బాలుర ఉన్నత పాఠశాలలో శిక్షణా కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్షా ఏఎంవో, స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి పి.రాంబాబు తెలిపారు. రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సెల్ఫ్ అసెస్మెంట్-2 పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎంవో రాం బాబు మాట్లాడుతూ తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల పరిధిలోని పీఎంశ్రీ పాఠశాలల స్కౌట్ టీచర్స్‌కు బేసిక్, అడ్వాన్స్ కోర్సులకు సంబంధించిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ మేరకు భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడినట్లు ఆయన తెలిపారు. మూడు జిల్లాలకు చెందిన 88 పీఎంశ్రీ పాఠశాలలకు సంబంధించిన స్కౌట్ టీచర్లు ట్రైనింగ్‌కు హాజరవుతారన్నారు. రెసిడెన్షియల్ విధానంలో ట్రైనింగ్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ట్రైనింగ్‌కు అవసరమైన ఏర్పాట్లను పాఠశాల హెచ్ఎం జానకీదేవితో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన సెల్ఫ్ అసెస్మెంట్ పరీక్షల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## కిడ్నీ బాధితునికి వైసిపి నేత కుంచే రమణారావు ఆర్థిక సాయం

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం




అమలాపురం ఉప్పలగుప్తం మండలం సరిపల్లి కి చెందిన గెద్దం రాంబాబు కిడ్నీ సమస్యతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నేత,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు కిడ్నీ బాధితుడు రామ్మోహన్ రావు వైద్యానికి ఆర్థిక సాయం అందించారు. మంగళవారం అమలాపురం లోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయం లో గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు రూ.20 వేలు చెక్‌ను రామ్మోహన్ రావు అతని తల్లి వెంకటలక్ష్మి కి అందజేశారు.ఆర్థిక సాయం అందజేసిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు రాంబాబు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు గెద్దం సుబ్బారావు, పరమట పండు,కాట్రు మధు, వైసిపి నాయకులు పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీను, నేలపూడి సుగంధ కుమార్,గంటా లక్ష్మీ ప్రసాద్,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి మృతి పట్ల ఎమ్మెల్యే అనందరావు సంతాపం

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



ఉప్పలగుప్తం మండలం గోపవరం మాజీ మాజీ ఎంపిటిసి సభ్యుడు అయినవిల్లి నరసింహ మూర్తి 85 సోమవారం రాత్రి మృతి చెందారు.ఆయన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి అంకితబావంతో పని చేశారు. 2006-2011 సంవత్సరము ఎంపిటిసిగా పని చేశారు. కల్లు గీత కార్మికుల సంఘం అధ్యక్షుడుగా పనిచేసి గౌడ సంఘంలో కూడా పనిచేశారు. ఆయన మృతి చెందారనే విషయం తెలుసుకొన్న అమలా పురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనంద రావు సంతాపం తెలియజేశారు. ఆయన బౌతిక కాయానికి గ్రామానికి చెందిన రాష్ట్ర అగ్రి మిషన్ డైరెక్టర్ అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, మాజీ ఎంపి అయితా బత్తుల బుచ్చి మహేశ్వర రావు,టిడిపి నాయకులు అయితాబత్తుల వెంకట కృష్ణారావు, ఆకుల వెంకట రమణ,పెంమిరెడ్డి సత్యనారాయణ,టీడీపీ, జనసేన నాయకులు పలువురునివాళులర్పించారు.

## ఈ నెల 17న రాజోలులో డిప్యూటీ సీఎం పవన్ పర్యటన


ప్రజా భూమి ప్రతినిధి-రాజోలు



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియో జకవర్గంలో ఈ నెల 17 శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పల్లె పండుగ టు పాయింట్ ఓ ( 2.0) పనులను ప్రారంభించనున్నారు. తొలుత కేసనపల్లి వద్ద ఎలిప్యాడ్ కు చేరుకుని బ్రిడ్జి వ్యూ పాయింట్ నుండి బ్రిడ్జి డ్యామేజ్ ని పరిశీలించి అనంతరం సుమారు రెండు వందల మంది రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం ములికి పల్లి సెంటర్ చేరుకొని కాట్రేనిపాడు లంక వద్ద ఏడు గ్రామాలను కలుపుతూ రూపాయలు 3.20 కోట్లతో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 3.4 కోట్లతో గుడిమేళ్లంక రాపిడ్ పిల్లర్ ఎన్ జి టి నిధులతో 7.5 కోట్లతో ఓహెచ్ఎస్ఆర్ పైప్లైన్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొంటారు. పల్లె పండుగ టు పాయింట్ ఓ కార్యక్రమంలో పూర్తి చేసిన 117 పనులను ప్రారంభిస్తారు. ఆర్ అండ్ బి ద్వారా సుమారు ఏడు కోట్లతో 6 పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం శివకోడు జాతీయ రహదారి సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

## వైసీపీ సిఈసి సభ్యులుగా పితాని బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపిన సంసాని నాని

ప్రజాభూమి ప్రతినిధి-కాట్రేనికోన



వైయస్సార్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పితాని బాలకృష్ణని సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (సీఈసీ) సభ్యులుగా నియమించిన సందర్భంలో అమలాపు రం నియోజకవర్గం పట్టణ వైఎస్ఆర్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ సంసాని నాని మరియు జిల్లా యువజన విభాగ కార్యదర్శి విత్తనాల మూర్తి కదలి లాల్ మర్యాదపూర్వకంగా పితాని బాలకృష్ణని కలిసి దుస్సాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేసినారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి-యు.కొత్తపల్లి



ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవని శిశు సంక్షేమ శాఖ అధికారులు నిర్వహించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో వాకతిప్ప రావు రామాయమ్మ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐ సి డి యస్ ప్రాజెక్ట్ పిఠాపురం జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గా రాణి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవంఅక్టోబర్ 11న నిర్వహించడం జరుగుతుంది.ప్రతీ సంవత్సరం ఒక అంశంపై అవగాహన కల్పించడం, ఈ సంవత్సరం "బాలికగా నాతోనే మార్పు - రండి ముందుకు " అనే అంశం పై అవగాహన కల్పించడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్ట పరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం పై, వివక్షత పై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, బాల్యవివాహాలు వల్ల జరిగే అనర్ధాలను నివారించి, వారి హక్కులను తెలియ జేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది అన్నారు. అమెరికన్ పౌర హక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్వేల్ట్ పుట్టిన రోజైన అక్టోబర్ 11 న అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్య రాజ్యసమితి గుర్తించింది అని తెలియజేసారు. 2012 సంవత్సరం అక్టోబర్ 11 న తొలిసారిగా ఈ దినోత్సవంను జరపడం జరిగింది అన్నారు.ఈ సంవత్సరం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వేడుకలు అక్టోబర్ 11 నుండి 18 వరకు జరగనున్నాయని ఈ సమావేశాలలో బాలికలకు వ్యాసరచన పోటీలు మరియు ఆటల పోటీలు కూడా నిర్వహించి వారికి అధికారులచే బహుమతులు అందజేయనున్నా రని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.సారమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కి ఒక లక్ష్యం ఉండాలని , విద్యార్థి లక్ష్యం వైపు తప్ప వ్యామోహాలవైపు మరల కూడదని తెలియజేసారు, బాలికలు విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు, బాలికను రక్షిద్దాం... బాలికను చదివిద్దాం అనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవలని చెప్పారు, ముఖ్యంగా తల్లిదండ్రులు బాలలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని , వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని చూసించారు, అదేవిధంగా బాలలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు, ఎవరైనా ఆకతాయిలు బాలలను ప్రేమ పేరుతో వేధించిన లేదా లైంగిక వేధింపులకు గురిచేసిన బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నట్టు సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీసు 112 కి ఫోన్ చేసి సమాచారం అదించాలని అన్నారు. మండలంలో పలు పాఠశాలలలో బాలికలకు వ్యాసరచన పోటీలు, ఆటపాటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి .దుర్గారాణి , ఐసిడియస్ సూపర్వైజర్ వి. సారమ్మ, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వి.వి కృష్ణ మూర్తి, అంగన్వాడీ కార్యకర్తలు ఎం. రమణమ్మ, ఎస్.ధనలక్ష్మి, సి.హెచ్ సత్యవతి, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## గిరిజన యువత కు ప్రభుత్వ పథకాలపై అవగాహన శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం




మండల కేంద్రంలోని రేఖపల్లి ఏ ఎస్ డి ఎస్ సంస్థ కార్యాలయంలో సంస్థ ఫౌండర్ డైరెక్టర్ వి. గాంధీబాబు ఆధ్వర్యంలో గిరిజన యువతకు మంగళవారం ప్రభుత్వ పథకాల పైన అవగాహన శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యకమంలో పోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఆఫీసర్ రామ్ గోపాలరావు ఆధార్, పెన్షన్, రైస్ కార్డు, ఉపాధి హామీ, మ్యుటేషన్, లేట్ బర్త్, లేట్ డెత్ లుకు సంబంధించిన ముఖ్యమైన డాక్యుమెంట్స్ గురించి అవగాహన కల్పించారు. అదే విధంగా రేఖపల్లి పి హెచ్ సీ డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ హాస్పిటల్లో హెల్త్ స్కీమ్స్ మరియు హెల్త్ ఇన్సూరెన్స్ గురించి అవ గాహన కల్పించారు. తదుపరి కూనవరం మండలం సి హెచ్ సీ హాస్పిటల్ డాక్టర్ మహేష్ జనరల్ సర్జన్ గుండెపోటు వచ్చిన వారికి సి పి ఆర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో 40 గ్రామాల నుండి 80 మంది యూత్ లీడర్స్, పీసా మెంబెర్స్, రైతులు మరియు ఏ ఎస్ డి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెయ్యేరులో దాసులమ్మ జాతర సందర్భంగా భారీ అన్న సమారాధన

ప్రజా భూమి ప్రతినిధి-కాట్రేనికోన

కాట్రేనికోన మండలం చెయ్యేరులో దాసులమ్మ తల్లి పంటల జాతర మహోత్సవం 47 సంవత్సరాల తర్వాత నిర్వహిస్తుండడంతో మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సుదా వారి కుటుంబీకులు, ఆడపడుచులు ఆర్థిక సహకారంతో చెయ్యేరులో భారీ అన్న సమారాధన నిర్వహించారు. సుధా బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన 6000 మంది భక్తులు అన్న సమారాధనలో పాల్గొని అమ్మవారి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. సలాది నానాజీ, సుధా నాగరాజు, రాఘవేంద్ర, రఘు, నాగిడి నాగేశ్వరరావు, చెల్లి సురేష్ త్సవటపల్లి నాగు, నడిం పల్లి సుబ్బరాజు, త్సవ టప ల్లి శ్రీనివాస్,నడింపల్లి సూరిబాబు రాజు, నంద్యాల వెంకటేశ్వరావు, త్సవటపల్లి నాగభూషణం, నంద్యాల చంటి, మమ్మురాజు, సలాది తాతాజీ, ముత్యలరావు, శ్రీను రాజు, కొంకి శ్రీను, ఎం శ్రీనివాస వర్మ, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖకు గూగుల్ రాక రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, కూటమి అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. విశాఖకు గూగుల్ సంస్థ రావడం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం నేడు ఏఐ, డిజిటల్ సిటీగా రూపాంతరం చెందనుందని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో విశాఖలో భూదందాలు, అక్రమాలు ఎక్కువైందని, కానీ ఇప్పుడు కూటమి పాలనలో విశాఖను ఏఐ సిటీగా మలుస్తున్నామని చెప్పారు. సీఎం నారా చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశానికి డిజిటల్ ఇండియాలో మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధికి మైక్రోసాఫ్ట్ సంస్థ రాకతో గేమ్‌చేంజర్‌గా మారినట్లు గుర్తు చేస్తూ, చంద్రబాబు దూరదృష్టితోనే ఆ టెక్ విప్లవం సాధ్యమైందన్నారు. అలాగే ఇప్పుడు విశాఖలో రూ.87,500 కోట్ల పెట్టుబడితో గూగుల్ సంస్థ సౌత్ ఏషియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ నిర్మించబోతుండడం మరో చారిత్రక ఘట్టమని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆర్థిక దూరదృష్టితో, పారదర్శక విధానాలతో పెట్టుబడిదారులకు విశ్వాసం కల్పిస్తు న్నారని, భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థ ద్వారా ఎటువంటి అడ్డంకులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ రాకతో టెక్ రంగానికి ఎలా గేమ్‌చేంజర్‌గా మారిందో, అదే విధంగా గూగుల్ రాక ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని తెలిపారు. నేడు మంత్రి నారా లోకేష్ విశాఖ సాగరతీరంలో డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు శంకు స్థాపన చేయడం ద్వారా ఏపీ ఐటీ రంగానికి కొత్త దశ ప్రారంభమైందని అన్నారు. ఏపీ యువతకు ఐటీ రంగంలో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఐటీ పాలసీ ద్వారా ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాల వల్లనే గూగుల్, యాక్సెంచర్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని బండారు సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల బాబ్జి, కొత్తపేట మండల పార్టీ అధ్యక్షులు గనిశెట్టి వీరేష్, బూసి భాస్కరరావు, ధర్నాల రామకృష్ణ, పల్లి ఏసు, సురవరపు రామకృష్ణ, మూసి విష్ణు, యలమల్లి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు

# కాకినాడ సెజ్ అవార్డు భూములు తిరిగి రైతులకే రిజిస్ట్రేషన్

- రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీ మినహాయింపు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీకి కార్యరూపం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ప్రత్యేకంగా చర్చించిన పవన్ కళ్యాణ్

ప్రజాభూమి ప్రతినిధి-యు.కొత్తపల్లి

కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) పరిధిలోని భూములను తిరిగి రైతులకు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిలబెట్టుకున్నారు. సెజ్ పరిధిలోని 2,180 ఎకరాల భూములకు స్టాంప్, రిజిస్ట్రేషన్ డ్యూటీలను మినహాయించి తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసేలా పవన్ కళ్యాణ్ చొరవ తీసుకొని ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించారు. దీంతో కాకినాడ తీరంలోని తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండలాల పరిధిలో సుమారు 1,551 మంది రైతులకు మేలు జరగనుంది. కాకినాడ సెజ్ రైతుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తీసుకువెళ్లారు. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ కాకినాడ సెజ్ రైతులకు ఊరట కలిగించిన కూటమి ప్రభుత్వం. కాకినాడ సెజ్ కు భూములు ఇచ్చిన భూముల్లో 2,180 ఎకరాలను తిరిగి రైతులకు ఇచ్చివేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు కాకినాడ సెజ్ లో అవార్డు భూములను తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాలిచ్చారు. ఈ రిజిస్ట్రేషన్ లకు రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీలు వసూలు చేయకూడదని ఆదేశాలలో పేర్కొన్నారు. ఉప్పాడ కొత్తపల్లి, తొండంగి మండలాల పరిధిలో ఈ భూములు ఉన్నాయి.

కాకినాడ సెజ్ పరిధిలో రైతులకు వెనక్కి ఇచ్చిన భూమి, తిరిగి వారి పేరు మీద రిజిస్ట్రేషన్ కాక సతమతం అవుతున్న విషయంపై దృష్టి సారించిన పవన్ కళ్యాణ్ గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సరిచేస్తూ రైతులకు న్యాయం చేశారు. గత ప్రభుత్వంలో కాకినాడ సెజ్ భూములపై జీవో నెం.12 విడుదల అయినా క్షేత్రస్థాయిలో మాత్రం రైతులకు మేలు జరగలేదు. వారి పేరున రిజిస్ట్రేషన్లు జరగలేదు. దీంతో పిల్లలకు పెళ్లిళ్లు, చదువుల నిమిత్తం భూములు ఉపయోగపడటం లేదని రైతులు పవన్ కళ్యాణ్ గారికి గతంలో నివేదించారు. దీనిపై పూర్తి వివరాలు పరిశీలించి, రైతులకు మేలు జరిగేలా చూస్తానని పవన్ కళ్యాణ్ అప్పట్లో హామీ ఇచ్చారు. ఈ సమస్యను ఇటీవల శాసన మండలిలో సమావేశాల్లో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ ప్రభు త్వం దృష్టికి తీసుకొచ్చారు. రైతుల పడుతున్న ఇబ్బందులను సభలో ప్రస్తావించారు. భూములు రైతుల పేరిట రిజిస్ట్రేషన్ కాకపోవడంతో రైతు భరోసా వంటి పథకాల లబ్ధి అందడం లేదని, బ్యాంకుల నుంచి రుణాలు పొందడానికీ వీలు లేకుండా పోయిందని రైతుల వ్యధను సభ ముందుంచారు. దీంతో ఈ సమస్య మరోసారి చర్చనీయాంశం అయ్యింది.

మంగళవారం మధ్యాహ్నం ప్రభుత్వం కాకినాడ సెజ్ రైతులకు స్టాంప్, రిజిస్ట్రేషన్ డ్యూటీలను మినహాయించి తిరిగి రైతుల భూములు రైతులకు తిరిగి రిజిస్ట్రేషన్ చేసేలా ఆదేశాలు విడుదలయ్యాయి. కాకినాడ సెజ్ రైతులకు ఊరట కలిగించేలా నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గారికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు బాధిత రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# జీఎస్టీతో ఆక్వా రైతులకు పెరుగుతున్న కష్టాలు

ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా
రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఆక్వా రంగం కీలక స్థానం దక్కించుకుంది. వేలాది కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తున్న ఈ రంగం ఇప్పుడు పన్ను భారాలతో కుదేలవుతోంది. గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జిఎస్టి) అమలు తర్వాత ఆక్వా రైతులపై అదనపు భారం పడింది. ఇంతకుముందు పన్ను రహితంగా లభించిన చేపల, రొయ్యల సాగు కోసం అవసరమైన పరికరాలు ౹ ఫీడ్, మెడిసిన్, నెట్‌లు, మోటార్లు, ఆక్సిజన్ సిలిండర్లు ౹ ఇవన్నీ ఇప్పుడు 5% నుండి 18% వరకు జీఎస్టీ కిందకు వచ్చాయి. ఉత్పత్తి వ్యయాలు గణనీయంగా పెరగగా, మార్కెట్లో చేపల ధరలు మాత్రం తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో రొయ్యల ఎగుమతులు తగ్గడం, డాలర్ విలువల మార్పు, ఉత్పత్తులపై పెరిగిన పన్నులు ౹ ఇవన్నీ కలసి రైతుల భుజాలపై భారీ బరువుగా మారాయి. చిన్న స్థాయి రైతులు రుణభారం, నష్టాల చక్రంలో చిక్కుకుంటున్నారు. ఆక్వా రైతుల డిమాండ్ ఆక్వా రంగానికి పన్ను మినహాయింపు ఇవ్వాలి. సాగు పరికరాలపై జీఎస్టీ రేటు తగ్గించాలి. ఉత్పత్తి ధరలకు కనీస మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించాలి. సమస్య ఏమిటంటే, ప్రభుత్వానికి ఈ రంగం నుంచి పన్ను వసూళ్లు పెరుగుతున్నా, రైతులకు ఆర్థిక సాయం తగినంతగా అందడం లేదు. ఆక్వా రైతుల సమస్యలు సీజనల్ కాకుండా వ్యవస్థాత్మకంగా మారుతున్నాయి. చేపల ఉత్పత్తి దేశ ఆహార భద్రతలో భాగం మాత్రమే కాదు, ఎగుమతుల ద్వారా విదేశీ మారకద్రవ్యానికి కూడా ప్రధాన వనరు. అటువంటి రంగాన్ని పన్నుల కటకటల్లో బంధించడం ఆర్థిక దృష్ట్యా సరైన నిర్ణయం కాదు. జీఎస్టీ వల్ల ప్రభుత్వానికి ఆదాయం



వస్తున్నా, రైతు కంట నీళ్లు మాత్రం పెరుగుతున్నాయి. ఇక అయినా ప్రభుత్వం జోక్యం చేసుకుని పన్ను భారాన్ని తగ్గించి, ఆక్వా రంగాన్ని బలోపేతం చేసే విధాన నిర్ణయాలు తీసుకోవాలి. లేకపోతే, నీటిలో పుడే బంగారం, అంటే ఆక్వా రంగం రానున్న కాలంలో క్రమంగా క్షీణించి పోవడమే ఖాయ మనీ విశ్లేషకులు భావిస్తున్నారు.

## 25 లోపు ఈ క్రాప్ చేయాలి

### మండల వ్యవసాయ శాఖ అధికారి ఎల్ శ్రీనివాసరాజు



ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు
దెందులూరు మండలంలో క్రాప్ పంటలు వివిధ రకాలభూముల యజమానులు ఈనెల 25వ తేదీలోపు ఈ క్రాప్ చేయించుకోవాలని దెందులూరు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారం మండలంలో కొవ్వలి, గోపన్న పాలెం గ్రామాల్లో ఈ క్రాఫ్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ క్రాఫ్ లో భాగంగా రైతు ఆధార్ పాస్ నంబర్ భూమి పాసుబుక్ తో పాటు పొలం వద్ద రైతుల ఫోటోలు తీసి ఈ క్రాప్ యాప్ లో వ్యవసాయ సిబ్బంది అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 95% ఈక్రాప్ నమోదు జరిగిందన్నారు. ఈ క్రాఫ్ట్ నమోదు తోనే రైతులకు పంటల భీమా ఇన్పుట్ సబ్సిడీ వర్తిస్తుంది అన్నారు ఈ క్రాఫ్ లో నమోదు కాకపోతే ప్రభుత్వ పథకాలు రైతుకు వర్తించవని సూచించారు.

## గర్భిణీ స్త్రీలు కిల్కారి కాల్స్ ద్వారా ఆరోగ్య సేవలు తెలుసుకోవాలి

### కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ బి రాజు



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు
లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రీజినల్ కిల్కారిప్రోగ్రాం ఆఫీసర్ బి. రాజు సందర్శించారు. పి.హెచ్.సి లో సూపర్వైజర్ల ద్వారా కిల్కారి ప్రోగ్రాం ఏ విధంగా గర్భిణీలు, బాలింతలకు ఉపయోగపడుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. తర్వాత దగ్గులూరు సచివాలయంలో ఫీల్డ్ విజిట్ చేసి డైరెక్ట్ గా గర్భిణీలు, బాలింతలు ను కలసి కిల్కారి కాల్స్ వాళ్ళ కు ఏ విధంగా ఉపయోగ పడుతున్నాయివో అడిగి తెలుసు కున్నారు. కిల్కారి అంటే చిరునవ్వు. కిల్కారి కాల్స్ గర్భిణీ నాలుగో నెల నుంచి పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు కిల్కారి కాల్స్ రావడం జరిగింది వాళ్ళు ఏ వారంలో ఎలాంటి జాగ్రత్తులు తీసుకోవాలో అవన్ని వాయిస్ కాల్స్ ద్వారా ఆరోగ్య సేవలు అందిస్తారు. 911600103660 అనే నెంబర్ నుంచి కిల్కారి కాల్ వస్తుంది , గర్భిణీలు, బాలింతలు వాళ్ళ మొబైల్ లో ఈ నెంబర్ సేవ్ చేసుకుంటే వచ్చినపుడు ఎత్తి వినగాలుగుతారు. మరల తిరిగే వినాలి అంటే 14423 నెంబర్ కి చేసి వినవచ్చు. మాత శిశు మరణాలు తగ్గించటానికి కేంద్రం ప్రభుత్వం కిల్కారి కాల్ ప్రవేశ పెట్టటం జరిగింది. ఈ కిల్కారి సేవలను గర్భిణీలు, బాలింతలు ఉపయోగించుకొని మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పి ఎలిజబెత్ , అమాలేశ్వరావు , దివాకర్ బాబు, లిఖిత, సుజ్ఞానమని, ఆశలు పాలుగోన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాలకు భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి



ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా
ఏలూరు జిల్లాలో 8 ప్రదేశాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జి/రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాలకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్మించనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి/రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాలకు సంబంధించి భూసేకరణపై అధికారులతో మంగళవారం కలెక్టరేట్ నుండి సంబంధిత అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, ఏలూరులోని పవర్ పేట గేటు వద్ద, దెందులూరు మండలంలోని సీతంపేట, శ్రీరామవరం, జాతీయ రహదారిని అనుకుని భీమడోలు రైల్వే గేట్, పూళ్ల , కైకరం, చేబ్రోలు, ఉంగుటూరు స్టేషన్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి/రైల్వే అండర్ బ్రిడ్జి ల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ పనులు నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు. భూసేకరణలో ప్రజలు నుండి ఎటువంటి అభ్యంతరాలు లేకుండా, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు లేకుండా చూడాలన్నారు. డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు,ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, సంబంధిత మండలాల తహసీల్దార్లు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## వైద్యుల సమ్మెకు సంఘీభావం తెలిపిన ఆదివాసి ఎంప్లాయిస్ అసోసియేషన్

### వైద్యుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి, సున్నం శ్రీరాముల దొర



ప్రజాభూమి – వేలేరుపాడు
గత నెల 25వ తేదీన నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో పని చేస్తున్న డాక్టర్స్ తమ న్యాయమైన సమస్యలు ఇన్ సర్వీస్ లో ఉన్న డాక్టర్స్‌కి పి జి కోటా సీట్లు క్లినికల్ 30% నుండి 15% వరకు అలాగే నాన్ క్లినికల్ కోటాలో 50% నుండి 30% వరకు తగ్గించారు. మరియు ఏజెన్సీ లో పని చేస్తున్న డాక్టర్స్ కి ఏజెన్సీ అలవెన్సెస్ ఇవ్వడం లేదు, టైమ్ బాండ్ పదోన్నతులు కల్పించడం లేదు, చంద్రన్న సంచార చికిత్స లో మాకు రావాల్సిన అలవెన్స్ 4 వేలు రూపాయలు ఇవ్వడం లేదు. అని పై సమస్యను పరిష్కరించాలని కోరుతూ శాంతి యుత నిరసన కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. గతంలో కూడా డాక్టర్స్ అడిగే డిమాండ్స్ ప్రభుత్వాలు అమలు చేస్తూ వస్తూనే ఉన్నారు. వాళ్ళు అడిగేవి కొత్త డిమాండ్స్ ఐతే కాదు. కాబట్టి కూటమి ప్రభుత్వం కూడా ఈ విషయాలను త్వరగా పరిష్కారం చేసే దిశగా ముందుకు ఆలోచన చెయ్యాలని, డాక్టర్స్ కోరుతున్న ఈ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు పోరాడుతున్న డాక్టర్లు కు మా ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు. అత్యవసర పరిస్థితులలో ఉండాల్సిన డాక్టర్స్ రోడ్డు మీదకు రావడం వలన ప్రజలు అత్యవసర పరిస్థితుల లో చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు వస్తాయని, అలాంటి పరిస్థితులు రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని గుర్తు చేశారు. మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో డాక్టర్స్ లేక పారామెడికల్ సిబ్బంది తో వైద్య సేవలు నడుస్తున్నప్పుడు ఏమైనా గొడవలు జరిగితే దానికి బాధ్యులు కూడా ప్రభుత్వమే అవుతుంది. కాబట్టి సాధ్యమైనంత త్వరగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో పని చేస్తున్న డాక్టర్స్ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, డాక్టర్స్ అందరు డ్యూటీలలో వచ్చే విధంగా చూడాలని, అత్యవసర సేవలు ప్రజలకు ఆటంకం కలగకుండా చూడాలని కూటమి ప్రభుత్వానికి ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షులు సున్నం. శ్రీరాములు దొర కోరారు.ఈ కార్యక్రమం లో సూపెర్వైసర్, ఏ ఎన్నెములు, సచివాలయం, హెల్త్ అసిస్టెంట్, 104 సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పొందాలి

### డాక్టర్ కోమలి



ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు
దెందులూరు బి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల లో వరల్డ్ మెంటల్ హెల్త్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నోడల్ ఆఫీసర్ డాక్టర్ కోమలి సైక్రియాటిస్ట్ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 10న జరుపుకుంటారు. దానిలో భాగంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ కోమలి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం కొత్త ప్రాముఖ్య తను సంతరించుకుంది. మానసిక ఆరోగ్య మద్దతు మరియు సమాజాలను ఏకం చేయడం, అదేవిధంగా విద్యార్థుల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని ఎలా పొందాలో విద్యార్థు లకు కోమలి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.


## పూర్తయిన విలీన ప్రక్రియ

### నేటి నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుగా రూపాంతరం




ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు విలీనం ప్రక్రియ పూర్తయింది. మంగళవారం దెందు లూరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ కార్యాల యంలో బ్యాంక్ మేనేజర్ నాగార్జున మాట్లా డుతూ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సప్తగిరి బ్యాంక్ ఇకపై ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌గా రూపాంతరం చెందింది. దశలవా రీగా జరిగిన విలీన ప్రక్రియ పూర్తిస్థాయిలో ముగిసిందన్నారు. ఇకపై ఆంధ్రప్రదేశ్ గ్రామీ ణ బ్యాంకుగా వినియోగదారులకు సకాలంలో సంతృప్తికరమైన సేవలు అందిస్తుందని మేనే జర్ నాగార్జున అన్నారు.

## ఎన్డీఏ సారధ్యంలో దేశం అభివృద్ధి : దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని



ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా
ఎన్ డి ఏ సారథ్యంలో రాష్ట్రంలో సాంకేతిక విప్లవం ప్రారంభమైందని, అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేసిన అతి పెద్ద ఏ వన్ విశాఖపట్నంలో ఏర్పాటు కావటం అందుకు ఒక నిదర్శనం అని, ఒకవైపు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పయనిస్తుందని" దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈనెల 16వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శ్రీశైలం చేరుకుని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ , టిడిపి సీనియర్ నాయకులు కిలారు రాజేష్‌తో కలిసి ముందుగా "సాక్షి గణపతిని "దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లిఖార్జున స్వామి వారిని, అలాగే అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీ భ్రమరాంబికా అమ్మవారిని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన టీడీపీ ప్రజాప్రతినిధుల బృందానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలను, తీర్థప్రసాదాలను అందజేశారు.. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "అటు దైవ బలం – ఇటు ఎన్డీఏ కూటమి సంకల్పబలం అన్నీ కలిసి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తుందని తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్ మరియు రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలోని కూటమి ప్రభుత్వం సహకారంతో ఈరోజు గూగుల్ వంటి సంస్థ విశాఖ అతిపెద్ద ఏ ఐ కేంద్రాన్ని స్థాపించడం ఎంతో గర్వించదగ్గ విషయమని తెలిపారు. నాడు ఐటీ రంగానికి హైదరాబాద్ మార్గదర్శిగా ఎలా నిలిపారో.. నేడు ఏఐ, డిజిటల్ టెక్ రంగానికి మార్గదర్శిగా ఏపీని మరోసారి ప్రపంచానికి చంద్రబాబు నిలపనున్నారనీ తెలిపారు.

## సీలింగ్ ఫ్యాన్స్. పెడస్టల్ ఫ్యాన్ అందజేత



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు
పాలకొల్లు పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ కు తిల్లపూడి వాస్తవ్యులు . ప్రముఖ పారిశ్రామిక వేత్త. మానవతావాది కామిశెట్టి అయ్యప్ప నాయుడు సౌజన్యంతో విద్యార్థుల సౌకర్యార్థం కొరకు పెడస్టల్ ఫ్యాన్. సీలింగ్ ఫ్యాన్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భవానీ ప్రసాద్ రాయపూడి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపాన మా స్కూలు విద్యార్థులకు ఉపయోగపడే ఐటమ్స్ అంద జేస్తూ మా పాఠశాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నారని. పాఠశాలకు ఏ అవసరం వచ్చిన నేనున్నానని భరోసా కల్పిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడుతున్న అయ్యప్ప నాయుడు సేవలు అపూర్వమని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు. మధుసూదన్ రెడ్డి. లీలా కుమారి. సరిత. విద్యార్థులు పాల్గొన్నారు

# పోలవరం నియోజకవర్గంలో పడకేసిన వైద్యం

- గిరిజన గ్రామాలలో వైద్యం అందుబాటులో లేక వెలవెల
- ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లలేక అవస్థలు పడుతున్న రోగులు
- చేతిలో డబ్బులు లేక ఏమీ చేయలేని పరిస్థితి
- 104 వ్యాన్ కోసం ఎదురుచూపులు
- పది రోజుల నుండి సమ్మలో పాల్గొన్న డాక్టర్లు



ప్రజాభూమి ప్రతినిధి – జీలుగుమిల్లి
ఏజెన్సీ ప్రాంతంలో వైద్యం అందుకా గిలగిల లాడిపోతున్న గిరిజన గ్రామాలు,గత పది రోజుల నుండి ఏజెన్సీ ప్రాంతంలోని 20 ఇప్పి హెచ్ డాక్టర్లు విజయవాడ ధర్నాలో పాల్గొన డంతో ఏజెన్సీ గ్రామాలలోని గిరిజనులు అలా డిపోతున్నారు. ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చూసిన ఏముంది గర్వకారణం కాళీ కుర్చీలు దర్శనం తప్ప! ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతంలో అధిక వర్షాలు వల్ల రోగులు రోజు రోజుకు పెరుగుతూ వస్తున్నారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో దిగువు స్థాయి సిబ్బందితో మామా అనిపిస్తున్నారు. సరియైన వైద్యం అందక అశ్వరావుపేట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ ప్రాంతాలకు ప్రాణం మీదకు వచ్చిన రోగులు అరిచేతులు పెట్టుకొని ప్రైవే



టు ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు. గిరిజన గ్రామాలలో104 వాహనం ద్వారా బీపీ, షుగరు ప్రాణాంతక వ్యాధులకు మందులు ఇస్తూ ఉంటారు. గత పది రోజుల నుండి వ్యాన్లు రాక, డాక్టర్ లేక, వివిధ వ్యాధులతో బాధ పడుతున్న వారు బాధలు వరుణాతీతం. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా డాక్టర్ల సమయాన్ని వివరింపజేసి, గిరిజన ప్రాణాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు. ఎన్నిక ల్లో ఇచ్చిన వాగ్దానాలు లలో సూపర్ సిక్స్ అయినా అమలు చేయాలని వారి డిమాండ్ చేయడం, ప్రభుత్వం మొండిపట్టి వీడి రోగులను దృష్టిలో పెట్టుకొని సమ్మెను నిర్వహిం పజేసి గిరిజన గ్రామాల ప్రాణాలను కాపాడా లని పలువురు కోరుతున్నారు. ఏజెన్సీ ప్రాం తంలోని పోలవరం నియోజవర్గంలో డైనమిక్ లీడర్ పోలవరం శాసనసభ్యులు బాలరాజు ఈ విషయం పైన ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరింప చేస్తారని ఈ ప్రాంతపు వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో రోగులు రోజురోజుకు పెరుగుతు న్నారు. సమస్య మరింత జటిలం కాకమునుపే కూటమి ప్రభుత్వంలోని ఆరోగ్య శాఖ మంత్రి తక్షణ చర్యలు చేపడతారని గిరిజన ప్రాంతపు వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బాణసంచా షాపులు ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలి



ప్రజా భూమి, కామవరపుకోట
షాపులు పెట్టుకునేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జంగారెడ్డిగూడెం సీఐ, కామవరపుకోట మండలం తాడికిలపూడి ఎస్ఐ, రెవెన్యూ అధికారులు మరియు ఎలక్ట్రికల్ శాఖ అధికారులు సంయుక్తంగా తెలియజేశారు. కామవరపుకోటలో బాణసంచా షాపులు ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రదేశాలపై ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. ఈ సంయుక్త తనిఖీల్లో భాగంగా అధికారులు వ్యాపారులకు కీలక సూచనలు అందించారు. షాప్ పెట్టే ముందు లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ పరికరాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అనుమతి లేని ప్రదేశాల్లో షాపులు పెట్టరాదని, బాణసంచా నిల్వ చేయడంలో మరియు అమ్మకాల్లో సురక్షా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలనీ సూచించారు. అలాగే గడువు తీరిన బాణసంచాను అమ్మకూడదని, ప్రతి ప్యాకెట్‌పై ఉన్న తయారీ తేదీ మరియు గడువు తేదీ పరిశీలించాలనీ చెప్పారు. ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని నిబంధనలు పాటించినపుడే అనుమతులు ఇస్తామని అధికారులు స్పష్టం చేశారు.

Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.